


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు



# కార్యకర్తే.. అధినేత!

- పార్టీకోసం పనిచేసేవాళ్లే ప్రజా ప్రతినిధులు
- కార్యకర్తలను దూరంగా ఉంచే నేతలు అక్కర్లేదు
- కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పించే బాధ్యత నాది
- కష్టపడే కార్యకర్తలను గుర్తించే బాధ్యత లోకేష్‌దే
- పార్టీ ఆవిర్భావంనుంచీ ప్రతీ అడుగూ సంచలనమే...
- ప్రతీ నిర్ణయమూ ప్రజాక్షేమమే
- గతం, వర్తమానమే కాదు... భవిష్యత్తూ టీడీపీదే
- ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కరించాలి
- 44వ ఆవిర్భావ దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- కొత్తలుక్‌తో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం
- వేదికపైన కార్యకర్తలు... వేదికకింద నేతలు
- 'కార్యకర్తే అధినేత' నినాదానికి అద్దంపట్టిన వైనం

2

*పార్టీ కోసం పని చేసేవాళ్లకే పదవులు. పార్టీ బలోపేతానికి కృషి చేసినవాళ్లకే ప్రజా ప్రతినిధులుగా అవకాశమిస్తాం. కార్యకర్తలను పట్టించుకోని నేతలు పార్టీకి అవసరం లేదు. క్రమశిక్షణతో పని చేయండి. పార్టీని బలోపేతం చేయండి. కష్టపడే కార్యకర్తలను, నేతలను గుర్తించే బాధ్యత లోకేష్‌దే. ప్రజలతో మమేకంకండి. సమస్యలు పరిష్కరించండి. తెలుగుదేశం పార్టీ బలంగా ఉంటేనే.. రాష్ట్రం బలంగా ఉంటుంది. పార్టీ గెలుపే రాష్ట్రం గెలుపు. పసుపు జెండా నిరంతరం ఎగరాలి. రాష్ట్రం ఎప్పుడూ గెలవాలి.*



## తెలుగుజాతి కోసమే..
# తెలుగుదేశం ఉద్భవం!

- కార్యకర్తలే పార్టీకి బలం, బలగం
- దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్
- అభివృద్ధిని పరిచయం చేసింది ఎవర్ బ్రాండ్ సీబీఎన్
- టీడీపీని లేకుండా చేస్తామనే వాళ్లే అడ్రస్ లేకుండా పోయారు
- పనిచేసిన కార్యకర్తలను అధినేత పక్కన కూర్చొబెట్టాం
- జగన్‌రెడ్డి క్రెడిట్ చోరీ డిజార్డర్‌తో బాధపడుతున్నారు
- పార్టీ కేడర్‌కు ఉచితంగా హెల్త్ చెకప్ చేయిస్తాం
- 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి లోకేష్

3

## అతిథివి కావు.. అధినేతవు



4

*పార్టీ కోసం పనిచేసే ప్రతి కార్యకర్తా అధినేతేనని –జాతీయాధ్యక్షుడు చంద్రబాబు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌లు మాటల్లోనే కాదు.. చేతల్లోనూ చెప్పారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉండవల్లి నివాసంలో పార్టీ సీనియర్ కార్యకర్తలతో నిర్వహించిన ఆత్మీయ విందులో కార్యకర్తలతో సమానంగా పంక్తిలో కూర్చుని.. అంతరాలు తెలుగుదేశం పార్టీలో ఉండవని నిరూపించారు. సీనియర్లను ఆత్మీయంగా పలకరించి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అధినేతల ఆత్మీయతకు ఎక్కడెక్కడినుంచో వచ్చిన కార్యకర్తలు 'నా పార్టీ.. నా తెలుగుదేశం' అంటూ మురిసిపోయారు*



కార్యకర్తలే
## పార్టీ ఊపిరి
- టీడీపీ ఆవిర్భావ దినోత్సవంలో పల్లా

- 9వ పేజీలో



తెలుగుజాతి
## ఆత్మగౌరవం
- వ్యవసాయ శాఖా మంత్రి అచ్చెన్నాయుడు

- 10వ పేజీలో



ఆత్మ విశ్వాసానికి
## టీడీపీ ప్రతీక
- గనుల మంత్రి కొల్లు

- 9వ పేజీలో



మళ్లీ మళ్లీ
## కూటమే రావాలి
- బీసీ సంక్షేమ మంత్రి సవిత

- 10వ పేజీలో



# పార్టీకోసం పనిచేసే వాళ్లకి ప్రజా ప్రతినిధులుగా అవకాశం

- కార్యకర్తలను దూరంగా ఉంచే నేతలకు నేనూ దూరం
- కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పించే బాధ్యత నాది
- కష్టపడే కార్యకర్తలను గుర్తించే బాధ్యత లోకేష్‌దే
- పార్టీ ఆవిర్భావంనుంచీ ప్రతీ అడుగూ సంచలనమే...
- ప్రతీ నిర్ణయమూ ప్రజాక్షేమమే
- గతం, వర్తమానమే కాదు... భవిష్యత్తూ టీడీపీదే
- ప్రజలతో మమేకమై సమస్యలు పరిష్కరించాలి
- 44వ ఆవిర్భావ దినోత్సవంలో సీఎం చంద్రబాబు
- కొత్తలుక్‌తో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం
- వేదికపైన కార్యకర్తలు... వేదికకింద నేతలు
- 'కార్యకర్తే అధినేత' నినాదానికి అద్దంపట్టిన వైనం

అమరావతి (చైతన్య రథం): పార్టీ కోసం పని చేసే వాళ్లకే పదవులు ఇస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అంతే కాకుండా... పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకు ప్రజా ప్రతినిధులుగా అవకాశమిస్తామని సీఎం చంద్రబాబు వెల్లడించారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగిన సభలో ముఖ్యమంత్రి కొన్ని ముఖ్యమైన అంశాలు ప్రస్తావించారు. ఓవైపు 50 శాతం సీట్లు పెరిగేలా డి-లిమిటేషన్ ప్రక్రియ వేగవంతం కానుండడం, మరోవైపు మహిళా రిజర్వేషన్లు అమలు కాబోతున్న క్రమంలో సీఎం చంద్రబాబు ఆవిర్భావ దినోత్సవాన కీలక వ్యాఖ్యలు చేశారు. అలాగే కార్యకర్తలను పట్టించుకోని నేతలు తనకు అక్కర్లేదంటూ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ... "ఈసారి 50 శాతం సీట్లు పెరుగనున్నాయి. 33 శాతం మహిళలకు రిజర్వేషన్లు అమలు కానున్నాయి. పార్టీకోసం ఎవరు బాగా పని చేస్తే వారే ప్రజాప్రతినిధులవుతారు. క్రమశిక్షణతో పని చేయండి... పార్టీని బలోపేతం చేయండి.. కష్టపడే కార్యకర్తలను, నేతలను గుర్తించే బాధ్యత లోకేష్‌దే. తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు అందరికీ



ఆదర్శంగా ఉండాలి. వ్యక్తిగత ప్రవర్తన మొదలుకుని ప్రతి అంశంలో తెలుగుదేశం బ్రాండ్ నిలిపేలా వ్యవహరించాలి. ప్రజలతో మమేకం కావాలి... సమస్యలు పరిష్కరించాలి. అభివృద్ధి వైకుంఠపాళి కాకూడదు. తెలుగుదేశం పార్టీ బలంగా ఉంటేనే... రాష్ట్రం బలంగా ఉంటుంది. పార్టీ గెలుపే రాష్ట్రం గెలుపు. పసుపు జెండా నిరంతరం ఎగరాలి. రాష్ట్రం ఎప్పుడూ గెలవాలి. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ తెలుగు దేశం పుట్టుక నుంచి నేటి వరకు మన సిద్ధాంతాలు, విజయాలు, ప్రయాణం అన్నీ సంచలనమే. నాడు కేంద్రంలో ఉన్న ఇందిర ప్రభుత్వం ఒత్తిడితో రాష్ట్రంలోని ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేస్తే... ప్రజలే రోడ్డెక్కి ఉద్యమించారు. ఇదొక రికార్డు. టీడీపీ ప్రభుత్వాలు ఏపీలో సంక్షేమానికి నాంది పలికాయి. అభివృద్ధికి బాటలు వేశాయి. 40 ఏళ్ల క్రితం టీడీపీ తెచ్చిన రూ.2కే కిలో బియ్యం జాతీయ ఆహార భద్రతా పథకమైంది. అప్పుడు తెచ్చిన మహిళలకు ఆస్తి హక్కు తరువాత కేంద్రం చట్టం చేసింది. మహిళలకునాడు స్థానిక ఎన్నికల్లో కల్పించిన రిజర్వేషన్... దశాబ్దాల తరువాత 33 శాతం రిజర్వేషన్‌కు అడుగులు పడడానికి కారణమైంది. మన ప్రభుత్వం తెచ్చిన విద్యుత్ సంస్కరణలు.. ఆ తర్వాత ఎన్నో రాష్ట్రాలకు రోల్ మోడల్ అయ్యాయి. మహిళా సాధికారతకు తెచ్చిన డ్వాక్రా సంఘాలు దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచాయి. బీసీలకు రాజ్యాధికారం కట్టబెట్టాం. ఎస్సీలకు వర్గీకరణతో సమన్యాయం చేశాం. ఎస్టీలకు భూములు, పథకాలు ఇచ్చి జీవితాలు మార్చాం. మైనారిటీల కోసం కార్పొరేషన్ తీసుకొచ్చాం. వారి జీవన ప్రమాణాలు పెంచాం" అని సీఎం చంద్రబాబు వివరించారు.

### విజయాలు చూశాం... సంక్షోభాలూ చూశాం

"తెలుగుదేశం పార్టీ విజయాలనే కాదు.. సంక్షోభాలను, సవాళ్లను చూసింది. ఎంతోమంది కార్యకర్తలు త్యాగాలు చేశారు, ప్రాణాలు పోగొట్టుకున్నారు, ఆస్తులు కోల్పోయారు. నిద్రలేని రాత్రులు గడిపారు. టీడీపీని ఫినిష్ చేస్తామని ఆలోచన చేసిన వారే ఫినిష్ అయ్యారు. ఇందిర హయాంలో ఎన్టీఆర్‌ను గద్దె దించి కుట్రలు పన్నారు... అలిపిరిలో నాపై హత్యాయత్నం చేశారు. 2004 తరువాత టీడీపీ కార్యకర్తల, నేతల ప్రాణాలు తీశారు. ప్రాణాలు కోల్పోయిన కార్యకర్తల పిల్లలను దత్తత తీసుకుని ఎన్టీఆర్ స్కూల్ ఏర్పాటు చేసి చదివించాం. గత ప్రభుత్వ విధ్వంసంపై లోకేష్ యువగళం పాదయాత్ర చేపడితే అడ్డుకున్నారు. కార్యకర్తల అండతో అడుగు ముందుకే వేశాడు. 2019-24 మధ్య కాలంలో నన్ను కూడా జైల్లో పెట్టారు. ఇన్నేళ్ల ప్రస్థానం, నేటి ఈ అధికారం అంతా కార్యకర్తల త్యాగాలు, కష్టం వల్లనే వచ్చింది. కార్యకర్తల సంక్షేమం కోసం ట్రస్ట్ ద్వారా వేల మందికి ఉచిత విద్యను అందిస్తున్నాం. పని చేసిన వాళ్ళకు గుర్తింపు ఉంటుంది. కష్టపడిన



వాళ్ళను కాపాడుకుంటాం... పదవులు ఇచ్చి ప్రోత్సహిస్తాం. చంద్రయ్య చేసిన త్యాగాన్ని గుర్తుపెట్టుకుని... కొడుక్కి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చాం" అని ముఖ్యమంత్రి చెప్పారు.

### కార్యకర్తే అధినేత..

"పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేలు, మంత్రులైన వాళ్ళు దీన్ని బాగా అర్థం చేసుకోవాలి. ప్రతి ఒక్కరూ పార్టీ సిద్ధాంతాలకు, విధానాలను, క్రమ శిక్షణకు కట్టుబడి ఉండాలి. పార్టీ కార్యకర్తల వల్లనే మనం ఇక్కడ ఉన్నాం అని గుర్తుపెట్టుకోవాలి. కార్యకర్తలను పట్టించుకోని వాళ్ళను, ఇబ్బంది పెట్టే నాయకులు మాకు అవసరం లేదు. 2024 ఎన్నికల్లో బీజేపీ-జనసేనతో పొత్తుకు పెట్టుకున్నాం. రికార్డు బద్దలు కొట్టేలా విజయం సాధించాం. ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నా...కార్యకర్తలు కాలర్ ఎగరేసేలా పాలన అందిస్తున్నాం. సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేశాం. దేశంలోనే ఎవరూ ఇవ్వని స్థాయిలో సామాజిక పెన్షన్లు ఇస్తున్నాం. తల్లికి వందనం, స్త్రీ శక్తి, మత్స్యకారుల సేవలో, అన్నదాత సుఖీభవ ఇచ్చాం. డీఎస్సీ, పోలీస్ రిక్రూట్మెంట్ చేశాం... తాజాగా 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ ఇచ్చాం. చెప్పినట్టుగా 20 లక్షల మందికి ఉద్యోగాలు కల్పించేలా పెద్ద ఎత్తున పరిశ్రమలు తెస్తున్నాం... ఇప్పటికే 6.28 లక్షల ఉద్యోగవకాశాలు కల్పించాం. విద్యుత్ ఛార్జీలు పెంచబోమని ఎన్నికల ముందు హామీ ఇచ్చాం... చెప్పినట్టుగా ఒక్క పైసా కూడా పెంచలేదు. ట్రూ అప్ నుంచి ట్రూ డౌన్ చేశాం. ఈ ఏడాది కూడా విద్యుత్ ఛార్జీలు పెంచం.. భవిష్యత్ లోనూ పెంచబోం. పోలవరాన్ని పూర్తి చేస్తాం... అమరావతిలో మొదట ప్రారంభించిన పనులు 2028 ఆగస్టుకు పూర్తి చేసి ప్రధాని చేతుల మీదుగా ప్రారంభిస్తాం. అమరావతి దేవతల రాజధాని కాబట్టి కొందరు రాక్షసులకు ఇష్టం లేదు. ఫ్యూచర్ సిటీగా అమరావతిని నిర్మిస్తున్నాం. ఇక మూడు ముక్కలాట లేదు.. ఒకే రాష్ట్రం ఒకే రాజధాని.. అదే అమరావతి" అని చంద్రబాబు ఉద్ఘాటించారు.

### పొలిటికల్ గవర్నెన్సులో రాజకీయ పొరపాట్లకు తావులేదు

"తెలుగుదేశం పార్టీ అభివృద్ధి రాజకీయాలు చేస్తోంది. వైసీపీ తప్పుడు ప్రచారాలను పార్టీ తిప్పికొట్టాలి... నిత్యం ప్రజల్లో ఉండాలి... చేస్తున్న మంచిని ప్రతి ఒక్కరికీ వివరించాలి. వచ్చే అన్ని ఎన్నికల్లోనూ ఎన్డీఏ గెలవాలి. నాయకత్వం పెంపు కోసం నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఏకైక పార్టీ టీడీపీనే. కార్యకర్తలకు రాజకీయ సాధికారత కల్పిస్తాం... అన్ని పదవుల్లోనూ జనాభా దామాషా పద్ధతిన అవకాశాలు కల్పిస్తాం. కార్యకర్తలకు ఆర్థిక సాధికారత కల్పిస్తాం. న్యాయ బద్ధమైన సంపాదన వచ్చేలా సహకరిస్తాం" అని సీఎం స్పష్టం చేశారు. ప్రసంగం చివర్లో జై తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు అంటూ సీఎం చంద్రబాబు జైకొట్టారు. పార్టీ బలోపేతం కోసం పని చేస్తానంటూ కార్యకర్తలతో కలిసి ముఖ్యమంత్రి ప్రతిజ్ఞ చేశారు.

### 44వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవాల్లో మారిన పంథా

ఆవిర్భావ దినోత్సవం ఆసాంతం ఫ్రెష్ లుక్‌తో, కొత్త తరహాలో సాగింది. పార్టీ కోసం పనిచేసిన వారికి, సీనియర్ కార్యకర్తలకు, యువనేతలకు పెద్ద పీట వేస్తూ ఆవిర్భావ సభ సాగింది. సభా వేదిక మీద కార్యకర్తలను... సభికుల్లో సీనియర్ నేతలను కూర్చొబెట్టి ఆవిర్భావ సభ నిర్వహించారు. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్న వారికి, పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి, గత ప్రభుత్వంలో వేధింపులు అనుభవించిన వారికి గుర్తింపునిచ్చేలా టీడీపీ ఆవిర్భావ సభ జరిగింది. పార్టీ కోసం బాగా పని చేసిన 19 మంది సామాన్య కార్యకర్తలను సభా వేదిక మీద కూర్చొబెట్టారు. ఇక సభా నిర్వహణ బాధ్యతలను కావలి గ్రీష్మకు అప్పగించారు. ఈ సందర్భంగా పలువురు సీనియర్ కార్యకర్తలు మాట్లాడుతూ... పార్టీ కోసం తాము పని చేసిన విధానాన్ని భావోద్వేగంతో వివరించారు. కార్యకర్తే అధినేత అనే నినాదం నూటికి నూటి పాళ్లు అమలు చేసే పార్టీ టీడీపీనే అంటూ కార్యకర్తల కితాబు ఇచ్చారు. 44వ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని అండమాన్ నికోబార్ దీవుల్లో ఘనంగా నిర్వహించిన టీడీపీ నేతలు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం చంద్రబాబుతో అండమాన్ నికోబార్ టీడీపీ అధ్యక్షుడు మాణిక్య యాదవ్, తెలంగాణ సీనియర్ బక్కని నర్సింహులు మాట్లాడారు. అండమాన్ నికోబార్ దీవుల్లో చేపడుతున్న పార్టీ కార్యక్రమాలను మాణిక్య యాదవ్ వివరించారు. తాము చేపడుతున్న కార్యక్రమాలను చూసేందుకు అండమాన్ నికోబార్ దీవుల్లో పర్యటించాలని కోరారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవాల సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయం ముందు భారీ టీడీపీ జెండాను సీఎం ఎగరేశారు. జెండావిష్కరణ కార్యక్రమంలో మంత్రి నారా లోకేష్, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ సహా ఇతర సీనియర్ నేతలు పాల్గొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయం లోని ఎన్టీఆర్ విగ్రహానికి చంద్రబాబు, లోకేష్ పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయానికి వచ్చిన నేతలను... కార్యకర్తలను ముఖ్యమంత్రి చంద్రబాబు అప్యాయంగా పలకరించారు. ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ స్థాపన నుంచి ఇప్పటి వరకు జరిగిన ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రజెంట్ చేశారు.



చైతన్యరథం

# తెలుగుజాతి కోసమే..

# తెలుగు దేశం ఉద్భవం!

- కార్యకర్తలే పార్టీకి బలం, బలగం
- దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్
- అభివృద్ధిని పరిచయం చేసింది ఎవర్ బ్రాండ్ సీబీఎన్
- టీడీపీని లేకుండా చేస్తామనే వాళ్లే అడ్రస్ లేకుండా పోయారు
- పనిచేసిన కార్యకర్తలను అధినేత పక్కన కూర్చొబెట్టాం
- జగన్‌రెడ్డి క్రెడిట్ చోరీ డిజార్డర్‌తో బాధపడుతున్నారు
- పార్టీ కేడర్‌కు ఉచితంగా హెల్త్ చెకప్ చేయిస్తాం
- 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో మంత్రి లోకేష్



మంగళగిరి (చైతన్య రథం): తెలుగుజాతి కోసం ఉద్భవించిన పార్టీ తెలుగుదేశమని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతో కలిసి మంత్రి లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి మాట్లాడుతూ.. "టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబుకి, రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులకు 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు. 1982 మార్చ్ 29 మధ్యాహ్నం 2.30.. దేశ, రాష్ట్ర రాజకీయ చరిత్ర మార్చిన రోజు. నేను తెలుగువాడిని, నాది తెలుగుదేశం పార్టీ, నా పార్టీ తెలుగు ప్రజల ఆత్మగౌరవం కోసమంటూ విశ్వ విఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ నందమూరి తారకరామారావు గర్జించిన గొప్ప రోజు. తెలుగుజాతి కోసం ఉద్భవించిన పార్టీ మన తెలుగుదేశం. తెలుగువారి గుండె చప్పుడు మన తెలుగుదేశం" అని భావోద్వేగంతో ప్రకటించారు.

**మానవత్వానికి మానవ రూపం అన్న ఎన్టీఆర్**

"మానవత్వానికి మానవ రూపం అన్న ఎన్టీఆర్. చైతన్య రథం ఎక్కి ప్రజల్లోకి వెళ్లిన దమ్మున్న నాయకుడు. అప్పటి వరకూ ఏ నాయకుడూ చేయని సాహసం ఆయన చేశారు. 35 వేల కిలోమీటర్ల యాత్ర చేశారు. మా మామయ్య నందమూరి బాలకృష్ణ గారి పెళ్లి ఓవైపు, రామకృష్ణ గారి పెళ్లి ఇంకోవైపు ఉన్నా ఆయన రాలేదు. ఒక పవిత్ర బాధ్యత చేపట్టానని, విజయం సాధించిన తర్వాతే ఇంటికి వెళ్తానని చెప్పిన గొప్ప వ్యక్తి అన్న ఎన్టీఆర్. చేయెత్తి జై కొట్టు తెలుగోడా అని అన్న ఎన్టీఆర్ పిలుపు ఇచ్చారు. ఢిల్లీ అహంకారానికి, తెలుగు ఆత్మగౌరవానికి మధ్య యుద్ధం జరిగింది. పార్టీ పెట్టిన కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చింది తెలుగుదేశం పార్టీ. దేశ చరిత్రలో అదొక రికార్డ్. ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ మన రికార్డులు బద్దలు కొట్టిన వారు లేరు. రికార్డులు బద్దలు కొట్టాలన్నా, వాటిని తిరగరాయాలి అన్నా అది ఒక్క తెలుగుదేశం పార్టీకి మాత్రమే సాధ్యం" అన్నారు.

**కార్యకర్తలే టీడీపీ బలం, బలగం**

"కార్యకర్తలే టీడీపీ బలం, బలగం. పసుపు జెండా చూస్తేనే మనకు ఎక్కడలేని పౌరుషం. పార్టీ కోసం ప్రాణాలు ఇచ్చే దమ్ము, ధైర్యం ఉన్న కార్యకర్తలు ఒక్క తెలుగుదేశం పార్టీకే సొంతం. ప్రత్యర్థులు మీద పడుతున్నా మీసం మెలేసి తొడకొట్టిన అంజిరెడ్డి తాత లాంటి కార్యకర్తలు మన ధైర్యం. మెడ మీద కత్తి పెట్టి వాళ్ల నాయకుడి పేరు చెప్పమంటే జై టీడీపీ, జై చంద్రబాబు అంటూ ప్రాణాలు సైతం లెక్కచేయని తోట చంద్రయ్య లాంటి కార్యకర్తలు మన పౌరుషం. ప్రత్యర్థుల దాడిలో కన్నుపోయినా తగ్గేదే లేదు అన్న చెన్నుపాటి గాంధీ మనకు స్ఫూర్తి. కత్తులతో దాడి చేసినా, రక్తం కారుతున్నా ఎన్నికలు అయ్యే వరకూ పోలింగ్ బూత్ లోనే కూర్చున్న మంజులా రెడ్డి లాంటి కార్యకర్తలు మనకు ఆదర్శం. ఆ రోజు నుంచి ఈ రోజు వరకూ తెలుగుదేశం పార్టీ కంచుకోటకి కాపలా కాస్తుంది తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే. జెండాలు మోసింది కార్యకర్తలు, పోరాడింది కార్యకర్తలు. అందుకే నాకు ఈ కార్యకర్తలే అధినేత అని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నా" అని ఉద్ఘాటించారు.

"శ్రీకాకుళం జిల్లా రాజాం నియోజకవర్గం అంతకాపల్లిలో ఓ పెద్దాయన పేరు తెలుగుదేశం. పిల్లలనుంచి ముసలివాళ్ల వరకూ అందరూ ఆయనను తెలుగుదేశం అనే పిలుస్తారు. ఆయన సొంత పేరు చాలామందికి తెలియదు. ఆ పెద్దాయన కూడా తెలుగుదేశం అని పిలిస్తేనే పలుకుతారు. ఈ విషయాన్ని పార్టీ నేతల ద్వారా తెలుసుకున్నాక చాలా గర్వంగా అనిపించింది. నాపై బాధ్యత మరింత పెరిగింది. ఇంతటి అదృష్టం ఏ రాజకీయ పార్టీకి ఉంటుంది?" అన్నారు.

**దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది ఎన్టీఆర్**

"దేశానికి సంక్షేమాన్ని పరిచయం చేసింది అన్న ఎన్టీఆర్. దేశంలోనే మొదటి సారి పెన్షన్ ఇచ్చింది అన్న ఎన్టీఆర్. రూ.2 లకే కిలో బియ్యం, రైతులకు రూ.50 కే హార్స్ పవర్ విద్యుత్, నిరుపేదలకు పక్కా ఇళ్లు, గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేసింది అన్న ఎన్టీఆర్. మహిళలకు ఆస్తిలో సమాన హక్కు ఇచ్చింది అన్న ఎన్టీఆర్. పటేల్ పట్వారి వ్యవస్థను రద్దు చేసింది అన్న ఎన్టీఆర్. బీసీలకు ఆర్థిక, రాజకీయ స్వాతంత్ర్యం ఇచ్చింది అన్న ఎన్టీఆర్. తిరుపతి లో మొదటి మహిళా యూనివర్సిటీ ఏర్పాటు చేసింది అన్న ఎన్టీఆర్. తెలుగుగంగ ప్రాజెక్టు ఆర్కిటెక్ట్ అన్న ఎన్టీఆర్. తిరుమలలో నిత్యాన్నదానం ప్రారంభించింది అన్న ఎన్టీఆర్. ఇలా చెప్పుకుంటూ పోతే ఒకరోజు పడుతుంది. కేవలం ఏడేళ్లలోనే అన్న ఎన్టీఆర్ అనేక సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చారు" అని ఘన చరిత్రను గుర్తు చేశారు.

**దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది బ్రాండ్ సీబీఎన్**

"దేశానికి అభివృద్ధిని పరిచయం చేసింది మన బ్రాండ్ సీఎం చంద్రబాబునాయుడు గారు. ప్రజల వద్దకు పాలన ప్రారంభించింది మన సీబీఎన్. విద్య, ఉద్యోగాల్లో మహిళలకు 33.33 శాతం రిజర్వేషన్ ఇచ్చింది మన సీబీఎన్. మహిళలకు కోసం దీపం పథకం ప్రారంభించింది మన సీబీఎన్. బీసీలకు స్థానిక సంస్థల్లో 33 శాతం రిజర్వేషన్ ఇచ్చింది మన సీబీఎన్. డ్వాక్రా పథకం ప్రారంభించింది మన సీబీఎన్. పట్టిసీమ నిర్మించింది సీబీఎన్. రైతు బజార్లు ప్రారంభించింది మన సీబీఎన్. సైబరాబాద్ కట్టిందీ ఆయనే... అమరావతి కడుతోంది ఆయనే. అప్పుడు ఐటీ – ఇప్పుడు క్వాంటం. వయస్సు 75 కానీ స్పీడ్ 25 ఏళ్ల కుర్రాడు. ఆయన రికార్డులు బద్దలు కొట్టే వ్యక్తి ఇంకా పుట్టలేదు, పుట్టడు. అదీ మన సీబీఎన్" అని భావోద్వేగంతో ప్రకటించారు.

**కేంద్ర ప్రభుత్వాల ఏర్పాటులో కీలక పాత్ర పోషించాం**

"గల్లీ నుంచి ఢిల్లీ వరకూ పసుపు జెండా పవర్ ఏంటో చూపించాం. జాతీయ రాజకీయాల్లోనూ సైకిల్ ముద్ర ఉంది. నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్, ఎన్డీయే సంకీర్ణ ప్రభుత్వాల్లో కీలకపాత్ర పోషించింది తెలుగుదేశం పార్టీ. రాష్ట్రపతిగా అబ్దుల్ కలాంను ప్రతిపాదించింది మన సీబీఎన్. పార్లమెంట్ కు మొదటి దళిత స్పీకర్‌గా జీఎంసీ బాలయోగిని నియమించింది మన సీబీఎన్. అంబేద్కర్‌కు భారతరత్న రావడంలో కీలకపాత్ర పోషించింది అన్న ఎన్టీఆర్. హైవేల నిర్మాణం, విద్యుత్, టెలికాం, ఐటీ రంగాలు, డిజిటల్ పేమెంట్స్, ఇప్పుడు డేటా సెంటర్.. ఇలా అనేక సంస్కరణలు తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది తెలుగుదేశం పార్టీ" అని మంత్రి లోకేష్ సగర్వంగా ప్రకటించారు.

**టీడీపీని లేకుండా చేస్తామనే వాళ్లే అడ్రస్ లేకుండా పోయారు**

"తెలుగుదేశం పార్టీ లేకుండా చేస్తాం అని కొంత మంది అన్నారు. ఇప్పుడు వాళ్ళే అడ్రస్ లేకుండా పోయారు. అర్థమైందా రాజా! 2019 నుంచి 2024 వరకూ అరాచక పాలన మనం చూశాం. ఐదేళ్లలో 79 మంది కార్యకర్తలను, నాయకులను చంపారు. తోట చంద్రయ్యను చంపేస్తే పాడె మోసింది మన సీబీఎన్. ఇప్పుడు ఆ కుటుంబాన్ని ఆదుకుంది మన సీబీఎన్. కొన్ని రాజకీయ పార్టీలు వాళ్ల స్వార్థం కోసం కార్యకర్తలతో కత్తి పట్టించాయి. మన సీబీఎన్ కార్యకర్తల పిల్లలకు పుస్తకాలు పట్టించారు. ఫ్యాక్షన్ దాడుల్లో కార్యకర్తలు చనిపోతే వారి పిల్లలను దత్తత తీసుకుని చదివించి ప్రయోజకులుగా మార్చింది మన సీబీఎన్. పాదయాత్రలో నేను ఆ పిల్లలను కలిశా. ఒకరు డెలాయిట్, మరొకరు గూగుల్ వంటి అంతర్జాతీయ సంస్థల్లో పనిచేస్తున్నారు. కార్యకర్తలు, నేతలపై వేల కేసులు పెట్టి వేధించారు. మన దేవాలయం పార్టీ కేంద్ర కార్యాలయంపై దాడి చేశారు. మన అధినేత ఇంటికి తాళ్లు కట్టారు. మన అధినేతను

తరువాయి 4లో..



చైతన్యరథం









# అధినేత చంద్రబాబు కృషివల్లే
# మనం ఈ స్థాయిలో ఉన్నాం

- సీనియర్లను గౌరవిస్తాం, పనిచేసే వారిని ప్రోత్సహిస్తాం
- పంచాయతీ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలి
- ఉండవల్లి నివాసంలో పార్టీ సీనియర్ కార్యకర్తలకు ఆత్మీయ విందు
- సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్న మంత్రి నారా లోకేష్

ఉండవల్లి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృషివల్లే నేడు మనం ఈ స్థాయిలో ఉన్నామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉండవల్లి నివాసంలో పార్టీ సీనియర్ కార్యకర్తలతో ఆత్మీయ విందు సమావేశంలో సీఎం చంద్రబాబుతో కలిసి పాల్గొన్నారు. సీనియర్ కార్యకర్తలను ఆత్మీయంగా పలకరించారు. వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ.. "పార్టీలో సీనియర్లను గౌరవిస్తాం, పనిచేసే వారిని ప్రోత్సహిస్తాం. 'మై టీడీపీ' యాప్ ద్వారా నేతల పనితీరును బేరీజు వేస్తాం. పార్టీలో సంస్కరణల కోసం పోరాడుతున్నా. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడుతున్నా. పార్టీ ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత తూచ తప్పకుండా పాటించాలి. బహిరంగ వేదికలపై కాకుండా 'మై టీడీపీ' యాప్ ద్వారా నేతలు తమ అభిప్రాయాలను తెలియజేయాలి. త్వరలో జరగనున్న పంచాయతీ ఎన్నికల్లో కలిసికట్టుగా పనిచేయాలి. నేతలు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై వారి సమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషిచేయాలి" అని మంత్రి పిలుపునిచ్చారు.



తాత నుంచి మనవడి వరకు కలిసి భోజనం చేశాం

ఈ సందర్భంగా సీనియర్ కార్యకర్తలు స్పందిస్తూ.. తాము పార్టీలో కష్టపడి పనిచేసేందుకు మీరే స్ఫూర్తి అని అన్నారు. మమ్మల్నందరినీ ఇంటికి పిలిచి గౌరవించడం, తాతగారి నుంచి మనవడి వరకు కలిసి భోజనం చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ ఆత్మీయ విందును జీవితంలో మర్చిపోలేమని, మీ రుణం తీర్చుకోలేదని భావోద్వేగంతో చెప్పారు. కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉండాలని ఈ సందర్భంగా వారు విజ్ఞప్తి చేశారు.

# తెలుగుజాతి కోసమే..
# తెలుగు దేశం ఉద్భవం!

3వ పేజీ తరువాయి..

అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో పెట్టారు. క్లైమోర్ మైన్లకే భయపడని బ్లడ్ మాది. మీరు పెట్టే కేసులు, దాడులకు భయపడతామా? 2024 ఎన్నికల్లో మన స్ట్రైక్ రేట్ 94 శాతం. 57 శాతం ఓట్ షేర్. 8 ఉమ్మడి జిల్లాలు క్లీన్ స్వీప్" అని విజయగర్వంతో ప్రకటించారు.

**దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా సంక్షేమం అందిస్తున్నాం**

"దేశంలో ఏ రాష్ట్రంలోలేని సంక్షేమం మన సీబీఎన్ అందిస్తున్నారు. వృద్ధులకు రూ.4వేల పెన్షన్, వికలాంగులకు రూ.6వేలు, మంచానికి పరిమితం అయిన వారికి రూ.15 వేలు ఇస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో కూడా ఇంత పెద్దఎత్తున పెన్షన్లు ఇవ్వడం లేదు. దీపం పథకం కింద ఏటా ఉచితంగా 3 సిలిండర్లు అందిస్తున్నాం. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేశాం. 6 వేల కానిస్టేబుల్ పోస్టులు భర్తీ చేశాం. 10,060 పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేశాం. ఏడాదిలో ఆయా ఖాళీలను భర్తీ చేస్తాం. ఎంత మంది పిల్లలు ఉంటే అంత మందికి తల్లికి వందనం కింద రూ.15వేలు ఇస్తున్నాం" అని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

**పనిచేసిన కార్యకర్తలకు అధినేత సరసన స్థానం**

"నేను బయట ఎంత పోరాడుతున్నానో.. పార్టీలోనూ అంతే పోరాడుతున్నా. సంస్కరణల కోసం మనం కలిసికట్టుగా పోరాడాలి. కష్టపడుతున్న కార్యకర్తలను మనం గుర్తించాలి. ఆ బాధ్యత నాపైనా ఉంది. కష్టపడుతున్న కార్యకర్తలను గ్రామస్థాయి నుంచి పొలిట్‌బ్యూరో వరకు తీసుకెళ్లాల్సిన బాధ్యత మన పార్టీపై ఉంది. ఈ రోజు జాతీయ అధ్యక్షులు చంద్రబాబు గారి పక్కన ఎవరు కూర్చున్నారో గమనించాలి. ప్రతిపక్షంలో, అధికారంలో అహర్నిశలు కష్టపడిన వారు. వారిని నేడు గుర్తించి గౌరవ అధ్యక్షులు చంద్రబాబు గారి పక్కన కూర్చోబెట్టడం జరిగింది. బాగా పనిచేసిన కార్యకర్తలను గుర్తించాల్సిన బాధ్యత మాపై ఉంది. మీరు కష్టపడిన విధానం మాకు చెప్పాల్సిన బాధ్యత మీపై ఉంది. అందుకే 'మై టీడీపీ' యాప్ ద్వారా పార్టీ కార్యక్రమాలను నమోదు చేయాలి. పార్టీ నేతలు అలక వీడాలి. దీనివల్ల నష్టపోయేది కార్యకర్తలు, ప్రజలు. 'మై టీడీపీ' యాప్ లోని సీబీఎన్ కనెక్ట్ ఆప్షన్ ద్వారా ఎవరైనా తమ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. అలక మానేయాలి, అలక అవసరం లేదని కార్యకర్తలకు పిలుపునిస్తున్నా. అహంకారం వద్దు. అహంకారం ఉంటే ఏమవుతుందో మనం చూశాం. 151 కాస్తా 11 అయ్యాయి. కార్యకర్తలు, నాయకులు ప్రజలకు అందుబాటులో ఉండాలి. వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించాలి" అన్నారు.

**జగన్‌రెడ్డి క్రెడిట్‌చోరీ డిజార్డర్‌తో బాధపడుతున్నారు**

"ఈమధ్య జగన్‌ను చూస్తే బాధేస్తుంది. ఆయన క్రెడిట్ చోరీ డిజార్డర్‌తో బాధపడుతున్నారు. అంటే క్రెడిట్ చోరీ జబ్బు. దానిపేరు సీసీడీ. ఒక రోజువచ్చి ఆర్సెలార్ మిట్టల్ కంపెనీ పెట్టుబడి అంతా అబద్ధం అంటారు. మొన్న మనం భూమి పూజ చేసిన తరువాత నేనే ఆ కంపెనీ వాళ్ళతో మాట్లాడి తీసుకొచ్చా అంటున్నారు. పాపం ఆయన ఈ జబ్బునుంచి త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నాను" అని ఎద్దేవా చేశారు.

**పార్టీ కేడర్‌కు ఉచితంగా హెల్త్ చెకప్ చేయిస్తాం**

"తెలుగుదేశం పార్టీలో కార్యకర్తే అధినేత. దేశంలో ఏ పార్టీకి లేనివిధంగా కోటిమంది కార్యకర్తలు టీడీపీకి సొంతం. గతంలో ప్రమాద బీమా కింద రూ.2 లక్షలు ఇస్తే.. ఇప్పుడు ఏకంగా రూ.5 లక్షలకు పెంచారు మన సీబీఎన్. ఇప్పటి వరకూ సుమారుగా కార్యకర్తల సంక్షేమం కోసం రూ.150 కోట్లు ఖర్చు చేసింది టీడీపీ. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మొదటి విడతలో క్లస్టర్, యూనిట్, బూత్, జాతీయ, రాష్ట్ర, మండల, డివిజన్, గ్రామ కమిటీల్లో ఉన్నవారందిరకీ ఉచితంగా హెల్త్ చెకప్ చేసి, ఫాలోఅప్ కేర్ కూడా అందిస్తామని హామీ ఇస్తున్నా.

ఈ రోజు ప్రవిత్రమైన రోజు. మనం ఇక్కడ కూర్చొన్నామంటే ఎంతోమంది త్యాగంవల్లే. వారందరినీ జీవితాంతం గుర్తుపెట్టుకోవాలి" అని పార్టీ శ్రేణులకు మంత్రి లోకేష్ పిలుపునిచ్చారు.

అంతకుముందు ఎన్టీఆర్ భవన్‌కు చేరుకున్న మంత్రి నారా లోకేష్.. ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని కార్యాలయానికి పెద్దఎత్తున చేరుకున్న పార్టీ కార్యకర్తలు, నాయకులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం సీఎం చంద్రబాబుతో కలిసి పార్టీ జెండా ఎగురవేశారు. ఎన్టీఆర్ విగ్రహానికి నివాళి అర్పించారు.

చైతన్యరథం

# ఈ ఆత్మీయత.. నభూతో నభవిష్యత్











- కార్యకర్తలకు ఇంట్లో విందునివ్వడం అత్యంత గౌరవం
- మా సేవలు గుర్తించి పార్టీ అనేక పదవులిచ్చింది
- మహిళలను ప్రోత్సహించే పార్టీ తెలుగుదేశం
- విలువలు కలిగిన పార్టీ తెలుగుదేశం
- మూడోతరం చూస్తున్నాం
- పార్టీ అభివృద్ధికి జీవితాంతం కృషిచేస్తాం
- ఉండవల్లిలో ఆత్మయ విందులో సీనియర్ కార్యకర్తల భావోద్వేగం

ఉండవల్లి (చైతన్య రథం): తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఉండవల్లి నివాసంలో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబునాయుడు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ ఆత్మీయ విందు సమావేశంలో పలువురు సీనియర్ కార్యకర్తలు భావోద్వేగానికి గురయ్యారు. కార్యకర్తలను ఆహ్వానించి ఆత్మీయ విందు ఇవ్వడం నభూతో నభవిష్యత్ అన్నారు. తమతో కలిసి భోజనం చేయడంతోపాటు చంద్రబాబు, మంత్రి లోకేష్ ఘనంగా సత్కరించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

### మహిళలను ప్రోత్సహించే పార్టీ తెలుగుదేశం

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచీ నా భర్త పార్టీలో పనిచేస్తున్నారు. ఆయన మరణం తర్వాత 1987నుంచి నేను పార్టీలో



క్రియాశీలకంగా ఉన్నానని కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలానికి చెందిన తెలుగు మహిళ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పి రామలక్ష్మి స్పష్టం చేశారు. "చంద్రబాబు కష్టపడి పార్టీని అధికారంలోకి తీసుకువచ్చినందుకు సంతోషంగా ఉంది. మహిళలను ప్రోత్సహించే పార్టీ తెలుగుదేశం పార్టీ. అధికారంలోకి వచ్చిన తర్వాత ముమ్మిడివరం నియోజకవర్గ ఎమ్మెల్యే ఘనంగా సత్కరించారు. ఇప్పుడు పార్టీ అధినేత చంద్రబాబు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేతుల మీదుగా సత్కారం అందుకోవడం ఆనందంగా ఉంది. వైసీపీ ఐదేళ్ల పాలనలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారు. టీడీపీతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది" అన్నారు.

### పార్టీ గుర్తింపుతో పదవులు

టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని 1982 నుంచి పార్టీలో క్రియాశీలకంగా ఉన్న సీనియర్ కార్యకర్తలను ఆత్మీయ విందుకు ఆహ్వానించి ఘనంగా సత్కరించడం ఆనందంగా ఉందని కాకినాడ పార్లమెంటరీ కమిటీ ఉపాధ్యక్షురాలు కే శివవాణి పేర్కొన్నారు. "1983నుంచి పార్టీలో ఉన్నాను. అనేక విభాగాల్లో పనిచేసిన నన్ను పార్టీ గుర్తించి అనేక పదవులిచ్చింది. పార్టీ అధినేత చంద్రబాబు, మంత్రి లోకేష్ ఉండవల్లి నివాసానికి ఆహ్వానించి కలిసి భోజనం చేయడం, సన్మానం చేయడం చాలా సంతోషంగా ఉంది. పార్టీ అభివృద్ధికి జీవితాంతం కృషిచేస్తాను" అని పేర్కొన్నారు.

### ఈ గౌరవం.. నభూతో నభవిష్యత్

తాను రైతు కుటుంబం నుంచి వచ్చానని, పార్టీ ఆవిర్భావం నుంచీ పని చేస్తున్నట్టు శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గం వజ్రపుకొత్తూరుకు చెందిన మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మల్లా సూర్యనారాయణ పేర్కొన్నారు. "ఉద్యోగం వదులుకుని పార్టీ కోసం పనిచేస్తున్నాను. గతంలో టెక్కలి నియోజకవర్గ శాసనసభ్యుడిగా పోటీచేసేందుకు ప్రయత్నించాను. ఎన్టీఆర్ నన్ను వజ్రపుకొత్తూరు మండల పార్టీ అధ్యక్షుడిగా నియమించారు. ఎన్నో మహానాడుల్లో పాల్గొని ప్రసంగించాను. ఈరోజుకీ పార్టీ కోసం పనిచేయడం, పార్టీలో జీవించడం గర్వంగా ఉంది. తెలుగుదేశం విలువలుగల పార్టీ. వైసీపీ పాలనలో అందరూ ఈతిబాధలు పడ్డారు. మళ్లీ చంద్రబాబు రాకతో ప్రజలు సంతోషించారు. పార్టీలో ఇప్పుడు మూడోతరం చూస్తున్నాను. భవిష్యత్ నాయకుడు లోకేష్‌కు నా ఆశీస్సులు. కార్యకర్తలను చేరదీసి ఎవరూ ఈ విధంగా భోజనం పెట్టరు. కార్యకర్తలను ఇంటికి ఆహ్వానించి ఆత్మీయ విందు ఇవ్వడం నభూతో నభవిష్యత్. చంద్రబాబు అడుగుజాడల్లో నడిచి నారా లోకేష్ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తారని ఆశిస్తున్నా" అన్నారు.





# 'సొంతింటి' సంతోషం!

- **మలివిడతగా 2.5 లక్షల గృహప్రవేశాలు**
- **నేడు సూళ్లూరుపేటలో ఇళ్ల పంపిణీ**
- **హాజరవుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**
- **21 నెలల్లో 5.5 లక్షల పేదలకు ఇళ్లు**
- **తిరుపతిలో పీ-4 వార్షికోత్సవానికీ సీఎం హాజరు**

అమరావతి (చైతన్య రథం): ప్రతీ ఒక్కరికీ సొంతిల్లు ఉండాలనే లక్ష్యంతో పనిచేస్తోన్న ప్రజాప్రభుత్వం మరోసారి సామూహిక గృహప్రవేశాల ద్వారా పేదలకు ఇళ్ల పంపిణీ చేపట్టనుంది. రెండో విడత ఇళ్ల పంపిణీలో భాగంగా రేపు రాష్ట్రవ్యాప్తంగా ఏకకాలంలో 2.5 లక్షల గృహ ప్రవేశాలను ఘనంగా నిర్వహించనుంది. తిరుపతి జిల్లా, సూళ్లూరుపేట నియోజకవర్గంలో సోమవారం జరిగే సామూహిక గృహప్రవేశ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొంటారు. లబ్ధిదారులతో గృహ ప్రవేశాలు చేయిస్తారు.

**21 నెలలు... 5.5 లక్షల ఇళ్లు**

కూటమి అధికారంలోకి వచ్చాక ఈ 21 నెలలో రెండోసారి ప్రభుత్వం ఇళ్ల పంపిణీ చేస్తోంది. గతేడాది నవంబర్‌లో రాయచోటి నుంచి 3 లక్షల ఇళ్లను రాష్ట్ర వ్యాప్తంగా పేదలకు అప్పగించింది. రెండో విడతలో భాగంగా సూళ్లూరుపేట నియోజకవర్గం, నాయుడపేట మండలం, పుదూరు నుంచి రాష్ట్ర వ్యాప్తంగా 1 లక్ష టిడ్కో ఇళ్లతో పాటు మరో 1.50 లక్షల ఇళ్లను లబ్ధిదారులకు ముఖ్యమంత్రి పంపిణీ చేస్తారు. ఈ కార్యక్రమం అనంతరం పేదరిక నిర్మూలనకు ప్రభుత్వం చేపట్టిన పీ4 కార్యక్రమం మొదలుపెట్టి ఏడాదవుతున్న సందర్భంగా తిరుపతిలో నిర్వహించే వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు.



**ముఖ్యమంత్రి పర్యటన వివరాలు**

ముఖ్యమంత్రి చంద్రబాబు ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11.50 గంటలకు పుదూరుకు చేరుకుంటారు. 11.55 గంటలకు లబ్ధిదారులతో టిడ్కో ఇళ్ల గృహ ప్రవేశాలు చేయిస్తారు. అనంతరం లబ్ధిదారులతో ముఖ్యమంత్రి ముచ్చటిస్తారు. 12.40 గంటలకు ప్రజావేదిక సభలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2.40 గంటలకు సూళ్లూరుపేట నియోజకవర్గ కార్యకర్తలు, నేతలతో సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. కార్యక్రమం తర్వాత సాయంత్రం 4.35 గంటలకు తిరుపతి చేరుకుంటారు. 4.45 గంటలకు శ్రీపద్మావతీ మహిళా విశ్వవిద్యాలయంలోని ఇందిరా ప్రియదర్శిని ఆడిటోరియంలో నిర్వహించే పీ-4 వార్షికోత్సవ సభలో పాల్గొంటారు. కార్యక్రమం ముగించుకుని రాత్రి 8.50 గంటలకు అమరావతి చేరుకుంటారు.








## తెలుగుజాతి ఆత్మగౌరవ పతాకం:

# 44 వసంతాల తెలుగుదేశం ప్రస్థానం!

### కోటికిపైగా కార్యకర్తల గుండెచప్పుడు.. తెలుగు దేశం పార్టీ

1982 మార్చి 29. చరిత్రకు అంకురార్పణ జరిగిన రోజు. ఆరు పదుల వయసులో.. వెండితెర వేల్పుగా వెలుగుతున్న మహానటుడు, ఖాకీ బట్టలు ధరించి (శ్రమకు చిహ్నంగా), 'చైతన్య రథం' ఎక్కి, సామాన్యుడి గడప తట్టిన క్షణమది. ఆయనే నందమూరి తారక రామారావు.




**ఆవిర్భావం: ఆత్మగౌరవ నినాదం**

ఢిల్లీ పాలకుల ముందు మోకరిల్లిన తెలుగువారి ఆత్మగౌరవాన్ని తట్టిలేపడానికి పుట్టిన పార్టీ తెలుగుదేశం. "తెలుగువారి ఆత్మగౌరవం" అనే నినాదం ఉప్పెనలా మారింది. పార్టీ స్థాపించిన కేవలం 9 నెలల్లోనే ప్రభంజనం సృష్టించి, అధికారాన్ని కైవసం చేసుకోవడం ప్రపంచ రాజకీయ చరిత్రలోనే ఒక అద్భుతం.

**విజయాలు -విప్లవాత్మక మార్పులు**

సంక్షేమ రాజ్యానికి బాట: 2 రూపాయలకే కిలో బియ్యం, జనతా వస్త్రాలు, పక్కా గృహాలవంటి పథకాలతో పేదవాడి ఆకలి తీర్చిన ఘనత ఎన్టీఆర్‌ది.

మహిళా సాధికారత: ఆస్తిలో సమాన హక్కు, మహిళా యూనివర్సిటీ ఏర్పాటుతో సరికొత్త చరిత్రకు పునాది పడింది.

అధికార వికేంద్రీకరణ: పటేల్-పట్వారీ వ్యవస్థల రద్దు, మండల వ్యవస్థను తెచ్చి పాలనను ప్రజల ముంగిటకు చేర్చారు.

**పోరాటం -నిలబడ్డ నైజం!**

టీడీపీ ప్రస్థానం పూలబాట కాదు. తమను ధిక్కరించి పుట్టిన పురిటి పాపాయివంటి టీడీపీని రాజకీయంగా ఖతం చేయడానికి అప్పటి కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నింది. 1984లో రామారావును తప్పించి నాదెండ్లను ప్రతిష్ఠించినప్పుడు, గుండె శస్త్రచికిత్స చేయించుకుని కూడా ఎన్టీఆర్ వీరుడిలా పోరాడారు. 'ధర్మయుద్ధం' చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడారు. ఇందులో చంద్రబాబు కీలక పాత్ర పోషించారు.

ఇందిరాగాంధీ హత్య అనంతరం దేశమంతా సానుభూతి పవనాల మధ్య కాంగ్రెస్ ప్రభంజనం సృష్టించినా.. తెలుగునాట ప్రజలు టీడీపీకే పట్టంగట్టారు. దేశంలో తొలిసారి ఒక ప్రాంతీయ పార్టీ ప్రధాన ప్రతిపక్ష పాత్ర పోషించి చరిత్ర సృష్టించింది.

**సవాళ్లు -సంక్షోభాలు:**

పార్టీ వ్యవస్థాపకుడు ఎన్టీఆర్ జీవితంలో లక్ష్మీపార్వతి ప్రవేశంతో తలెత్తిన రాజకీయ పరిణామాల నుండి చంద్రబాబు పార్టీని కాపాడారు. నాయకుడిపైనే తిరుగుబాటు చేసినా, పార్టీ ఉనికి కోసం చంద్రబాబు తీసుకున్న నిర్ణయాన్ని ప్రజలు గెలిపించి ఆమోదించారు. అయినప్పటికీ, శత్రు పక్షాలనుండి నేటికీ విమర్శలను భరిస్తూనే ఉన్నారు.

చంద్రబాబు నాయకత్వాన్ని ఎదుర్కోవడం కష్టమని భావించిన వైఎస్ రాజశేఖరరెడ్డి.. నక్సల్స్, వామపక్షాల మద్దతుతో, పాదయాత్రలు, ఉచిత విద్యుత్ హామీలతో అధికారంలోకి వచ్చారు. ఆ కాలంలో వేలాది కార్యకర్తలను, పరిటాల రవివంటి నాయకులను కోల్పోవాల్సి వచ్చింది. ప్రజారాజ్యం, లోక్‌సత్తావంటి పార్టీలవల్ల ఓట్లు చీలి టీడీపీ మరోసారి ఓటమిని చవిచూసింది. వైఎస్సార్ మరణం తర్వాత, చంద్రబాబును ఎదుర్కోవడానికి జాతీయ పార్టీలు ఏకమై రాష్ట్రాన్ని విభజించాయి.

**తిరిగి పుంజుకోవడం -ప్రస్తుత పరిస్థితులు:**

అన్యాయంగా జరిగిన విభజనలో, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు కోసం ప్రజలు మళ్లీ చంద్రబాబు నాయకత్వాన్ని విశ్వసించారు. కానీ, 2019 పరాభవం తర్వాత జగన్ సర్కారు తన నాన్న వైఎస్ రాజశేఖరరెడ్డికి పదింతల దుర్మార్గంతో.. రాక్షస పాలనను తలపిస్తూ వేలాదిమందిని అక్రమ అరెస్టులు చేసి, ఆర్థిక మూలాలను దెబ్బతీసింది. చంద్రబాబును అక్రమంగా జైల్లోవేసి కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయాలని చూసింది. అయినా లోకేశ్ తన పాదయాత్ర ద్వారా, దాడులను ఎదుర్కొని జనాన్ని చైతన్యం చేస్తూ భావి నాయకుడిగా రాటుదేలారు. ఆ కుట్రలన్నింటినీ ఛేదించి నేడు మళ్ళీ ప్రజాబలంతో నిలబడటం విశేషం.

**ప్రభావం: రాష్ట్రంనుండి విశ్వవ్యాప్తం వరకు**

ఆంధ్రప్రదేశ్: హైటెక్ సిటీ, సైబరాబాద్ నిర్మాణం ద్వారా హైదరాబాద్‌ను గ్లోబల్ మ్యాప్‌లో పెట్టారు. ఇప్పుడు అమరావతి, పోలవరంవంటి కలలను నిజం చేసే దిశగా అడుగులు పడుతున్నాయి.

జాతీయ రాజకీయాలు: నేషనల్ ఫ్రంట్, యునైటెడ్ ఫ్రంట్ ఏర్పాటులో కింగ్ మేకర్‌గా ఢిల్లీ పీఠాన్ని శాసించిన శక్తి.

ప్రపంచం: ఐటీ విప్లవాన్ని తెచ్చి ప్రపంచవ్యాప్తంగా తెలుగు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు గర్వంగా ఉండేలా పునాది వేసింది ఈ పార్టీయే.

**చివరగా...**


"సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు" అన్న ఎన్టీఆర్ ఆశయం... "అభివృద్ధి -సంక్షేమం" అన్న చంద్రబాబు విజన్... ఈ రెండింటి కలయికే టీడీపీ. 44 ఏళ్లు గడిచినా, పసుపు జెండా ఇంకా రెపరెపలాడుతూనే ఉంది!



# అట్టహాసంగా.. ఉత్సాహంగా...

## - టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సాగిన తీరిదీ

అమరావతి (చైతన్య రథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంవద్ద ఆదివారం ఉదయం భారీ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి.. ఆవిర్భావ దినోత్సవాన్ని జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రారంభించారు. జెండా ఆవిష్కరణలో మంత్రి నారా లోకేష్, టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్, సీనియర్ నేతలు పాల్గొన్నారు. టీడీపీ కేంద్ర కార్యాలయంలోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి చంద్రబాబు, లోకేష్, పార్టీ శ్రేణులు నివాళి అర్పించారు. పార్టీ పండుగలో భాగంగా పార్టీ నేతలు, కార్యకర్తలను అప్యాయంగా పేరుపేరునా పలకరించారు ముఖ్యమంత్రి చంద్రబాబు. కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన పార్టీ ఆవిర్భావ సభలో –సీనియర్ కార్యకర్తలు, పార్టీ కార్యక్రమాలను చురుగ్గా నిర్వహించిన వారితో వేదిక పంచుకున్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్. రాష్ట్ర వ్యాప్తంగా... గ్రామ గ్రామన పార్టీ ఆవిర్భావ వేడుకలను తెలుగుదేశం శ్రేణులు ఘనంగా నిర్వహించుకున్నారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో పార్టీ ఆవిర్భావంనుంచి ఇప్పటి వరకు జరిగిన ముఖ్య ఘట్టాలతో వీడియో ప్రజెంటేషన్ ఇచ్చారు. పార్టీ ఆవిర్భావం సమయంలో ఎన్టీఆర్ రథయాత్ర, ఎన్టీఆర్, చంద్రబాబ ప్రభుత్వాల్లో అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు... విధాన నిర్ణయాలను వివరిస్తూ వీడియోను ప్రదర్శించారు. ప్రజల జీవితాలను మెరుగుపరిచేలా టీడీపీ చేసిన రాజకీయాలను, పాలనను ప్రజెంట్ చేస్తూ వీడియో ఆకట్టుకుంది. పార్టీ సంక్షేమం కోసం నారా లోకేష్ చేసిన కృషిని.. లోకేష్ పాదయాత్రను వివరిస్తూ పొందుపర్చిన క్లిప్పింగ్స్ –కార్యకర్తల్లో ఉత్సాహం రేకెత్తించాయి. 2019–24 మధ్య వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అరాచకాలు, దౌర్జన్యాలను అద్దం పట్టేలా వీడియో రూపకల్పన సాగింది. వైసీపీ హయాంలో చంద్రబాబు సహా వివిధ సీనియర్ నేతలపై అక్రమ కేసులు, అక్రమ అరెస్టులు జరిపిన తీరు, లోకేష్ పాదయాత్రకు నాటి ప్రభుత్వం అడుగడుగునా కల్పించిన అడ్డంకులు, వాటిని ఎదురొడ్డి పాదయాత్రను కొనసాగించిన వైనానికి అద్దం పట్టేలా ఏవీని రూపొందించారు. అలాగే, రాజధాని రైతులు, ఎస్సీ, బీసీ, మైనార్టీ, ఆర్యవైశ్యులపై దాడులు చేసి నాటి జగన్ ప్రభుత్వం ఎలా ఇబ్బందులు పెట్టిందనే అంశాన్ని సోదాహరణంగా వివరిస్తూ వీడియో ప్రజెంటేషన్ సాగింది. ఇక –వీడియో ప్రదర్శనలో వివేకా హత్య అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.









చైతన్యరథం

# ఫ్రెష్‌లుక్‌తో.. కొత్త తంహాలో..

## 44వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవం




పార్టీ కోసం పనిచేసిన వారికి, సీనియర్ కార్యకర్తలు, యువనేతలకు పెద్దపీట వేయడం -పార్టీ ఆవిర్భావ సభకు నిండుదనం తీసుకొచ్చింది. సభా వేదికపై కార్యకర్తలను... సభికుల్లో సీనియర్ నేతలను కూర్చొబెట్టి ఆవిర్భావ సభ 'కార్యకర్తే అధినేత' అన్న నినాదానికి సార్థకతను చేకూర్చింది. పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నవారికి, పార్టీ కోసం కష్టపడి పని చేసిన వారికి, గత ప్రభుత్వంలో వేధింపులకు గురైన వారికి -పార్టీ ఆవిర్భావ సభ కార్యక్రమంలో అత్యంత గౌరవం, ప్రాధాన్యం దక్కాయి. పార్టీ కోసం బాగా పనిచేసిన 19మంది సామాన్య కార్యకర్తలకు సభా వేదికమీద కూర్చొబెట్టి.. పార్టీ అధిష్ఠానం తన మాటను చేతల్లో చూపింది. సభా నిర్వహకురాలిగా యువ ఎమ్మెల్సీ కావలి గ్రీష్మకు బాధ్యతల అప్పగించడం -యుతవకు ప్రాధాన్యమన్న పార్టీ పిలుపునకు బలం చేకూరింది. పార్టీ కోసం తాము పనిచేసిన విధానాన్ని భావోద్వేగంతో పలువురు సీనియర్ కార్యకర్తలు వివరిస్తున్నపుడు -శ్రేణుల నరనరాల్లో తెలుగుదేశం పార్టీ ఎంతలా జీర్ణించుకుపోయిందో అర్థమైంది. 'కార్యకర్తే అధినేత' అనే నినాదం నూటికి నూరుపాళ్లు అమలు చేసే పార్టీ టీడీపీనే అంటూ -కార్యకర్తల ముచ్చటించుకోవడం కనిపించింది.















టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా.. కృష్ణా నదిలో పడవలతో ర్యాలీ నిర్వహించి వినూత్నంగా పండుగ జరుపుకున్నారు మత్స్యకారులు.
కృష్ణా నదిలో బ్యారేజ్ సమీపంలో టీడీపీ జెండాలతో ర్యాలీ చేపట్టిన మత్స్యకారులు.

చైతన్యరథం

# కార్యకర్తలే పార్టీకి ఊపిరి

**టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకల్లో రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు**

మంగళగిరి (చైతన్యరథం) టీడీపీ 44 ఏళ్ల సుదీర్ఘ ప్రస్థానంలో కార్యకర్తలే అసలైన శక్తి అని, వారి కృషితోనే పార్టీ నేడు ఈ స్థాయిలో ఉందని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కొనియాడారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివారం జరిగిన 44వ ఆవిర్భావ దినోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కార్యకర్తలకు అగ్రతాంబూలం

ఈ సందర్భంగా పల్లా శ్రీనివాసరావు మాట్లాడుతూ, “కార్యకర్తలే అధినేత” అనే నినాదాన్ని నిజం చేస్తూ క్షేత్రస్థాయిలో పనిచేసే సామాన్య కార్యకర్తలను వేదికపైకి ఆహ్వానించి గౌరవించుకోవడం పార్టీ గొప్పతనానికి నిదర్శనమని పేర్కొన్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువ నేత నారా లోకేష్ తరపున కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

“నేడు పసుపు జెండా రెపరెపలాడుతోందంటే అది కార్యకర్తల చెమట చుక్కల ఫలితమే. తెలుగుదేశం కార్యకర్తల గుండె చప్పుడు లేకపోతే ఈ ఉద్యమమే లేదు.”

ఎన్టీఆర్ ఆశయాలే పునాది

‘1982కు ముందు రాజకీయం అంటే కేవలం ఒక వర్గానికే పరిమితం.



సామాన్యుడు రాజకీయాల్లోకి రావాలంటే వెనకడుగు వేసే పరిస్థితి ఉండేది. అణగారిన వర్గాల ఆవేదన నుంచి పుట్టిన నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్) తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటడమే కాకుండా, సామాన్యులకు రాజకీయ అధికారం కల్పించార’ని కొనియాడారు.

నాడు ఎన్టీఆర్ స్థాపించిన సిద్ధాంతాలను నేడు చంద్రబాబునాయుడు అదే స్ఫూర్తితో ముందుకు తీసుకెళ్తున్నారని భరోసా ఇచ్చారు.

చంద్రబాబునాయుడు విజన్ వల్ల టీడీపీ ప్రాంతీయ పార్టీ అయినప్పటికీ జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిందని పల్లా అన్నారు. అమరావతి, పోలవరం వంటి చారిత్రాత్మక ప్రాజెక్టులతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. ఒక సాధారణ కార్మిక నేత కొడుకైన తనకు ఎమ్మెల్యేగా, పార్టీ అధ్యక్షుడిగా అవకాశం దక్కిందంటే అది టీడీపీ వల్లే సాధ్యమైందన్నారు.

యువనేత లోకేష్ నాయకత్వంపై ప్రశంసలు

పార్టీ భవిష్యత్తు గురించి మాట్లాడుతూ... నారా లోకేష్ నాయకత్వాన్ని ప్రశంసించారు. ‘యువగళం’ పాదయాత్ర ద్వారా లోకేష్ సత్తా చాటారని, పార్టీని సమర్థవంతంగా నడిపించే నాయకత్వం మనకు ఉందని కార్యకర్తలకు ధైర్యం చెప్పారు.

జగన్ పాలనపై విమర్శలు

మాజీ ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి పాలనపై పల్లా తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అవినీతి పునాదుల మీద కట్టిన పార్టీ అది అని, ‘ఒక్క ఛాన్స్’ అంటూ వచ్చి ప్రజల మధ్య విద్వేషాలు రగిల్చారని విమర్శించారు. అరాచక పాలనను అంతం చేసిన ఘనత కార్యకర్తలదేనని స్పష్టం చేశారు.

“మనం ఇక్కడితో ఆగిపోకూడదు. చంద్రబాబు స్ఫూర్తితో ‘స్వర్ణాంధ్ర’ నిర్మాణమే లక్ష్యంగా పనిచేయాలి. 2029 ఎన్నికల్లోనూ మళ్లీ జయకేతనం ఎగురవేసేలా కార్యకర్తలు ఇప్పటి నుంచే సిద్ధం కావాలి” అని పల్లా శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

## తెలుగు జాతి ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసానికి ప్రతీక టీడీపీ

**మంత్రి కొల్లు రవీంద్ర**









మచిలీపట్నం (చైతన్యరథం): తెలుగు జాతి ఆత్మగౌ రవం, ఆత్మవిశ్వాసానికి ప్రతీకగా నిలిచిన టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు మచిలీపట్నం నియోజకవర్గంలో మిన్నంటాయి. రాష్ట్ర గనులు, ఎక్సైజ్ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో పట్టణమంతా పసుపు మయమై, పండుగ వాతావరణంలో కార్యక్రమాలు జరిగాయి.

తొలుత మంత్రి రవీంద్ర పార్టీ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం భారీ ర్యాలీగా వెళ్లి బస్టాండ్ సెంటర్లోని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణంలోని పలు డివిజన్లలో (10, 50, 42, 26) నూతనంగా ఏర్పాటుచేసిన పార్టీ జెండా దిమ్మెలను ఆవిష్కరించారు. 1982లో ఎన్టీఆర్ సామాన్యుల కోసం స్థాపించిన ఈ పార్టీ, నేడు తెలుగువారి తలరాతను మార్చే స్థాయికి ఎదిగిందని మంత్రి పేర్కొన్నారు. గత ప్రభుత్వ విధ్వంసాన్ని తుడిచిపెట్టి, కూటమి ప్రభుత్వం నేడు 94 శాతం సీట్లతో అధికారంలోకి వచ్చిందని, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా పెట్టుబడులను ఆకర్షిస్తున్నామని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మచిలీపట్నంలోని అన్ని పంచాయతీలు, వార్డుల్లో టీడీపీ జెండా ఎగురవేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని కొనియాడారు.

కార్యక్రమంలో మాజీ ఉప సభాపతి బూరగడ్డ వేదవ్యాస్, టీడీపీ జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి, ఇతర ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## మార్చి 29 తెలుగువారి కీర్తికి పునాది పడిన రోజు

**- ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ**



మంగళగిరి (చైతన్యరథం): ‘1982 మార్చి 29న అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించిన రోజే తెలుగు జాతి కీర్తికి అసలైన పునాది పడింది” అని ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ పేర్కొన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆదివానం జరిగిన 44వ ఆవిర్భావ వేడుకల్లో ఆమె పాల్గొని ప్రసంగించారు. సభా నిర్వహణ బాధ్యతలను విజయవంతంగా నిర్వహించారు.

**మహిళా పక్షపాతి టీడీపీ**

మహిళలకు ఆస్తి హక్కు కల్పించినా, వెనుకబడిన వర్గాలను అక్కున చేర్చుకుని రాజకీయంగా ముందుకు నడిపించినా అది ఒక్క టీడీపీకే సాధ్యమైందని గ్రీష్మ గుర్తు చేశారు. 2019-24 మధ్య సాగిన వైసీపీ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా కార్యకర్తలు చేసిన అలుపెరగని పోరాటం వల్లే 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని ఆమె స్పష్టం చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారిని టీడీపీ ఎప్పుడూ విస్మరించదని చెప్తూ ఈ వేడుకల్లో ఒక అద్భుతమైన ఘట్టాన్ని ఆమె ప్రస్తావించారు. పార్టీ కోసం అంకితభావంతో పనిచేసిన 19 మంది సామాన్య కార్యకర్తలను స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో సమానంగా వేదికపై కూర్చోబెట్టి గౌరవించడం పార్టీ గొప్పతనానికి నిదర్శనం.

**నారా లోకేష్ నాయకత్వ పటిమ**

యువ నేత, మంత్రి నారా లోకేష్ తీసుకొచ్చిన వినూత్న విధానాల వల్ల పార్టీ కోటి మంది సభ్యత్వ నమోదును పూర్తి చేసుకుందని ఆమె ప్రశంసించారు. “యువగళం పాదయాత్రలో లోకేష్ మీసం మెలేస్తే, 2024లో ప్రజలు బంపర్ మెజారిటీతో విజయాన్ని అందించారు. యువత ఆశలకు, కొత్త ఆలోచనలకు ఆయన ఒక పునాదిలా నిలిచారు. కార్యకర్తలకు జీవిత బీమా కల్పించి ధీమాగా నిలిచిన యోధుడు ఆయన” అని ప్రశంసించారు.

**అధ్యక్షుడి అండ.. అధినేత విజన్**

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు గురించి మాట్లాడుతూ.. ఆయన 24 గంటలూ కార్యకర్తల కోసమే ఆలోచిస్తారని, విజయం వచ్చినా గర్వం లేకుండా ఒక కార్యకర్తలా పని చేస్తూ అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారని కొనియాడారు.

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురించి చెబుతూ.. “పాలన అంటే కేవలం అధికారం కాదు, ప్రజల భవిష్యత్తును నిర్మించడం అని నిరూపించిన దార్శనికుడు ఆయన. నారావారిపల్లెలో పుట్టి గ్లోబల్ స్థాయికి ఎదిగి జదీచీ అంటే ఒక బ్రాండ్‌గా మార్చారు. శూన్యం నుంచి శిఖరాలకు రాష్ట్రాన్ని తీసుకెళ్లగల శక్తి ఆయనకుంది” అని గ్రీష్మ అన్నారు. ఇదే స్ఫూర్తితో కార్యకర్తలంతా కష్టపడి పనిచేస్తే, 2029లో టీడీపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

## చింతూరులో ఘోర ప్రమాదం

**పలువురు కూలీల ప్రాణాలను కాపాడిన 108 సిబ్బంది**

చింతూరు (చైతన్యరథం): పోలవరం జిల్లా చింతూరు మండలం బొడ్డుగూడెం సమీపంలో ఆదివారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 108 అత్యవసర సేవలు ప్రాణదాతగా నిలిచాయి. ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లా నుంచి వ్యవసాయ పనుల కోసం వచ్చి తిరిగి వెళ్తున్న కూలీల వాహనం, నియంత్రణ కోల్పోయి కల్వర్టును ఢీకొని వాగులోకి దూసుకెళ్లింది. ఈ ఘటనలో వాహనంలో ఉన్న 14 మంది తీవ్రంగా గాయపడ్డారు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు సమాచారం అందించగా ఏడుగురాళ్లపల్లి, చింతూరులకు చెందిన 108 అంబులెన్స్‌లు యుద్ధప్రాతిపదికన ఘటనా స్థలానికి చేరుకున్నాయి. వాగులో పడిపోయిన వాహనం నుంచి క్షతగాత్రులను బయటకు తీయడంలో 108 సిబ్బంది (ఇుమీ, పైలట్లు) కీలక పాత్ర పోషించారు. తీవ్రంగా గాయపడిన ఆరుగురు కూలీలకు అంబులెన్స్‌లోనే అత్యవసర ప్రాథమిక చికిత్స అందించి ప్రాణాలు నిలబెట్టే ప్రయత్నం చేశారు.

మొత్తం 13 మంది క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం ఏడుగురాళ్లపల్లి, భద్రాచలం ఆసుపత్రులకు తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే ‘గోల్డెన్ అవర్’లో స్పందించి రక్తస్రావం కాకుండా ‘స్టెబిలైజేషన్’ చేయడమే ప్రాణనష్టం పెరగకుండా అడ్డుకుందని 108 జిల్లా అధికారులు తెలిపారు. మృతి చెందిన మహిళా కూలీ కుటుంబానికి 108 యాజమాన్యం సానుభూతి తెలియజేసింది. చికిత్స పొందుతున్న వారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించింది.

## వరద కష్టాలకు శాశ్వత పరిష్కారం

**రూ.23.64 కోట్లతో వంతెనల నిర్మాణానికి మంత్రి నిమ్మల శంకుస్థాపన**



పాలకొల్లు (చైతన్యరథం): పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లు నియోజకవర్గంలోని కనకాయలంక, పెదలంక గ్రామ ప్రజల దశాబ్దాల కష్టాలను తీరుస్తూ రూ.23.64 కోట్ల వ్యయంతో చేపట్టనున్న రెండు భారీ వంతెనల నిర్మాణ పనులకు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కనకాయలంక, పెదలంక గ్రామస్తులు వరద సమయాల్లో పడుతున్న ఇబ్బందులను గమనించి కాజ్‌వే వద్ద వంతెనల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. ఈ వంతెనల ద్వారా ఈ ప్రాంత ప్రజలకు శాశ్వత రవాణా సౌకర్యం కలుగుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వరద బాధితులను పట్టించుకున్న నాథుడే లేడని, నేడు కూటమి ప్రభుత్వంలో వరద నీరు ఇంటి గడప తాకకముందే బాధితులకు ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందించామని గుర్తు చేశారు. చివరికి పశువులకు పశుగ్రాసాన్ని కూడా ప్రభుత్వమే సరఫరా చేసిందని పేర్కొన్నారు.

చారిత్రక రాజధాని అమరావతిపై జరిగిన చర్చకు హాజరుకాకుండా పారిపోయిన జగన్‌మోహన్ రెడ్డికి పార్టీని నడిపే హక్కు లేదని మంత్రి విమర్శించారు. జగన్ ఆలోచనలు రాజకీయ నాయకుడిలా కాకుండా, ‘క్రిమినల్ నాయకుడి’లా ఉన్నాయని మండిపడ్డారు.

అధికారంలోకి వచ్చాక మూడు రాజధానుల పేరుతో జగన్ డ్రామాలు ఆడారని, ఐదేళ్లలో అమరావతిలో మూడు ఇటుకలు కూడా పెట్టలేకపోయారని ఎద్దేవా చేశారు. 151 సీట్లు వచ్చాక ప్రజలను ముప్పుతిప్పలు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గవర్నర్ ప్రసంగానికి గైర్హాజరు: రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే తీర్మాన సభకు జగన్ రాకపోవడం, ఆయన ఇప్పటికీ అమరావతికి వ్యతిరేకి అనే విషయాన్ని ప్రజలకు స్పష్టం చేస్తోందన్నారు. నాడు రాజధానికి అంగీకరించి, అధికారంలోకి వచ్చాక ప్లేటు ఫిరాయించడం జగన్ దగాకోరు రాజకీయాలకు నిదర్శనమని మంత్రి రామానాయుడు విమర్శించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, అధికారులు, పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలుగు జాతి ఆత్మగౌరవానికి ప్రతీక టీడీపీ

**వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

శ్రీకాకుళం (చైతన్యరథం): తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం ఉద్భవించిన మహత్తర రాజకీయ శక్తి తెలుగుదేశం పార్టీ అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. టెక్కలి నియోజకవర్గం లోని కోటబొమ్మాళి పార్టీ కార్యాలయంలో జరిగిన టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఆయన ముఖ్య అతి థిగా హాజరై, పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. తొలుత స్వర్గీయ నందమూరి తారకరామారావు, కింజ రాపు ఎర్రన్నాయుడు విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

ఎన్టీఆర్ సిద్ధాంతం-సంక్షేమ పాలన: "సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు" అనే ఎన్టీఆర్ సిద్ధాంతం ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని మంత్రి అన్నారు. పేదల కోసం రెండు రూపాయలకే కిలో బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టి సంక్షేమ పాలనకు ఎన్టీఆర్ శ్రీకారం చుట్టారని గుర్తు చేశారు.

చంద్రబాబు విజన్-లోకేష్ నాయకత్వం: ఎన్టీఆర్ చూపిన బాటలో చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని, సాంకేతికతతో ఆంధ్రప్రదేశ్‌కు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ప్రస్తుతం నారా లోకేష్ యువ నాయకుడిగా పార్టీలో నూతన ఉత్సా హాన్ని నింపుతూ, యువతను ఆకర్షిస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నారని ప్రశంసించారు.

కార్యకర్తలే పార్టీ బలం: గత 43 ఏళ్లుగా పార్టీ సాధించిన విజయాల వెనుక కార్యకర్తల త్యాగాలు, అచంచలమైన నిబద్ధత ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన సీనియర్ కార్యకర్తలను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

**టెక్కలి అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి:**

ఆదర్శ నియోజకవర్గం: టెక్కలిని రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు.

తాగునీటి ప్రాజెక్టు: నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ కుళాయి ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు రూ.612 కోట్లతో భారీ ప్రాజెక్టును అమలు చేస్తున్నట్లు వెల్లడించారు.

జిల్లా అభివృద్ధి: స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు సహకారంతో జిల్లాకు పరిశ్రమలు తీసుకువచ్చేందుకు, వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు.



**"నా జీవితం పార్టీకి అంకితం":**

తన కుటుంబం ఎల్లప్పుడూ తెలుగుదేశం పార్టీకి, కార్యకర్తలకు, చంద్రబాబు, లోకేష్ నాయకత్వానికి అంకితమై ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు భావోద్వేగంతో ప్రకటించారు. పదవులు ఉన్నా లేకపోయినా పార్టీ కోసం పనిచేయడమే తమ సిద్ధాంతమని, వైసీపీ పాలనలో ఎదురైన ఇబ్బందులను ధైర్యంగా ఎదుర్కొని పార్టీని కాపాడిన ప్రతి కార్యకర్త సేవలు అమూల్యమైనవని ఆయన కొనియాడారు.

## యర్రగొండపాలెంలో 'పసుపు జాతర'

యర్రగొండపాలెం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. నియోజకవర్గ ఇన్‌చార్జి గూడూరి ఎరిక్సన్ బాబు ఆధ్వర్యంలో జరిగిన వేడుకలు 'పసుపు జాతర'ను తలపించాయి. పట్టణంలోని ఎన్టీఆర్ సెంటర్లో ఉన్న నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎరిక్సన్‌బాబు గజమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మసీదు వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. పార్టీ కార్యాలయం వద్ద కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. పట్టణమంతా పసుపు సైనికుల కోలాహలంతో నిండిపోయింది.

పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భారీ స్క్రీన్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాల్గొన్న జాతీయ స్థాయి ఆవిర్భావ దినోత్సవ ప్రత్యక్ష ప్రసారాన్ని నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎరిక్సన్‌బాబు వీక్షించారు. వేడుకల అనంతరం ఏర్పాటు చేసిన ఆత్మీయ విందులో ఎరిక్సన్‌బాబు స్వయంగా కార్యకర్తలకు వడ్డించి తన అభిమానాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు, రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్‌చార్జులు, అనుబంధ సంఘాల నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేయాలని ఎరిక్సన్‌బాబు పిలుపునిచ్చారు.



# పేదల గుండెల్లో ఎన్టీఆర్ పదిలం

**కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

రామచంద్రపురం (చైతన్యరథం): "సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళ్లు" నినాదంతో నాడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేడు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. రామచంద్రపురం నియోజకవర్గంలో టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. రామచంద్రపురం బైపాస్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహానికి మంత్రి సుభాష్, సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, ఏఎంసీ చైర్మన్ రిష్వంత్ రాయ్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశంలోనే మొదటిసారి మహిళలకు ఆస్తిలో సమాన హక్కు కల్పించిన ఘనత ఎన్టీఆర్‌దేనని, ఆ స్ఫూర్తితోనే నేడు చంద్రబాబు నాయుడు డ్వాక్రా సంఘాల ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నారని మంత్రి కొనియాడారు. రామచంద్రపురం పట్టణంలో రూ.40 నుండి 50 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. నియోజకవర్గంలో ఇప్పటికే రూ. 220 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని ధీమా వ్యక్తం చేశారు.

వైద్య సేవలకు ప్రాధాన్యత: క్యాన్సర్, గుండెపోటు వంటి వ్యాధులతో ఎవరూ చనిపోకూడదనే ఉద్దేశంతో నియోజకవర్గంలో 3 కంటైనర్ ఆసుపత్రులు, 4 ఎలక్ట్రికల్ ఆటోలు, 'డాక్టర్ ఆన్ వీల్స్' ద్వారా సంచార వైద్యశాలలను అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించారు.

**భావోద్వేగానికి గురైన మంత్రి:**

సభలో ద్రాక్షారామానికి చెందిన వాసంశెట్టి శివకుమార్ అనే వ్యక్తి,



తన 15 ఏళ్ల కుమార్తె శరణ్య చిన్న వయసులోనే క్యాన్సర్‌తో మరణించిందని మంత్రికి వివరించారు. ఆ తండ్రి వేదన చూసి మంత్రి సుభాష్ వేదికపైనే కంటతడి పెట్టారు. ఇలాంటి పరిస్థితి ఏ కుటుంబానికీ రాకూడదని, అందుకే నియోజకవర్గంలో అత్యాధునిక వైద్య పరీక్షలను అందుబాటులోకి తెచ్చామని చెప్పారు.

**కార్యకర్తలకు గౌరవం:**

పార్టీ ఆవిర్భావం నుంచీ జెండా మోస్తున్న 12 మంది సీనియర్ కార్యకర్తలను మంత్రి ఘనంగా సన్మానించారు. అనంతరం కార్యకర్తలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. "ఊపిరి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీలోనే, లోకేష్ టీమ్‌లోనే ఉంటాను" అని మంత్రి స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ రిష్వంత్‌రాయ్, నాటక అకాడమీ డైరెక్టర్ వెంకీ అన్నపూర్ణ, స్థానిక నాయకులు ఉండవల్లి శివ, కొత్తపల్లి శ్రీనుబాబు, రేవు శ్రీను, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# మళ్లీ మళ్లీ కూటమి ప్రభుత్వమే రావాలి

**సంక్షేమ శాఖ మంత్రి సవిత**

పెనుకొండ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే వెన్నెముక అని, పసుపు జెండా మోసిన వారికి పార్టీ అధిష్ఠానం ఎల్లప్పుడూ ప్రాధాన్యతనిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యుఎస్ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత అన్నారు. పెనుకొండలో ఆదివారం జరిగిన టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

మంత్రి ప్రసంగంలోని ముఖ్యాంశాలు:

ఎన్టీఆర్ ఆశయ సాధనే లక్ష్యం: "సమాజమే దేవాలయం-ప్రజలే దేవుళు ్లు" సిద్ధాంతంతో ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ నేడు కోటి మంది సభ్యులతో ఒక పెద్ద కుటుంబంగా ఎదిగిందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ ఎన్టీఆర్ ఆశయ సాధన కోసం నిరంతరం శ్రమిస్తున్నారని కొనియాడారు.

జగన్ 'క్రెడిట్' విధ్వంసమే: కూటమి ప్రభుత్వం తమ క్రెడిట్‌ను దొంగిలిస్తోందన్న జగన్ వ్యాఖ్యలపై మంత్రి తీవ్రంగా స్పందించారు. "విధ్వంసం చేయడం, దోచుకోవడం మాత్రమే జగన్ క్రెడిట్ అని, అటువంటి దౌర్భాగ్యపు క్రెడిట్‌ను తాము దొంగిలించాల్సిన అవసరం లేదని" ఎద్దేవా చేశారు.

కార్యకర్తలకు భరోసా: ఐదేళ్ల జగన్ పాలనలో ఎన్ని కేసులు పెట్టి వేధించినా లొంగని కార్యకర్తలే పార్టీకి బలం. కష్టపడిన ప్రతి ఒక్కరికీ



పదవులు దక్కుతాయని, ప్రాణత్యాగం చేసిన చంద్రయ్య వంటి వారు మనకు స్ఫూర్తి అని అన్నారు.

కూటమి ఐక్యత: రాష్ట్ర అభివృద్ధి కోసం టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి పనిచేయాలని, కార్యకర్తలు అందరినీ కలుపుకుపోవాలని పిలుపునిచ్చారు. చంద్రబాబుకు డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ అండగా నిలిచారని, ప్రధాని మోదీ వెన్నుదన్నుగా ఉన్నారని తెలిపారు.

పెనుకొండ అభివృద్ధిపై మంత్రి మాట:

మంత్రి సవిత గత 22 నెలల కాలంలో పెనుకొండ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులను వివరించారు.

- పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.72 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం.
- తాగునీటి సరఫరా రూ.32 కోట్లతో ఓవర్ హెడ్ ట్యాంకుల నిర్మాణం.
- విద్యా రంగానికి రూ.8.40 కోట్లు కేటాయింపు. రొద్దంలో రూ.18 కోట్లతో ఎంజేపీ గురుకుల పాఠశాల నిర్మాణం.

వసతి గృహాలు... పరిగిలో బీసీ హాస్టల్, సోమందేపల్లిలో బాలికల హాస్టల్ నిర్మాణం.

పెనుకొండ పట్టణంలో త్వరలోనే రూ.120 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని, ప్రజలు తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా పార్టీ ఆవిర్భావం నుంచీ కష్టపడి పనిచేస్తున్న 150 మంది సీనియర్ నాయకులను, కార్యకర్తలను మంత్రి సవిత ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆత్మకూరు గడ్డ... టీడీపీకి శాశ్వత అడ్డా

**దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి**



ఆత్మకూరు (చైతన్యరథం): నెల్లూరు జిల్లా ఆత్మకూరు లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సారథ్యంలో అట్టహాసం గా జరిగాయి. పట్టణంలో గతంలో ఎన్నడూ లేని విధంగా పసుపు పండుగ వాతావరణం నెలకొంది. టీడీపీ వ్యవస్థాపకులు నందమూరి తారకరామారావు (ఎన్టీఆర్) విగ్రహ ఏర్పాటుకు మంత్రి ఆనం భూమి పూజ, శంకుస్థాపన చేశారు. అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహ ఏర్పాటుకు కూడా త్వరలోనే భూమి పూజ చేస్తామని ప్రకటించారు. ప్రమాదవశాత్తు మరణించిన నలుగురు పార్టీ కార్యకర్తల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున మంజూరైన ఇన్సూరెన్స్ పత్రాలను మంత్రి అందజేశారు. నారా లోకేష్ నాయకత్వంలో కార్యకర్తల సంక్షేమానికి పార్టీ అగ్రతాంబూలం ఇస్తుందన్నారు. ఆత్మకూరు బైపాస్ రోడ్డును నాలుగు వరుసల రహదారిగా అభివృద్ధి చేస్తున్నామని, ఇక్కడే రెండెకరాల స్థలంలో త్వరలోనే పార్టీ కార్యాలయ నిర్మాణానికి భూమి పూజ చేస్తామని వెల్లడించారు.

"సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు" అనే నినాదంతో పేదల కోసం పుట్టిన పార్టీ టీడీపీ. క్రమశిక్షణ, నిబద్ధతకు మారుపేరు తెలుగుదేశం. ప్రతిపక్ష నేత జగన్ ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహిస్తుంటే, లోకేష్ అభివృద్ధి, విద్యా రంగాలపై దృష్టి సారించారని విమర్శించారు. ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా చంద్రబాబు పార్టీని ముందుకు నడిపిస్తున్నారని, ఆత్మకూరు గడ్డపై తెలుగుదేశం జెండా శాశ్వతంగా రెపరెపలాడుతుందని మంత్రి ఆనం ధీమా వ్యక్తం చేశారు. ఈ వేడుకను విజయవంతం చేసిన వేలాది మంది అభిమానులకు, కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలో టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు



విజయవాడ (చైతన్యరథం): టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలను విజయవాడ సెంట్రల్ నియోజకవర్గంలోని పైపుల రోడ్డులో నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్, సెంట్రల్ నియోజకవర్గ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఉమా మాట్లాడుతూ.. తెలుగువారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ఎన్టీఆర్ స్థాపించిన ఈ ఉద్యమం 44 ఏళ్లుగా అప్రతిహతంగా కొనసాగుతోందన్నారు. పేదల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా టీడీపీ నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు.

కార్యకర్తలే పార్టీ ప్రాణం: పార్టీ బలోపేతంలో కార్యకర్తల పాత్ర అమోఘమని, వారి త్యాగాలు, కష్టపడే తత్వమే టీడీపీని ఈ స్థాయికి చేర్చాయని కొనియాడారు. పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, వారి సంక్షేమంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని భరోసా ఇచ్చారు. క్లస్టర్ ఇన్‌ఛార్జి దాసరి కనకారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ అబ్జర్వర్ దేవతోటి నాగరాజు, మాజీ కార్పొరేటర్ పిరియా జగదాంబ, 61వ డివిజన్ అధ్యక్షుడు ఆకుల సూర్యప్రకాష్, పైడి శ్రీను, పిరియా సోమేశ్వరరావు, స్థానిక నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలని అందరూ కలిసి సంకల్పించారు.

# పసుపు జెండా కార్యకర్తల గుండె బలం

***మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి - కొండపి నియోజకవర్గంలో టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు***



టంగుటూరు (చైతన్యరథం): కొండపి నియోజకవర్గ కేంద్రంతో పాటు టంగుటూరులోని బాపూజీ కాలనీ, కాకుటూరివారిపాలెంల్లో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు పండుగ వాతావరణంలో జరిగాయి. మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్,, మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య పాల్గొన్నారు. నేతలు తొలుత ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో మంత్రులు మాట్లాడుతూ దేశంలో ఎన్నో పార్టీలు పుట్టి కనుమరుగ య్యాయని, కానీ 44 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడుతోందంటే దానికి కారణం క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలేనని కొనియాడారు. కులమతాలకు అతీతంగా జరుపుకునే పసుపు పండుగ ఇదని వారు పేర్కొన్నారు. పేదలకు కూడు, గూడు, గుడ్డ అందించడంతో పాటు మహిళలకు ఆస్తిలో సమాన వాటా, స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్లు కల్పించిన ఘనత టీడీపీదేనని గుర్తు చేశారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, యువనేత నారా లోకేష్ కార్యకర్తలకు అండగా ఉంటూ పార్టీని బలోపేతం చేస్తున్నారని తెలిపారు.

**కొండపి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి:**

రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ఆపలేదని మంత్రులు స్పష్టం చేశారు. కొండపి నియోజకవర్గంలో గడిచిన 20 నెలల కాలంలో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను వెల్లడించారు. రూ.42 కోట్లతో ఆర్అండ్‌బీ రోడ్లు, రూ. 60 కోట్లతో పంచాయతీరాజ్ రోడ్ల నిర్మాణం. పాలేరు నదిపై రూ.163 కోట్లతో సంగమేశ్వర ప్రాజెక్టు నిర్మాణానికి నిధులు మంజూరు. రూ.10 కోట్లతో హిందూ దేవాలయాల అభివృద్ధి. ప్రజలకు మంచి చేస్తున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి ప్రజలందరూ అండగా నిలవాలని మంత్రి వీరాంజనేయస్వామి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగుజాతి ఉన్నంత వరకు ఎన్టీఆర్ పేరు శాశ్వతం

**విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి**



అద్దంకి (చైతన్యరథం): ప్రకాశం జిల్లా అద్దంకి నియోజకవర్గం కాపురపల్లిలో టీడీపీ 44వ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన కార్యకర్తలనుద్దేశించి ప్రసంగిస్తూ పార్టీ ప్రస్థానాన్ని, ఎన్టీఆర్ ఆశయాలను కొనియాడారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చిన ఏకైక పార్టీ టీడీపీ అని, ఇది ప్రపంచ రాజకీయాల్లోనే ఒక రికార్డు అన్నారు. రాజకీయాల్లోకి సినీ నటుడు వస్తే ఏం చేస్తారని విమర్శించిన వారికి ఎన్టీఆర్ తన పాలనతో సమాధానం చెప్పారన్నారు. పేదలకు పక్కా ఇళ్లు, మహిళలకు ఆస్తిలో సమాన హక్కు, వెనుకబడిన వర్గాల కోసం గురుకుల పాఠశాలల స్థాపన వంటి విప్లవాత్మక నిర్ణయాలు ఎన్టీఆర్ తీసుకున్నారని కొనియాడారు. అణగారిన వర్గాలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించి, వారిని రాజకీయంగా ఎదిగేలా చేసిన ఘనత ఎన్టీఆర్‌దేనని స్పష్టం చేశారు. సినిమా అయినా, రాజకీయం అయినా ఆయనకు ఆయనే సాటి అని పేర్కొన్నారు. 44 ఏళ్ల ప్రస్థానంలో ఎన్నో ఆటుపోట్లు ఎదురయ్యాయని, చంద్రబాబునాయుడిని అక్రమంగా అరెస్టు చేసి కార్యకర్తల మనోధైర్యాన్ని దెబ్బతీయాలని చూశారన్నారు. అయితే కార్యకర్తలు రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి పార్టీని మళ్లీ అధికారంలోకి తెచ్చారన్నారు.

ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి భరోసా ఇచ్చారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత నాయకులపై ఉందన్నారు. గత ముఖ్యమంత్రి జగన్ అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. "మాట తప్పను- మడమ తిప్పను" అని చెప్పి, అధికారంలోకి వచ్చాక ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని విమర్శించారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# తెలుగు జాతికి గర్వకారణం టీడీపీ

**మంత్రి అనగాని సత్యప్రసాద్**



రేపల్లె (చైతన్యరథం): తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తం చేసేందుకు నాడు ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ... నేడు చంద్రబాబునాయుడి సారథ్యంలో తెలుగువారిని నంబర్ వన్‌గా నిలబెడుతోందని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. రేపల్లెలోని ఎంసీపీ ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సభలో ఎంపీ కృష్ణ ప్రసాద్, మాజీ ఎంపీ మోపిదేవి వెంకట రమణారావులతో కలిసి ఆయన పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఆశయాలు-చంద్రబాబు సంస్కరణలు: నాడు ఎన్టీఆర్ మహిళలకు సమాన హక్కులు కల్పిస్తే నేడు చంద్రబాబు వారిని ఆర్థికంగా సాధికారులను చేస్తున్నారని మంత్రి కొనియాడారు. 2004 నాటికే చంద్రబాబు చేసిన అభివృద్ధి వల్లే హైదరాబాద్ అంతర్జాతీయ నగరంగా మారిందని గుర్తు చేశారు.

2019లో అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధిపై గొడ్డలివేటు వేశారని మండిపడ్డారు. ఆయన చేసిన అరాచకాల వల్ల రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిందని విమర్శించారు.

2024లో ప్రజలు తమ ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడానికి కూటమికి భారీ మెజార్టీ ఇచ్చారని... ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం నెరవేరుస్తోందని చెప్పారు.

పెట్టుబడులు - ఉద్యోగ ఉపాధి: రాష్ట్రానికి ఇప్పటికే 20లక్షల కోట్ల రూపాయల పెట్టుబడి ప్రతిపాదనలు వచ్చాయని మంత్రి వెల్లడించారు. ఇప్పటికే 6.30 లక్షల మందికి ఉపాధి కల్పించామని, త్వరలోనే 20 లక్షల మందికి ఉపాధి కల్పించాలనే లక్ష్యాన్ని చేరుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యకర్తలకు భరోసా: కార్యకర్తల సంక్షేమం కోసం లోకేష్ నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రపంచంలోనే కార్యకర్తలను ఇంతలా ఆదుకునే పార్టీ మరొకటి లేదని అన్నారు. "రెవెన్యూ మంత్రి సత్యప్రసాద్ అనడం కంటే, రేపల్లె సత్యప్రసాద్ అని పిలిపించుకోవడమే నాకు అత్యంత ఆనందాన్ని ఇస్తుంది" అని మంత్రి భావోద్వేగంతో మాట్లాడారు.

రాబోయే కాలంలో ఏ ఎన్నికలు వచ్చినా రేపల్లె గడ్డపై పసుపు జెండా రెపరెపలాడాలని, నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ ముఖ్య నేతలు, భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం -అట్టహాసంగా సాగింది. ఉత్సాహంగా సాగింది. పార్టీ జాతీయాధ్యక్షుడి మార్గదర్శక సందేశంతో -లోతుగా, భావగర్భితంగానూ సాగింది. ఏటా సాగే సాధారణ వేడుకలానే పైకి కనిపించినా.. భవిష్యత్ ఆర్థిక, సామాజిక, రాజకీయ యవనికపై మహిళను -అగ్రస్థానంలో చూడాలన్న ఆకాంక్ష బలంగా వినిపించింది. దేశంలో ఏ రాజకీయ పార్టీలోనూ కనిపించని -మహిళను ఇంటి ఆడబిడ్డగా గౌరవించే గొప్ప సంస్కారం వెల్లివిరిసింది. నాయకుడి విధానాన్నే -నడుస్తున్నవాళ్లూ అనుసరిస్తారు. ఇది నానుడి. 'మహిళను గౌరవించడమే మన తెలుగు సంస్కారం' అన్న పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ ఎన్టీఆర్ అనుసరణకు మించి.. అధినాయకుడి మాటలో, మనోవాంఛలో తెలుగు మహిళకు పట్టుబట్ట కట్టారన్న భావన కలిగింది.



1982 మార్చి 29న అన్న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగు దేశం 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో సభా నిర్వహకురాలి బాధ్యతలు ఎమ్మెల్సీ కావలి గ్రీష్మకు అప్పగించారు. పార్టీ ఆవిర్భావ వేడుకల మహత్కార్యాన్ని యుక్తవయసులోవున్న, ఇప్పుడిప్పుడే రాజకీయాల్లో ఎదుగుతున్న మహిళ చేతిలో పెట్టడం -మహిళల సమర్థ నిర్వహణా బాధ్యతలపట్ల అధినాయకుడు చంద్రబాబుకున్న అత్యంత విశ్వాసం. యువత రాజకీయాల్లోకి అడుగుపెట్టాలని పదేపదే పిలుపునిస్తున్న పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రోత్సాహం. పార్టీ ప్రతిజ్ఞ నుంచి ముగింపు వరకూ -పాలనా దక్షతతో బాధ్యతలు నిర్వర్తించిన గ్రీష్మ.. అధినాయకుడి నమ్మకాన్ని నిలబెట్టుకున్నారు.

# ఉజ్వల భవిష్యత్‌కు.. నాయిక!

## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవంలో చంద్రబాబు మార్గదర్శకం

టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం -అవ్యక్త భావోద్వేగ క్షణం. స్పష్టమైన రాజకీయ సంకేతం. ముఖ్యమంత్రి చంద్రబాబు భావోద్వేగ ఉపన్యాసంలో -'ఉజ్వల భవిష్యత్‌కు నాయిక ఆధారం' అన్న పరిస్థితినుంచి 'ఉజ్వల భవిష్యత్‌లో నాయిక నాయకత్వం' అన్న పిలుపు బలంగా వినిపించింది. -మహిళల భవిష్యత్‌కు ఇదో కొత్త దశ!

"మహిళలు లబ్ధిదారులు కాదు... నాయకత్వానికి అర్హులు". "రాబోయే రోజుల్లో 33శాతం మహిళా రిజర్వేషన్లు వాస్తవమవుతాయి". "ఎవరు కృషిచేస్తే వారే లీడర్లు". -ఇది అధినాయకుడి నోటివెంట వచ్చిన నినాదాలు కాదు. మహిళల సామర్థ్యంపై విజనరీ చంద్రబాబు మనసునుంచి వెలువడిన చైతన్య దీపికలు. రాష్ట్రంలో సగభాగమైన మహిళను నిజమైన నేతలుగా తీర్చిదిద్దాలనే సంకల్పం -చంద్రబాబు ప్రతి మాటలో.. పిలుపులో బలంగా వినిపించింది. రాష్ట్ర మహిళను చంద్రబాబు నాయుడు ఓటరుగానో, సంక్షేమ లబ్ధిదారుగానో చూడటం లేదని అవగతమైంది. రేపటి రాజకీయాలకు 'ఆమె' ప్రతిరూపం, 'ఆమే' నాయిక.. అన్న విషయాన్ని సుస్పష్టంగా ప్రకటించినట్టు అనిపించింది. వేదికపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు మాట్లాడిన ప్రతిమాటలో ఒక నమ్మకముంది... నిబద్ధత ఉంది... ముఖ్యంగా మహిళలపై అవ్యాజమైన ఆప్యాయత ఉంది. తోబుట్టువుకిచ్చే గౌరవం స్పష్టమైంది. మహిళను "లబ్ధిదారు"గా మాత్రమే చూస్తున్న వర్తమాన రాజకీయాల్లో... చంద్రబాబు వారిని 'నిర్ణయాత్మక నాయిక'గా చూస్తున్నారు. ఆయన మాటల్లోనే ధ్వనించింది అదే. ఆయన విధానాల్లో ప్రతిఫలిస్తున్నదీ అదే. ఇది మాటల్లో ముగిసే దృక్పథం కాదు... మార్పును ఆవిష్కరించే విజన్!

### నమ్మకంగా 'నాయిక'కు ఆహ్వానం

"మహిళ ఒకడుగు ముందుకేస్తే.. సమాజం రెండడుగులు ముందుకెళ్తుంద"నే భావన చంద్రబాబు తన ప్రతి చర్యతో నిరూపిస్తున్నారు. ఆయన చూపుతున్న దారి.. లబ్ధిదారుకిచ్చే అవకాశం కాదు... నాయికను తీర్చిదిద్దే సంకేతం. ఇది కేవలం రాజకీయాల్లో పాల్గొనమనే పిలుపు కాదు. బాధ్యతలు తీసుకోమనే పిలుపు. గ్రామంనుంచి రాష్ట్రంవరకు, నిర్ణయాల కేంద్రంలో మహిళలుండాలన్న చంద్రబాబు ఆకాంక్ష.. ఆవిర్భావ దినోత్సవ ఉపన్యాసంలో అక్షరమక్షరం ద్యోతకమైంది.

చంద్రబాబు నాయుడు మహిళల కోసం అమలు చేస్తున్న పథకాల వెనుక లోతైన ఆలోచన దాగివుంది. అది -"ఆధారపడే స్థితినుంచి ఆధారంగా నిలిచే స్థితికి తీసుకెళ్లడం". ఇళ్లపట్టాలు మహిళల పేరుమీద ఇవ్వడం అంటే కేవలం పత్రం చేతిలో పెట్టడం కాదు, కుటుంబంలో ఆమె గౌరవాన్ని నిలబెట్టడం. ఉచిత బస్సు ప్రయాణమంటే.. ఓటు బ్యాంకు రాజకీయం కాదు, దానివెనుక ఆమె స్వేచ్ఛకు సరైన నిర్వచనమిచ్చే నిగూఢ అర్థందాగివుంది. సున్నా వడ్డీరుణాలంటే కేవలం ఆర్థిక సాయం కాదు... ఆమె కలలకు రెక్కలు తొడిగే నమ్మకం. ఇలా -చంద్రబాబు ప్రవేశపెట్టే ప్రతి పథకం వెనుక.. అందుకోసం తీసుకునే ప్రతి నిర్ణయం వెనుక -'నాయిక' బాగు.. 'నాయకత్వ' సాగు స్పష్టంగా కనిపిస్తోంది.



చంద్రబాబు నాయుడు మహిళల కోసం అమలు చేస్తున్న పథకాల వెనుక లోతైన ఆలోచన దాగివుంది. అది -"ఆధారపడే స్థితినుంచి ఆధారంగా నిలిచే స్థితికి తీసుకెళ్లడం". ఇళ్లపట్టాలు మహిళల పేరుమీద ఇవ్వడం అంటే కేవలం పత్రం చేతిలో పెట్టడం కాదు, కుటుంబంలో ఆమె గౌరవాన్ని నిలబెట్టడం. ఉచిత బస్సు ప్రయాణమంటే.. ఓటు బ్యాంకు రాజకీయం కాదు, దానివెనుక ఆమె స్వేచ్ఛకు సరైన నిర్వచనమిచ్చే నిగూఢ అర్థందాగివుంది.



### ఆత్మ విశ్వాసానికి నిలువుటద్దం.. స్వయం సంఘం

డ్వాక్రా మహిళలు ఈ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ఎంతటి బలమైన శక్తిగా మారారో ప్రత్యేకంగా చెప్పాల్సింది లేదు. ఒకప్పుడు చిన్ని పొదుపు ఖాతాలతో మొదలైన ప్రయాణం... ఈరోజు ప్రపంచాన్ని చుట్టివచ్చే నాయకత్వ స్థాయికి ఎదిగింది. కోట్ల రూపాయలమేర వ్యాపారాలు చేయగలిగే ఆర్థిక శక్తిగా అవతరిస్తోంది. చిన్నదైనా.. పెద్దదైనా.. పాతదైనా కొత్తదైనా.. ఏ స్వయం సంఘంలోని మహిళకైనా ఒకటే నిబ్బరం -"నేనుచేయగలను". ఆ నమ్మకాన్ని గుండెల్లో నింపి..నాయికగా తీర్చిదిద్దింది చంద్రబాబు! ఆ విశ్వాసాన్ని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చంద్రబాబు తీసుకుంటున్న నిర్ణయాలు... మహిళను కేవలం కుటుంబ పరిమితుల్లోనే కాకుండా -సమాజ నిర్మాణంలో కీలక భాగస్వాములుగా నిలబెడుతున్నాయి.

### స్వావలంబననుంచి సామాజిక గౌరవానికి..

చంద్రబాబు చూపుతున్న మార్గం ఒకే కోణంలో కాదు... సమగ్రంగా ఉంది. మహిళ -ఆర్థికంగా బలంగా ఉండాలి. సామాజికంగా గౌరవం పొందాలి. రాజకీయంగా నిర్ణయాల్లో భాగస్వామ్యం కావాలి. ఈ మూడు లక్ష్యాల అనుసంధాన స్వరూపమే -అధినాయకుడి విజన్!

మహిళలు వ్యాపారాల్లో ముందుకు రావాలని, కొత్త ఆలోచనలతో సమాజాన్ని మార్చాలని చంద్రబాబు పదేపదే చెప్పడ వెనుక అంతరార్థం ఇదే. అదే -ఉపాధి కోసం ఎదురుచూసే దశను దాటించి.. అవకాశాలను సృష్టించే దిశగా తీసుకెళ్తోంది. చంద్రబాబు మాటలు కేవలం నాయకుడి ప్రసంగంలా అనిపించదు. అదొక మార్గదర్శకుడి హితవులా అనిపిస్తుంది. మహిళలపై ఆయన చూపుతున్న గౌరవం... వారిపై పెంచుకుంటున్న విశ్వాసం... వారికిస్తున్న ప్రాధాన్యం -ఇవన్నీ వృథాపోయేవి కావని విజనరీకి తెలుసు. ఏదొక రోజు -మహిళా శక్తి కొత్త చరిత్రను రాస్తుందనీ తెలుసు. మహిళ ఎదిగితే రాష్ట్రం నిలబడుతుంది. ఇది చంద్రబాబు ప్రగాఢ విశ్వాసం.

భవిష్యత్.. మహిళల చేతుల్లోనే

వర్తమాన రాజకీయాల్లో ఒక మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. మహిళలను ఓటర్లుగా మాత్రమే చూసే దశనుంచి... వారిని నేతలుగా అంగీకరించే దశకు చేరిన మార్పు. ఆ మార్పునకు రూపకల్పన -చంద్రబాబుది. ఆయన చూపిస్తున్న దారి... మహిళలకు అవకాశాలివ్వడం కాదు... నడిపించే స్థాయికి మహిళను తీసుకెళ్లడం. చివరిగా -చంద్రబాబు మాటల్లో వినిపించిన నిఖార్సయిన నిజం -ఇది మహిళల కాలం. నాయకత్వం వైపు వారి ప్రయాణం. ఆ ప్రయాణానికి -కర్త, కర్మ, క్రియ నాయికే!

-శాంతి జలసూత్రం,
అనలిస్ట్, టీడీపీ నాలెడ్జ్ సెంటర్

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

## పార్టీ జెండాను ఆవిష్కరించిన విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు



విజయనగరం (చైతన్యరథం): టీడీపీ పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో భాగంగా విజయనగరం పార్లమెంట్ సభ్యుడు కలిశెట్టి అప్పలనాయుడు స్వగ్రామం పురంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. సైకిల్ తొక్కుతూ భారీ సంఖ్యలో టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా బయలుదేరి భద్రమహంకాళి అమ్మవారి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం సముద్ర తీరప్రాంతంలోని మత్స్యకార గ్రామం జీరుపాలెం సభా వేదికకు చేరుకున్నారు. ఎంపీ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలుతో ఘన నివాళలు అర్పించారు. నారా చంద్రబాబు నాయుడు టీడీపీ ప్రస్థానం, ప్రస్తుత పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని డిజిటల్ స్క్రీన్ ద్వారా పార్టీ కుటుంబ సభ్యులుకి చూపించారు. అనంతరం ఎంపీ ఆధ్వర్యంలో టీడీపీ ప్రతిజ్ఞ చేశారు. నియోజకవర్గంలో సీనియర్ నాయకులు కష్టపడిన కార్యకర్తలను సన్మానించారు. నందమూరి తారక రామారావు గారు స్థాపించిన ఈ పార్టీ, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన గొప్ప రాజకీయ శక్తి. ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తూ, రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిందన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా, పార్టీ ఎన్నో సవాళ్లను ఎదుర్కొని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుందన్నారు. నాల్గవసారి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయకత్వంలో అభివృద్ధి, సాంకేతికత, పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇచ్చి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడం జరిగిందన్నారు.



# విజయనగరంలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

## పార్టీ సీనియర్లను సన్మానించిన ఎమ్మెల్యే అదితి గజపతిరాజు

విజయనగరం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈరోజు విజయనగరం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరైన పార్లమెంట్ పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ కిమిడి నాగార్జున, స్థానిక శాసనసభ్యురాలు పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు ముందుగా పార్టీ జెండా ఆవిష్కరించారు, అనంతరం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించారు. పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ అభివృద్ధికి కోసం కృషి చేస్తూ పార్టీకి సేవలు అందిస్తున్న సీనియర్ కార్యకర్తలను రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు సన్మానించడం జరిగింది. అదేవిధంగా ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మి గజపతి రాజు సన్మాన గ్రహీతలతో పాటు వారి నివాసంలో కలిసి భోజనం చేశారు. ఇజ్జిరోతు రమణ, కర్రోతు ఈశ్వర్ ప్రసాద్, కంది పైడిరాజు, బేపల పోలిపల్లి, సుంకరి పైడితల్లి (పడాలపేట) కెల్ల రాజినాయుడు (గుంకలాం) సన్మానాలందుకున్న వారిలో ఉన్నారు.

# అట్టహాసంగా టీడీపీ వ్యవస్థాపక దినోత్సవం



విశాఖపట్టణం (చైతన్యరథం): ఉషోదయ కూడలి సమీపంలో ఆదర్శనగర్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి టీడీపీ పార్టీ జిల్లా అధ్యక్షుడు సి హెచ్ పట్టాభిరామ్, వెలగపూడి రామకృష్ణ బాబు కుమారుడు వెలగపూడి ప్రతాప్ రుద్రతో కలిసి వీఎమ్మార్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్ టీడీపీ పార్టీ జెండా ఎగురవేశారు. అనంతరం ఎన్టిఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెక్కంటి సత్తిబాబు, గేదెల నాగరాజు, కాళ్ళ శంకర్, రవి, వర, గోపమ్మ, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు. ఎంవీపీ కాలనీ టిటిడి కూడలి లో టీడీపీ పార్టీ చిహ్నం వద్ద పార్టీ జెండా ఎగురవేశారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి లొడగల కృష్ణ, పోతన్న రెడ్డి, గోపి, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. టీడీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన టీడీపీ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం వేడుకల్లో ప్రణవ్ గోపాల్ పాల్గొన్నారు.

### వసతి గృహ విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ

టీడీపీ పార్టీ వ్యవస్థాపక దినోత్సవం పురస్కరించుకొని ప్రణవ్ గోపాల్ ఆధ్వర్యంలో వసతి గృహ విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఆదివారం ఉదయం ఎంవీపీ కాలనీ సెక్టార్ 4 లోని సాంఘీక సంక్షేమ శాఖకు చెందిన బాలుర వసతి గృహంలో జరిగిన కార్యక్రమంలో ప్రణవ్ గోపాల్, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు కుమారుడు వెలగపూడి ప్రతాప్ రుద్ర పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ టీడీపీ వ్యవస్థాపక దినోత్సవం సంక్షేమ వసతి గృహంలో విద్యార్థుల మధ్య నిర్వహించటం ఆనందంగా ఉందన్నారు. తెలుగు ప్రజల ఆత్మ గౌరవ ప్రతీకగా టీడీపీ పార్టీ ఆవిర్భవించిందని పేర్కొన్నారు. అన్న నందమూరి తారక రామారావు ఆనాడే సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వటంలో పాటు ప్రతీ ఒక్కరికీ కూడు గూడు గుడ్డ ఉండాలి అనే నినాదంతో పార్టీ నీ బడుగు, బలహీన వర్గాలకు చేరువ చేశారని తెలిపారు. అన్న నందమూరి తారక రామారావు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. విద్యార్థుల పుస్తకాలు, పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెక్కంటి సత్తిబాబు గేదెల నాగరాజు, ఎ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# పోరంకిలో అట్టహాసంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

## పార్టీ సీనియర్లకు పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ సన్మానం

పెనమలూరు (చైతన్యరథం): సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ స్థాపన ప్రజల సంక్షేమం రాష్ట్ర అభివృద్ధి కొరకేనని పెనమలూరు నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీ బోడే ప్రసాద్ పేర్కొన్నారు. పోరంకి ప్రధాన కూడలిలో తెదేపా శ్రేణుల సమక్షంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి ఘజమాల వేసి నివాళులర్పించారు. 44 వ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పోరంకి నియోజకవర్గ కార్యాలయంలో 29 మార్చి 1982 నుండి పార్టీలో ఉంటూ,పార్టీ పటిష్టతకు కష్టపడిన సీనియర్ నేతలను సన్మానించారు. కార్యకర్తల త్యాగాల ఫలితమే స్వర్గీయ నందమూరి తారక రామారావు ఆశయాల సాధనకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కృషి చేయగలుగుతున్నామన్నారు. 2019-24 రాష్ట్రంలో పరిపాలకుల బాధ్యతారాహిత్యం వలన రాష్ట్ర ఆర్థికపరిస్థితి పూర్తిగా దెబ్బతినడంతో పాటు, ప్రజలకు జీవనోపాధి లేక కుటుంబాల పోషణ కష్టమైన పరిస్థితి నుండి 2024 కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నేతృత్వంలో ఆర్థిక పరిస్థితి మెరుగు పరుస్తూ, ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి అందిస్తూ, అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం నిర్మాణం, గూగుల్ డేటా సెంటర్ వంటి సాంకేతిక పరిజ్ఞానం, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో లక్షలాది ఉద్యోగాల కల్పన, భవిష్యత్తు నాయకుడు నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యా ఐటీ శాఖల్లో యువత భవిష్యత్తు కోసం పునాదుల నిర్మాణం చేసుకుంటూ విజన్ 2047 దిశగా పనిచేస్తున్నామని వెల్లడించారు. పెనమలూరు నియోజకవర్గంలో కార్యకర్తలు, నాయకులు, ప్రజలతో కలిసి నన్ను రెండు సార్లు ఎమ్మెల్యేగా పని చేసే అవకాశం నాలాంటి సామాన్య తెలుగుదేశం పార్టీ కార్యకర్తకు కల్పించారు అంటే ఇంతకన్నా ఇంకేం కావాలని సంతృప్తి వ్యక్తం చేశారు.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక టీడీపీ



కాకినాడ (చైతన్యరథం): స్వర్గీయ నందమూరి తారక రామారావు 1982లో "తెలుగువారి ఆత్మగౌరవం" లక్ష్యంగా స్థాపించిన తెలుగుదేశం పార్టీ భారత రాజకీయాలకు కొత్త దిశను చూపిందని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు పేర్కొన్నారు. "రాజకీయం అంటే సేవ" అనే భావజాలంతో సామాన్య ప్రజలకు దగ్గరైన టీడీపీ కేవలం 9 నెలల్లోనే అధికారంలోకి వచ్చి చరిత్ర సృష్టించిందన్నారు. ఆదివారం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జిల్లా పరిషత్ సెంటర్‌లోని ఎన్టీఆర్ విగ్రహానికి జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్‌తో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అక్కడి నుంచి పార్టీ కార్యాలయం వరకు నడుచుకుంటూ వెళ్లి, కార్యాలయంలో ఎన్టీఆర్ విగ్రహానికి మరోసారి నివాళులు అర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు.



# స్మశానాల అభివృద్ధికి మంత్రి నిమ్మల శ్రమదానం

## కార్మికులతో కలిసి కంకర, ఇసుక, సిమెంటును గమేళాలతో మోత



పాలకొల్లు (చైతన్యరథం): పాలకొల్లు నియోజకవర్గంలో స్మశాన వాటికల అభివృద్ధికి మంత్రి నిమ్మల రామానాయుడు స్వయంగా శ్రమదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పాలకొల్లులో 27 వ వార్డులో క్రిస్టియన్ స్మశాన వాటికలో నిర్వహిస్తున్న అభివృద్ధి పనుల్లో మంత్రి పాల్గొని కార్మికులతో కలిసి కంకర, ఇసుక, సిమెంటును గమేళాలతో మోసి స్లాబ్ నిర్మాణ పనులు చేశారు. ప్రతి ఆదివారం నియోజకవర్గంలోని వివిధ స్మశానాల్లో శ్రమదానం కార్యక్రమాలు చేపడుతున్న మంత్రి, వాటి అభివృద్ధికి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. పాలకొల్లు నియోజకవర్గంలోని అన్ని స్మశాన వాటికలను సుందరవన పార్కులుగా తీర్చిదిద్దాలన్నదే తన లక్ష్యమని తెలిపారు."ప్రతి మనిషికి పుట్టుక ఎంత ముఖ్యమో, చనిపోయిన తర్వాత ఆఖరి మజిలీ అయిన స్మశాన వాటిక కూడా అంతే ముఖ్యం" అని మంత్రి పేర్కొన్నారు. స్మశానాల అభివృద్ధిలో ప్రజలందరూ స్వచ్ఛందంగా శ్రమదానంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా స్మశాన వాటిక పనుల పురోగతిపై అధికారులకు, సంబంధిత ఏజెన్సీలకు మంత్రి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, నాయకులు జగ్రత్ రాంబాబు మల్లుల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మకూరులో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం

## పార్టీ జెండా ఆవిష్కరించిన శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా వెంగళరెడ్డి

శ్రీశైలం (చైతన్యరథం): శ్రీశైలం నియోజకవర్గ కేంద్రం ఆత్మకూరులో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవంలో శ్రీశైలం ఎమ్మెల్యే శ్రీ బుడ్డా రాజశేఖర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌడ్ సెంటర్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళి అర్పించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సభ స్థలిలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు, మాజీ మంత్రి బుడ్డా వెంగళ రెడ్డి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి గారు పాల్గొని శ్రేణులతో ప్రతిజ్ఞ చేయించి ప్రసంగించారు. అనంతరం సీనియర్ కార్యకర్తలను, క్రియాశీల కార్యకర్తలను, నాయకులను ఘనంగా సన్మానించి వారితో కలిసి సహపంక్తి భోజనం చేశారు.




సీఎం చంద్రబాబు నివాసం వద్ద 1982 నుండి పార్టీకి చేసిన సేవలు గాను కైకలూరు నియోజకవర్గం సీనియర్ నాయకురాలు పోలవరపు లక్ష్మీ రాణికి తెలుగుదేశం పార్టీ 44 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సత్కారం జరిగింది.

# తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక టీడీపీ

## 44వ ఆవిర్భావ వేడకల్లో ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



ప్రత్తిపాడు (చైతన్యరథం): తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీక, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా పుట్టిన తెలుగువారి పార్టీ తెలుగుదేశం పార్టీ అని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ పేర్కొన్నారు. యుగపురుషుడు అన్న నందమూరి తారకరామారావు పార్టీ స్థాపించి 44 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రౌతులపూడి మండలం ములగపూడి గ్రామంలో పార్టీ జెండా ఆవిష్కరించారు. ఈ గ్రామం లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి ముందుగా జ్యోతి ప్రజ్వాలన అనంతరం అన్న ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి, ఆయన తెలుగువారికి ముఖ్యంగా బడుగు, బలహీన వర్గాలకు చేసిన సేవలను స్మరించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఅన్న నందమూరి తారక రామారావు గారు పేదవానికి అన్నం, గూడు, వస్త్రం అందాలనే నినాదంతో తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని, రైతన్నకి అండగా నాగలి పేదవారికి పక్కాగా ఇల్లుని, శుభాలకి ప్రతీకగా పసుపు రంగుని వీటన్నిటిని మిళితం చేసి తెలుగు దేశం పార్టీ జెండాని రూపొందించారన్నారు. పార్టీ పెట్టిన తొమ్మిది నెలల్లోనే అధికారంలోకి వచ్చి దేశంలోనే చరిత్ర సృష్టించిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని, అన్నారు 44 వ సంవత్సరాలుగా పార్టీకి వెన్నుదన్నుగా ఉంటూన్న చంద్రబాబు నాయుడు ఏపీ ముఖ్యమంత్రివర్యులు ఎన్ని కష్ట నష్టాలు వచ్చినా జండా వదలకుండా పోరాటాలు చేసిన కార్యకర్తలకు 44వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని అలాగే ప్రత్తిపాడు నియోజకవర్గ కార్యకర్తలకు నాయకులకు అక్క చెల్లెమ్మలకు ఆవిర్భావ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే గారితో పాటు మండల అధ్యక్షులు, స్థానిక నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాజోలులో ఘనంగా టీడీపీ ఆవిర్భావ దినోత్సవం



రాజోలు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రాజోలులో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. రాజోలు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి గొల్లపల్లి అమూల్య ఆధ్వర్యంలో రాజోలులో టిడిపి వ్యవస్థాపకులు స్వర్గీయ ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పొదలాడ జీవిస్ గార్డెన్స్ లో నియోజకవర్గ టీడీపీ సమావేశం నిర్వహించారు. టిడిపి ఆవిర్భావం నుండి పార్టీకి సేవలందించిన రాజోలు మాజీ ఎమ్మెల్యే, శాసనసభ మాజీ డిప్యూటీ స్పీకర్ ఏవి సూర్యనారాయణ రాజుతో పాటు 120 మంది సీనియర్ టిడిపి నాయకులు, కార్యకర్తలను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు. టిడిపి 44వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని 44 కిలోల కేక్ ను కట్ చేశారు. పేదల సంక్షేమం కోసం, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నాడు ఎన్టీఆర్, నేడు చంద్రబాబు సారథ్యంలో తెలుగుదేశం చేస్తున్న కృషిని పలువురు వక్తలు కొనియాడారు. యువనేత లోకేష్ సారథ్యంలో టిడిపి భవిష్యత్ ఉజ్వలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భూపతిరాజు సాయిబాబా రాజు, రాష్ట్ర రోడ్ డెవలప్మెంట్ బోర్డు డైరెక్టర్ ముదునూరి చినబాబు, రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ బందెల పద్మ, గోదావరి డెల్టా ప్రాజెక్ట్ చైర్మన్ గుబ్బల శ్రీనివాస్, నియోజకవర్గ టిడిపి పరిశీలకులు చిటికెన రామ్మోహన్, టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు, తెలుగుమహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగెన భూదేవి, టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గెడ్డం సింహా, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, మండల టిడిపి అధ్యక్షులు అనుచూరి సునీతా పురుషోత్తం (రాజోలు), అడబాల సాయిబాబా (మలికిపురం), తాడి సత్యనారాయణ (సఖినేటిపల్లి), జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు లంకే శ్రీనివాస్, ఏఎంసి మాజీ చైర్మన్లు చెల్లింగి సత్యనారాయణ, కాండ్రేగుల సత్యనారాయణ, టిడిపి నాయకులు కసుకుర్తి త్రినాథస్వామి, చాగంటి స్వామి, ముప్పర్తి నాని, గోనిపాటి రాజు, పామర్తి రమణ, అడబాల సంజయ్, జగడం సత్యనారాయణ, పొలమూరి శ్యాంబాబు, మట్టపర్తి లక్ష్మి, మోకా పార్వతి, కోటిపల్లి రత్నమాల, ఆరుమిల్లి భాను, రావి మురళి, బోళ్ళ రాజేష్, కట్టా వెంకట్రాజు తదితరులు పాల్గొన్నారు.

# 50వ రోజుకు చేరిన ఎమ్మెల్యే వంద రోజుల వంద గ్రామాల యాత్ర

పెదకూరపాడు (చైతన్యరథం): నియోజకవర్గ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ చేపట్టిన ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు కార్యక్రమం విజయవంతంగా 50వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అమరావతి మండలం మునగోడు గ్రామంలో కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమయ్యారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజల నుండి నేరుగా అర్జీలను స్వీకరించి వారి సమస్యలను సమగ్రంగా తెలుసుకుని వెంటనే పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో, బాధ్యతాయుతంగా పని చేయాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను నేరుగా వినడం, పరిష్కారానికి కట్టుబడి ఉండడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని ఎమ్మెల్యే తెలిపారు. ఇప్పటి వరకు 50 రోజుల పాటు నిరంతరాయంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించామని, కూటమి ప్రభుత్వ పాలన పట్ల ప్రజల విశ్వాసం మరింత పెరిగిందని అన్నారు.ప్రతి గ్రామంలో ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కట్టుబడి ముందుకు సాగుతున్నామని, ఈ కార్యక్రమం ద్వారా ప్రజలతో మరింత దగ్గరయ్యామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఇదే ఉత్సాహంతో మిగిలిన 50 రోజుల కార్యక్రమాన్ని కూడా పూర్తి చేసి, ప్రతి గ్రామానికి చేరుకుని ప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తామని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తెలిపారు.



# టీడీపీ ఆవిర్భావంతో రాజకీయాల్లో పెనుమార్పులు

## మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు



చిలకూరిపేట (చైతన్యరథం): తెలుగుదేశం ఆవిర్భావమే రాజకీయాల్లో పెనుమార్పులు, విప్లవాత్మక సంస్కరణకు బీజం వేసిందని, తన మాటే శాసనంగా స్వర్గీయ ఎన్టీఆర్ తెలుగుప్రజల హృదయాల్లో పార్టీకి శాశ్వత స్థానం కల్పించారని, ప్రజాసంక్షేమం..అభివృద్ధే ప్రమాణాలుగా చంద్రబాబు పార్టీని నడిపిస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. తొలుత స్థానిక ఎన్ఆర్ టీ కూడలిలో ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ప్రత్తిపాటి, పార్టీశ్రేణులతో ర్యాలీగా బయలుదేరి పార్టీ కార్యాలయానికి వెళ్లి, టీడీపీ శ్రేణులతో సమావేశమయ్యారు. వివిధ విభాగాల్లో ఉత్తమ సేవలందించిన పలువురు నాయకులు, కార్యకర్తలను సన్మానించిన అనంతరం ప్రత్తిపాటి వారితో కలిసి భోజనం చేశారు. టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి నిర్వహించిన వర్చువల్ సమావేశంలో పాల్గొన్న అనంతరం, ప్రత్తిపాటి పార్టీ శ్రేణులను ఉద్దేశించి ప్రసంగించారు. పార్టీని, శ్రేణుల్ని కంటికి రెప్పలా కాపాడే నాయకుడు చంద్రబాబు.. మార్చి 29 1982న పురుడు పోసుకున్న తెలుగుదేశం నాటి నుంచి నేటి వరకు ఎన్నోఆటుపోట్లు, సంక్షోభాలు, గెలుపోటములను తట్టుకొని ప్రజాక్షేత్రంలో అజేయంగా నిలిచిందని ప్రత్తిపాటి చెప్పారు. లోకేశ్ సమర్థ నాయకత్వంలో పార్టీ భవిష్యత్ లో జాతీయస్థాయిలో తిరుగులేని శక్తిగా ఎదుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ కరిముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, రాష్ట్ర డైరెక్టర్ కందుల రమణ, రాష్ట్ర నాయకులు ఇనగంటి జగదీష్, జిల్లా నాయకులు బత్తినేని శ్రీనివాసరావు, అమరా రమాదేవి, క్లస్టర్ ఇంచార్జీలు మద్దిబోయిన శివ, ముల్లా కరీముల్లా, కొత్త కోటేశ్వరరావు, షేక్ మస్తాన్ వలి, గంజి శ్రీనివాసరావు, టీడీపీ నాయకులు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# టీడీపీతో తెలుగువారి చరిత్రను సుసంపన్నం చేసిన మహనీయుడు ఎన్టీఆర్

గన్నవరం ( చైతన్యరథం): 44 ఏళ్ళ క్రితం తెలుగుదేశం పార్టీ స్థాపించి ప్రజా జీవితంలోకి అడుగుపెట్టి తెలుగు ప్రజల చరిత్రను సుసంపన్నం చేసిన మహనీయుడు, వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ అని నాగార్జునసాగర్ ఎడమకాలువ ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్, టీడీపీ సీనియర్ నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు అన్నారు. కృష్ణాజిల్లా బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో గ్రామ తెలుగుదేశం పార్టీ కమిటీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈరోజు ఉదయం గ్రామ కూడలిలోని ఎన్.టి.ఆర్. విగ్రహానికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ వేడుకలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లగాని వీరాంజనేయులు తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించారు. చంద్రబాబును స్ఫూర్తిగా తీసుకుని గన్నవరం నియోజకర్గంలో ప్రభుత్వ విప్, శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు సూపర్ సిక్స్ పథకాలను ప్రకటించి అందులో భాగంగా మల్లవల్లి పారిశ్రామికవాడలో ఇప్పటికే అశోక్ లైలాండ్ ను తీసుకువచ్చి అభివృద్ధికి బాటలు వేయటం అభినందనీయమన్నారు. అనంతరం గ్రామ టీడీపీ కార్యకర్తలుచే టీడీపీ రాష్ట్రనేత ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు "తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవ ప్రతిజ్ఞ" చేయించారు.

# గుంటూరు పశ్చిమలో ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

## తెలుగుదేశం పార్టీ జెండాను ఆవిష్కరించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (చైతన్యరథం): పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తెలుగు దేశం పార్టీ ఆవిర్భావ వేడుకలు ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ నేతలు, కార్యకర్తల సమక్షంలో ఎమ్మెల్యే పార్టీ జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు.కార్యక్రమం ప్రారంభంలో పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ప్రతిపక్ష సమయంలో పార్టీకి విశేష సేవలందించిన నేతలను సత్కరించి వారి కృషిని అభినందించారు.అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ మార్చి 29 తెలుగువారి ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన చారిత్రాత్మక రోజు అని, తెలుగుదేశం పార్టీ స్థాపించి 44 సంవత్సరాలు పూర్తి చేసుకుని 45వ వసంతంలోకి అడుగుపెడుతోందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు."సమాజమే దేవాలయం -- ప్రజలే దేవుళ్లు" అనే మహోన్నత సిద్ధాంతంతో నందమూరి తారక రామారావు పార్టీని స్థాపించారని, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి, మహిళా సాధికారత కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే కొనియాడారు. రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన నారా చంద్రబాబు నాయుడు, పార్టీని మరింత బలోపేతం చేస్తూ ముందుకు తీసుకెళ్తున్న నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ కార్యకర్తల అంకితభావం వల్లే టీడీపీ అజరామరంగా కొనసాగుతోందని, ప్రజా సేవే పార్టీ లక్ష్యమని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి కార్యకర్త గుండె చప్పుడుగా పని చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి కొనియాడారు.



గుంటూరు నుండి మంగళగిరి టీడీపీ ప్రధాన కార్యాలయానికి బయలుదేరిన పార్టీ కార్యకర్తలు నాయకులు

# 44 ఏళ్ల విజయ ప్రస్థానం ...తెలుగుదేశం ప్రభంజనం!

## ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ

గుంటూరు (చైతన్యరథం): జిల్లా టీడీపీ కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకల్లో ఏపీటీఎస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులు అర్పించారు. పార్టీ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1982 మార్చి 29న నందమూరి తారక రామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ తెలుగు జాతి ఆత్మగౌరవం, పేదల సంక్షేమం, బడుగు బలహీన వర్గాలకు రాజకీయ అధికారమే లక్ష్యంగా ప్రారంభమైందని తెలిపారు. ప్రస్తుతం సీఎం నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్ రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు పార్టీ కృషి చేస్తున్నదని చెప్పారు. 44 ఏళ్ల పార్టీ ప్రయాణం ప్రజల విశ్వాసానికి నిదర్శనమని, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. "కార్యకర్త అధినేత" భావాన్ని నిజం చేసిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు.

# పార్టీ పురోభివృద్ధికి పాటుపడాలి



విజయవాడ (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ మరింత పురోభవృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని , పార్టీ నియమ నిబంధనలకు కట్టుబడి నడుచుకోవాలని పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆదేశించింది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గం టీడీపీ శ్రేణులతో గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో జూమ్ మీటింగ్ ఆదివారం జరిగింది. ఈ జూమ్ మీటింగ్లో రాష్ట్రస్థాయి పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి, టిడిపి కూటమి ప్రభుత్వ పథకాలలో ఏ విధంగా ప్రజల్లోకి తీసుకువెళ్లాలనే దానిపై దిశా నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎమ్ ఎస్ బేగ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతాఉల్లా, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ సుకాసి కిరణ్ కుమార్, టిడిపి జిల్లా అధికార ప్రతినిధి రేగళ్ల లక్ష్మణరావు, గొల్లపూడి మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ పాల మాధవ, దుర్గగుడి దేవస్థానం పాలకమండలి సభ్యురాలు సుకాసి సరిత, నియోజకవర్గం లోని వివిధ డివిజన్ల అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీను, కుంచెం దుర్గారావు, జహీద్, కొండ, శివశర్మ, క్లస్టర్ ఇన్చార్జిలు కరీముల్లా, గణేష్, హనుమంతరావు, నియోజకవర్గ మైనార్టీ సెల్ నాయకులు ఆన్సర్, అలీ, తెలుగు యువత నాయకులు ఆర్ మాధవ, భవాని, మహిళా విభాగం అధ్యక్షురాలు నసీమా, నాయకులు భార్గవి, మల్లేశ్వరి, దుర్గ, ఐటీడీపీ నాయకులు చైతన్య, దుర్గ, ప్రియా తదితరులు పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని పశ్చిమ నియోజకవర్గంలో పార్టీ స్థాపించిన నాటి నుంచి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ, కష్ట సుఖాలలోను పార్టీకి అండగా ఉన్న నాయకులను ఎంపీ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎమ్ ఎస్ బేగ్, పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా , మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ పాల మాధవ తదితరులు శివశర్మ, కరీముల్లా కు జరిగిన ఘన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు.



# పేదల పాలిట పెన్నిధి సీఎం చంద్రబాబు

## పురపాలక మంత్రి డాక్టర్ నారాయణ



నెల్లూరు (చైతన్యరథం): అనారోగ్యంతో బాధపడుతూ ఆరోగ్యశ్రీ వర్తించని పేదల పాలిట ముఖ్యమంత్రి సహాయనిధి వరప్రదాయినిగా మారిందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు. సీఎంఆర్ఎఫ్ కి దరఖాస్తు చేసుకొన్న ప్రతీ ఒక్కరికీ మంజూరు చేస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. నెల్లూరు నగరంలోని గోమతి నగర్ క్యాంపు కార్యాలయం లో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఆదివారం జరిగింది. 59 మంది లబ్ధిదారులకు 39,87,541 విలువైన చెక్కులను మంత్రి నారాయణ పంపిణీ చేసారు. చెక్కులు అందుకొన్న వారిలో మాజీమంత్రి అనీల్ కుమార్ యాదవ్ వద్ద 17 ఏళ్లుగా పనిచేస్తున్న వాచ్‌మేన్ శ్రీనివాసులు కూడా ఉండటం మంత్రి మంచి తనానికి నిదర్శనమని టీడీపీ నేతలు ప్రశంసించారు. సిటీ నియోజకవర్గంలో ఇరవై నెలల్లో 384 మంది పేదలకు ఆర్థిక వెసులుబాటు కల్పించి 3,72,81,092 (మూడు కోట్ల డెబ్బై రెండు లక్షల ఎనభై ఒక్క వేల తొంభై రెండు రూపాయలు) నిధులను మంజూరు చేయించి కష్టకాలంలో కొండంత అండగా నిలిచిన మంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ సుజాతా అశోక్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ, టీడీపీ జిల్లా ఉపాధ్యక్షురాలు విజేతా రెడ్డి, నగరపార్టీ అధ్యక్షుడు మామిడాల మధు, డివిజన్ క్లస్టర్ ఇంచార్జిలు, ప్రెసిడెంట్‌లు పాల్గొన్నారు.


# చారిత్రక అవసరంగా టీడీపీ ఆవిర్భావం

## తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే కందుల



మార్కాపురం (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు మార్కాపురం నియోజకవర్గ అంతట ఘనంగా జరిగాయి. మార్కాపురం శాసనసభ్యుడు కందుల నారాయణ రెడ్డి మార్కాపురం పట్టణంలోని దోర్నాల బస్టాండ్ సెంటర్లో ఉన్న పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయుడు బజార్‌లో ఏర్పాటుచేసిన మార్కాపురం నియోజకవర్గంలోని సీనియర్ నాయకులకు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పుట్టుకే ఒక చరిత్ర అని పేద బడుగు బలహీన వర్గాల కోసం కారణజన్ముడు స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు 44 సంవత్సరాల క్రితం తెలుగుదేశం పార్టీని ఎంతో ముందు చూపుతో స్థాపించారన్నారు. పార్టీ స్థాపించిన తొమ్మిది నెలల కాలంలోని అధికారంలోకి తెలుగుదేశం పార్టీని తీసుకువచ్చిన ఘనత డాక్టర్ నందమూరి తారక రామారావుదని కొనియాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీని బలోపేతం చేసి తెలుగుదేశం పార్టీని బడుగు బలహీన వర్గాల అన్ని వర్గాల పార్టీగా తీర్చిదిద్దారని ప్రశంసించారు. రాష్ట్రంలో సంక్షేమం , అభివృద్ధి జోడు గుర్రాలతో రాష్ట్రాన్ని ప్రగతిపథంలో సీఎం నారా చంద్రబాబునాయుడు నడిపిస్తున్నారని అన్నారు. వెనుకబడిన మార్కాపురం జిల్లాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలుగుదేశం పార్టీ యువనేత మంత్రి నారా లోకేష్ సహకారంతో భవిష్యత్తులో అభివృద్ధి పథంలో నడుపుతామని అన్నారు. అనంతరం నియోజకవర్గంలోని సీనియర్ నాయకులను సన్మానించారు. అంతకుముందు ఖమ్మం బస్టాండ్ సెంటర్లో తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా మార్కాపురం జనరల్ హాస్పిటల్ లో రోగులకు తెలుగుదేశం పార్టీ నాయకులు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశారు.

# సీనియర్ కార్యకర్తలే టీడీపీ బలం, బలగం



బాపట్ల (చైతన్యరథం): తెలుగువారి ఆత్మగౌరవ ప్రతీక, స్వర్గీయ నందమూరి తారకరామారావు 1982 మార్చి 29న స్థాపించిన తెలుగుదేశం పార్టీ నేటితో 44 వసంతాలు పూర్తి చేసుకుని 45వ ఏట అడుగుపెడుతున్న సందర్భంగా బాపట్ల నియోజకవర్గంలో ఉత్సవాలు అంబరాన్నంటాయి. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజుఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలుగుదేశం పార్టీ కార్యాలయ ప్రాంగణంలో ఉన్న తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కార్యకర్తల జైత్రయాత్ర మధ్య పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. 1982లో పార్టీ స్థాపించిన నాటి నుండి నేటి వరకు, అనేక ఒడిదుడుకులు ఎదురైనా, పార్టీ అధికారం ఉన్నా లేకపోయినా పసుపు జెండానే ఊపిరిగా బతుకుతున్న సీనియర్ కార్యకర్తలను ఎమ్మెల్యే నరేంద్ర వర్మ శాలువాలు కప్పి, పూలమాలలతో ఘనంగా సన్మానించారు.



ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం పచ్చవలో స్వర్గీయ ఎన్టీఆర్, దామచర్ల ఆంజనేయులు, తాటికొండ రాంభొట్లు తండ్రి తాటికొండ రమణయ్య విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, బీసీ జనార్ధనరెడ్డి , ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధన్ రావు, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఇంటూరి నాగేశ్వరరావు, మ్యారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య

# ఘనంగా టీడీపీ ఆవిర్భావ వేడుకలు

## పార్టీ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ

నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని 47వ డివిజన్ పరిధిలోని జండా వీధి వాటర్ ట్యాంక్ సెంటర్ వద్ద తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. 47వ డివిజన్ కార్పొరేటర్ పోట్లూరి రామకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆయన పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు చేసిన "జై తెలుగుదేశం, జై చంద్రబాబు, జై లోకేష్ బాబు, జై నారాయణ" నినాదాలతో ఆ ప్రాంతమంతా మారుమోగింది. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ చంగయ్య, యూనిట్ ఇంచార్జ్ రెహమాన్, కోటపాటి రాజా, వేలూరు రాజా, అద్దంకి చంద్ర, పార్లమెంటరీ మీడియా కోఆర్డినేటర్ గోవిందరాజులు, టీడీపీ సీనియర్ నాయకులు మహంకాళి వెంకటరమణ, అల్లంపాటి వెంకటరమణ, సందూరు రాజా, వెంకటేశ్వర్లు (శెట్టి), జి. కళ్యాణ్, జి. ప్రసాద్, ఐ-టీడీపీ ఆర్గనైజింగ్ సెక్రటరీ మహంకాళి సురేంద్ర, ఐ-టీడీపీ జనరల్ సెక్రెటరీ విజయ్, సెక్రటరీ దువ్వూరు నరేంద్ర, చెన్నూరు గిరిధర్, మైనార్టీ సెల్ జనరల్ సెక్రెటరీ ఉమ్మెనహి బేగం, పార్లమెంట్ అంగన్వాడి ఆర్గనైజింగ్ సెక్రెటరీ జాకీర, ఆర్గనైజింగ్ సెక్రటరీ సుమలత, ట్రెజరర్ బల్లోలు చంద్ర, తెలుగు యువత ప్రెసిడెంట్ కిరణ్, బీఎల్‌సీ (దీూజ) సభ్యులు ఆర్కాట్ శీను, పిల్ల ప్రసాద్, వెంకటేశ్వర్లు, మేడా శీను, జహూర్ అహ్మద్, రామిశెట్టి గిరిబాబు, తాళ్లపాక చంద్ర,మణి ఆచారి,సుభాని, సలీం, సమీద్, భరత్, శ్రీకాంత్ రెడ్డి, అంబుర్ కృష్ణ, గుమ్మడిపూడి కృష్ణ, ప్రభాకర్,సరుడు శ్రీనివాస్,వా.మహేష్ .కోఆర్డినేటర్స్ అంజాద్,మౌనిక లతో పాటు పెద్ద సంఖ్యలో పార్టీ కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.



# ఏపీ సమగ్రాభివృద్ధి, పేదల అభ్యున్నతే టీడీపీ లక్ష్యం

రెడ్డిగూడెం (చైతన్యరథం): అన్న ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ దార్శనికులు సీఎం చంద్రబాబు అనుభవంతో, యువనేత, మంత్రి నారా లోకేష్ నిబద్ధతతో ఏపీ సమగ్రాభివృద్ధితో పాటు పేదల అభ్యున్నతే ప్రధాన లక్ష్యంగా తిరుగులేని శక్తిగా అవతరించిందని, తెలుగు ప్రజలకు అండగా పసుపు జెండా నిలిచిందని, తరాలు మారినా టీడీపీ ఆశయాలు మారలేదని, మనమంతా ఐకమత్యంగా ముందుకు సాగటమే 44 వసంతాల తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మనమంతా అన్న ఎన్టీఆర్ కి ఇచ్చే ఘన నివాళి అని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. రెడ్డిగూడెం మండలంలోని ముచ్చినపల్లి గ్రామంలో అన్న ఎన్టీఆర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం ముచ్చినపల్లిలోనే నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. పార్టీ శ్రేణులతో ప్రతిజ్ఞ చేశారు. పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటుకు సహకరించిన స్థల, విగ్రహ దాతలను, టీడీపీ సీనియర్ నాయకులను, మై టీడీపీ యాప్ లో అత్యుత్తమ ర్యాంక్ సాధించిన వారిని, పార్టీలో చురుగ్గా వ్యవహరిస్తున్న కార్యకర్తలను ఘనంగా సత్కరించారు.



# ఇది పెద్దాయన ఎన్టీఆర్ వేసిన పునాది

## సైనికుల్లాంటి కార్యకర్తల వారధి టీడీపీ : పార్టీ ఆవిర్భావ వేడుకల్లో రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత



తెలుగుదేశం పార్టీ అన్నది పెద్దాయన ఎన్టీఆర్ వేసిన పునాది అని.. ఇది ఎప్పటికీ శాశ్వతంగా ఉంటుందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా ఎన్టీఆర్, పరిటాల రవీంద్ర చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆ తర్వాత పార్టీ జెండా ఎగురవేశారు. 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 44 కేజీల కేక్ ను కట్ చేసి.. పార్టీ శ్రేణులకు ఎమ్మెల్యే సునీత శుభాకాంక్షలు తెలియజేశారు. 1983 నుంచి తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న సీనియర్ నాయకులకు, అలాగే ప్రస్తుతం కీలకంగా ఉన్న పార్టీ నాయకులు 40మందికి రాప్తాడు సమావేశంలో ఘనంగా సన్మానం చేశారు. తక్కిన 5మండలాలు మరియు నియోజకవర్గంలో ఉన్న గ్రామాలలో మొత్తం 5వందల మంది వరకు నాయకులకు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఆ తర్వాత పార్టీ కోసం తమవంతుగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించి 44ఏళ్లైనా ఇంత బలంగా ఉందంటే.. దానికి కారణం ఎన్టీఆర్ వేసిన పునాది వలనేనన్నారు. ప్రజలందరికీ మూడు పూటలా భోజనం ఉండాలన్న ఉద్దేశంతో రెండు రూపాయల కిలో బియ్యాన్ని ప్రవేశపెట్టారన్నారు. పింఛన్ పథకాన్ని కూడా మొదట తీసుకొచ్చింది ఎన్టీఆర్ అన్నారు. ఎంతో మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ నాయకులకు రాజకీయ ప్రాధాన్యం కల్పించారన్నారు. ఎంపీలుగా ఎమ్మెల్యేలుగా చట్టసభలకు పంపించారన్నారు. ఆరోజు పెనుకొండకు చెందిన రామచంద్రారెడ్డికి 18 శాఖలతో మంత్రిగా ఇచ్చిన నాయకుడు ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. పరిటాల రవీంద్రను రాజకీయాల్లోకి తీసుకువచ్చింది కూడా ఎన్టీఆర్ అని తెలిపారు. ఆరోజు పరిటాల రవి నిలబడ్డా.. ఈరోజు నేను నిలబడ్డా అది ఒక తెలుగుదేశం పార్టీ వలనేనన్నారు. ఎన్టీఆర్ తర్వాత పార్టీని తన భుజస్కందాల మీద వేసుకొని ఎత్తిన జెండా కింద పెట్టకుండా మోసిన నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంతో దుర్మార్గంగా రాష్ట్రాన్ని విభజిస్తే.. ఆ కష్టాలన్నీ ముఖ్యమంత్రి చంద్రబాబు భరించారన్నారు. రాష్ట్రం విడిపోయి కష్టాల్లో ఉన్నప్పుడు ఒకవైపు కూర్చోవడానికి కుర్చీలు లేని సమయం నుంచి రాష్ట్రాన్ని ముందుకు నడిపించారన్నారు. అర్థాంతరంగా అధికారంలోకి వచ్చిన సైకో జగన్ రెడ్డి మూడు రాజధానులు అంటూ రాష్ట్రాన్ని చిన్నాభిన్నం చేశారన్నారు. అసెంబ్లీలో ఆరోజు ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రి నారా లోకేష్ ను అవమానించిన తీరు నేటికీ మరువలేమన్నారు.



## ఎమ్మెల్యే జేసీ అస్మిత్‌రెడ్డి ఆధ్వర్యంలో

# ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు

తాడిపత్రి (చైతన్యరథం): తాడిపత్రిలో తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో జరిగాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి పార్టీ జెండాను ఎగురవేసి, కేక్ కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం భారీ ర్యాలీగా వెళ్లి, ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ వేడుకల్లో భాగంగా పార్టీలో విశిష్ట సేవలు అందించిన సీనియర్ నాయకులు చింబిలి రమణ, మొలకతాళ్ల రామకృష్ణ రెడ్డి, జనార్దన్ నాయుడు, సుబ్రమణ్యం, తిమ్మాపురం నారాయణ రెడ్డిని ఎమ్మెల్యే శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జేసీ అస్మిత్ రెడ్డి మాట్లాడుతూ, పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు మరింత ఉత్సాహంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. జేసీ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ఎన్ని కష్టాలు వచ్చినా తమ వెంట నడిచిన కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని చెప్పి భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీలో ప్రభాకర్ రెడ్డి స్వయంగా జీపు నడుపుతూ ర్యాలీని ముందుండి నడిపించి కార్యకర్తల్లో జోష్ నింపారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల డైరెక్టర్లు, నామినేటెడ్ చైర్మన్లు, మాజీ మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, పెద్ద ఎత్తున పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని విజయవంతం చేశారు.

# గుంతకల్లులో ఘనంగా టీడీపీ వేడుకలు

గుంతకల్లు (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు గుమ్మనూరు జయరాం, ఆయన సోదరుడు శ్రీ గుమ్మనూరు నారాయణస్వామి ఆధ్వర్యంలో గుంతకల్ పట్టణంలో ముందుగా ఎన్టీ రామారావు విగ్రహానికి పూలమాలలేసి ఘన నివాళు లర్పించి తెలుగుదేశం పార్టీ జెండాను ఎగరేయడం వేశారు. అనంతరం ఎన్టీఆర్ సర్కిల్ నుండి పాత గుంతకల్లు శివాలయం వరకు భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించి స్థానిక రాజేంద్రప్రసాద్ హై స్కూల్ దగ్గర ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ జెండా ఆవిష్కరణ జరిగింది. ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మాట్లాడుతూ ఈరోజు రాష్ట్ర చరిత్రలో నిలిచిపోయే రోజుగా అభివర్ణించారు. సరిగ్గా 44 సంవత్సరాల క్రితం స్వర్గీయ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించారు. ఈ సందర్భంగా ఆ మహానుభావుడు కూడు గూడు గుడ్డ అనే నినాదంతో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఎంతో కృషి చేశారు. దాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కొనసాగిస్తూ కంటికి రెప్పలాకు పార్టీని కాపాడుకుని వస్తున్నారని అన్నారు. తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు కూడా కార్యకర్తలే అధినేతలని వారికి కచ్చితంగా గౌరవం ఇచ్చి తీరుతామని రాబోయే స్థానిక సంస్థలలో కూడా తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేసి నారా చంద్రబాబుకు కానుకగా ఇస్తామని ఎమ్మెల్యే జయరాం తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# అన్న ఎన్టీఆర్ ఆశయాల బాట సీఎం చంద్రబాబుతో బడుగులకు బాసట

## టీడీపీ ఆవిర్భావ వేడుకల్లో ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు



కళ్యాణదుర్గం (చైతన్యరథం): బడుగు బలహీన వర్గాలకు మంచి చేయాలనే తపనతో ఎన్టీఆర్ తెలుగుదేశం పార్టీని స్థాపించారని ఎమ్మెల్యే అమిలినేని పేర్కొన్నారు. ఎంతో మంది నాయకులను తయారు చేసిన పార్టీ బడుగు బలహీన వర్గాలకు అభివృద్ధి, సంక్షేమాలను అందిస్తోందన్నారు. తెలుగు రాష్ట్రాలలో తెలుగుదేశం పార్టీకి ఎన్టీఆర్ బలమైన పునాదులు వేశారన్నారు. పట్టణంలో ఘనంగా తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ వేడుకలు జరిగాయి. మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరికి ఎమ్మెల్యే, టీడీపీ నాయకులు సంతాపం తెలిపారు. పార్టీ సీనియర్ నాయకులకు ఘన సన్మానం చేశారు. టీడీపీ అంటేనే నాడు అన్న ఎన్టీఆర్ బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం స్థాపించగా నేడు అదే పంథాను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధాని మోడీ సహకారంతో సంక్షేమం, అభివృద్ధిని ముందుకు కొనసాగిస్తున్నారని అన్నారు..ఆర్డీటీ సంస్థ డైరెక్టర్ మాంచో ఫెర్రర్ నిన్నటి రోజున ఫోన్ చేసి రెన్యూవల్ కోసం కృషి చేసినందుకు చాలా సంతోషించారని, మన గురించి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ దగ్గర చాలా గొప్పగా చెప్పడం ప్రతి గ్రామంలో కూడా ప్రజలు స్వచ్ఛందంగా సంబరాలు చేసుకుంటున్నారని చెప్పడం నిజంగా చాలా సంతోషకరమైన విషమన్నారు.



తెలుగుదేశం పార్టీ 44వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాయదుర్గం పట్టణంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు ఎన్టీఆర్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు.అక్కడి నుండి మద్దానేశ్వర కళ్యాణ మండపం వరకు పార్టీ శ్రేణులతో కలిసి ఉత్సాహంగా బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీకి భారీగా పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. తరువాత సీనియర్ నాయకులు, కార్యకర్తలను ఘనంగా సత్కరించారు.



# మడకశిరలో ఘనంగా 44వ టీడీపీ ఆవిర్భావ వేడుకలు

## పార్టీజెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు



మడకశిర(చైతన్యరథం): శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీసత్యసాయిజిల్లా టీడీపీ అధ్యక్షులు రాజు క్యాంపు కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసిన ఘనంగా 44వ టీడీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఈరోజు ఘనంగా జరిగాయి. ఎమ్మెస్ రాజు టీడీపీ జెండాను ఆవిష్కరించారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు మరియు తిప్పేస్వామి కేక్ కట్ చేసి పార్టీ నాయకులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం కోసం తెలుగువారిని గర్వంగా తలఎత్తుకుని జీవించేలా చేయడం కోసం విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు, స్వర్గీయ నందమూరి తారకరామారావుగారు 1982 మార్చి 29న మధ్యాహ్నం 2:30గంటలకు తెలుగుదేశంపార్టీని ప్రారంభించారు. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావానికి ముందు రాజకీయాలు అంటే కేవలం ఒక వర్గానికి మాత్రమే చెందినది అని అనుకునే పరిస్థితి....కానీ, తెలుగుదేశంపార్టీ ఏర్పాటయిన తర్వాత రాజకీయం అనేది అన్ని వర్గాల సమాహారం అని అన్న ఎన్టీఆర్ నిరూపించారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీని కార్యకర్తలే అధినేతలను చేసి మరింతగా ఖండాంతరాలకు విస్తరించారన్నారు.

**దోహా (ఖతార్):** తెలుగు జాతి ఆత్మగౌరవ ప్రతీక, విశ్వ విఖ్యాత నటసార్వభౌమ నందమూరి తారకరామారావు స్థాపించిన తెలుగుదేశం పార్టీ 44వ వసంతంలోకి అడుగుపెట్టింది. ఈ శుభ సందర్భంగా ఖతార్ రాజధాని దోహాలో ఎన్ఆర్ఐ టీడీపీ విభాగం ఆధ్వర్యంలో వేడుకలు అంబరాన్నంటాయి. పార్టీ క్రమశిక్షణ, సేవా దృక్పథం ఉట్టిపడేలా నిర్వహించిన కార్యక్రమాలు ప్రవాస ఆంధ్రులను విశేషంగా ఆకట్టుకున్నాయి.



# ఎన్టీఆర్ ఆశయాలే ఊపిరిగా...

## ఖతార్ రాజధాని దోహాలో మిన్నంటిన టీడీపీ 44 వసంతాల సంబరాలు

## ఎన్ఆర్ఐ టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహణ

**రక్తదానంతో సేవా స్ఫూర్తి**

ఎన్ఆర్ఐ టీడీపీ ఖతార్ అధ్యక్షుడు గొట్టిపాటి రమణయ్య నేతృత్వంలో వేడుకలు జరిగాయి. సమాజం పట్ల బాధ్యతను చాటుతూ ఆయన స్వయంగా రక్తదానం చేసి కార్యకర్తల్లో ఉత్సాహాన్ని నింపారు. కార్యవర్గ సభ్యుల సమన్వయంతో నిర్వహించిన శిబిరం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**ఆత్మీయ సమ్మేళనం - ఉత్సాహభరిత వేడుకలు**

సాయంత్రం జరిగిన 'గ్రాండ్ గెట్-టు-గెదర్' కార్యక్రమంలో తెలుగు యువత, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం పార్టీ పతాక వర్ణాలతో కూడిన కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.

**ప్రముఖుల ప్రసంగాలు:**

గొట్టిపాటి రమణయ్య: ఎన్టీఆర్ స్థాపించిన టీడీపీ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసింది. చంద్రబాబునాయుడు అభివృద్ధి విజన్, లోకేష్ యువ నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం అవుతోంది.

మల్లెరెడ్డి సత్యనారాయణ: ఎన్టీఆర్ సేవలను స్మరించారు. ఆయన చూపిన మార్గం మనకు ప్రేరణగా నిలుస్తుంది.

రజని: "ఎన్టీఆర్ వల్లే మనందరం రాజకీయాలు నేర్చుకున్నాము. మహిళలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించారు. చట్టసభల్లో మహిళల వాణి వినిపించేలా చేశారు. మహిళా శక్తి ప్రజా క్షేత్రంలో నిలిచేలా చేసిన మహోన్నత వ్యక్తి నందమూరి తారక రామారావు.

కళ్యాణ్: టీడీపీ ఆవిర్భావం నుంచి ఇప్పటి వరకు జరిగిన ముఖ్య ఘట్టాలను వివరించి ఎన్టీఆర్ గొప్పతనాన్ని ప్రశంసించారు. ఏకపాత్రాభినయంతో సభికులను రంజింపజేశారు.

కవీంద్ర: టీడీపీ 44 సంవత్సరాల ప్రస్థానాన్ని విశదీకరించి ఎన్టీఆర్ సేవలను కొనియాడారు. సమాజ సేవలో భాగంగా భవిష్యత్తులో మహానాడుకు అనుసంధానంగా రక్తదాన శిబిరాలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు.

ఆంజనేయులు: 'ద్రౌపది' ఏకపాత్రాభినయంతో ఆహుతులను మంత్రముగ్ధులను చేశారు.

రమేష్: ఎన్టీఆర్ మహోన్నత సేవలను ప్రస్తుతించారు. నారా చంద్రబాబునాయుడికి మద్దతుగా నిలిచి నారా లోకేష్ యువగళానికి పూర్తి సహకారం అందించి పార్టీని బలోపేతం చేద్దామన్నారు.

పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రతి ఒక్కరినీ ఎలమంచిలి శాంతయ్య అభినందిస్తూ వందన సమర్పణ చేశారు. రాబోయే ఐదేళ్లలో పార్టీని మరింత ఉన్నత స్థానంలో నిలపాలని పిలుపునిచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన సంప్రదాయ తెలుగు విందు, అన్నదానంతో వేడుకలు ముగిశాయి.

కార్యక్రమంలో సంతేయ, రమేష్, సత్యనారాయణ, కవీంద్ర, కళ్యాణ్, ఆంజనేయులు, నాయుడు, కిరణ్, హనుమంతు, విజయ్, శ్రీనివాస నాని, మూడు ఆంజనేయులు, దనడపాని రమేష్, వేణు, నరసింహం, కుమార్, అనిల్, గోపాల్, సాయి, అయ్యన్న తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. ఖతార్ ఎన్ఆర్ఐ టీడీపి కుటుంబం ఈ వేడుకల ద్వారా పార్టీ పట్ల తమకున్న అంకితభావాన్ని మరోసారి చాటిచెప్పింది.









# 'మిట్ యాప్' ఇన్వెంటర్ శిక్షణ

## ఏప్రిల్ 11 నుంచి చిన్నారులకు తరగతులు

**యూఎస్ఏ:** ఉత్తర అమెరికా తెలుగు సంఘం (TANA), సప్తోరా (Sapthora) సంయుక్తంగా 8 నుంచి 12 ఏళ్ల లోపు చిన్నారుల కోసం నాలుగు రోజుల పాటు మిట్ యాప్ ఇన్వెంటర్ (MIT App Inventor) వర్క్‌షాప్ నిర్వహిస్తున్నాయి. 'తానా' అధ్యక్షుడు డాక్టర్ నరేన్ కొడాలి, ఈవీపీ శ్రీనివాస్ లావు, ట్రెజరర్ రాజా కసుకుర్తి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం రూపుదిద్దుకుంది. ఎటువంటి కోడింగ్ అనుభవం లేని విద్యార్థులు కూడా సొంతంగా ఆండ్రాయిడ్ యాప్‌లను తయారు చేసేలా ఈ శిక్షణను రూపొందించారు.

**శిక్షణ వివరాలు, సమయం:**

ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులు ఆండ్రాయిడ్ యాప్ డెవలప్‌మెంట్ బేసిక్స్, లాజిక్, యానిమేషన్ వంటి కీలక అంశాలను నేర్చుకుంటారు.

తేదీలు: ఏప్రిల్ 11, 12, 18 , 19 (నాలుగు సెషన్లు).

సమయం: సాయంత్రం 3:30 PM (EST).

శిక్షకురాలు: శ్రద్ధా

ఫీజు: $40 (4 సెషన్లకు కలిపి).

**సమన్వయకర్తల కృషి:** ఈ కార్యక్రమం విజయవంతం కోసం యూత్ కో-ఆర్డినేటర్ శ్రీనివాసరావు చెరుకూరి, ఎడ్యుకేషన్ కో-ఆర్డినేటర్ వెంకటరావు అడుసుమిల్లి, న్యూజెర్సీ రీజినల్ కో-ఆర్డినేటర్ సుధీర్ నరేపలుపు ప్రత్యేక కృషి చేస్తున్నారు. శిక్షణ ముగిసే సమయానికి ప్రతి విద్యార్థి 3 నుంచి 4 ఆండ్రాయిడ్ యాప్‌లను స్వయంగా రూపొందించి లాంచ్ చేయగలరని వారు తెలిపారు.

**రిజిస్ట్రేషన్, సంప్రదింపులు:** ఆసక్తి కలిగిన వారు వెంటనే www.sapthora.com/tana వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకోవాలని (లేదా) +1 984 664 1419 నెంబరును సంప్రదించాలని 'తానా' ప్రతినిధులు కోరారు. చిన్నారులకు సాంకేతికతలో మెరుగైన భవిష్యత్తును అందించేందుకు ఇదొక గొప్ప అవకాశమని వారు పేర్కొన్నారు.

# మలేషియాలో వేడుకగా శ్రీరామనవమి

## శ్రీసీతారాముల కల్యాణాన్ని తిలకించి పులకించిన ప్రవాసాంధ్రులు



**కౌలాలంపూర్:** ఫెడరేషన్ ఆఫ్ ఎన్నారై కల్చరల్ అసోసియేషన్స్, మలేషియా (ఎఫ్ఎన్‌సీఏ-మలేషియా) ఆధ్వర్యంలో బ్రిక్ ఫీల్డ్స్‌లోని కృష్ణ ఆలయంలోని బ్రిందావన్ హాల్లో శ్రీసీతారామ కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. వందలాది మంది భక్తులు భక్తిపారవశ్యంలో మునిగి తేలారు.

ఆలయ ప్రాంగణం అద్భుతమైన అలంకరణతో చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. వేద, ఆగమ సంప్రదాయం ప్రకారం అనుభవజ్ఞులైన అర్చకుల మంత్రోచ్చారణల నడుమ సంప్రదాయ వివాహ క్రతువు నిర్వహించారు. మధ్యాహ్నం లగ్న సమయంలో సీతారాముల శిరస్సులపై అర్చకులు జీలకర్ర, బెల్లం ఉంచారు. ప్రధాన ఘట్టమైన మంగళసూత్ర ధారణ ఘట్టంలో అర్చకస్వాములు శ్రీరాముడు తరపున సీతాదేవికి తాళిబొట్టుతో కూడిన మంగళ సూత్రాన్ని అలంకరించారు. అనంతరం తలంబ్రాల వేడుక జరిగింది.

భారతదేశం నుంచి మలేషియాకు ప్రత్యేకంగా తీసుకువచ్చిన శ్రీరాముడు, సీతాదేవి, లక్ష్మణుడు, హనుమంతుడు విగ్రహాలకు ముందుగా పల్లకీ సేవ నిర్వహించి నాదస్వర వాద్యాలతో ప్రాణ ప్రతిష్ఠ జరిపారు. భక్తులు, ఇతర సంఘాల నాయకులు కల్యాణాన్ని కనులారా వీక్షించి తరించారు. రామనామ సంకీర్తనలు, కోలాటం, పిల్లల ఆటపాటలతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. కల్యాణం అనంతరం స్వామివారి ప్రసాద వితరణగా భోజన ఏర్పాట్లు చేశారు.

ఈ కార్యక్రమం విజయవంతం కావడంతో నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు. అధ్యక్షుడు బురెడ్డి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ మహోత్సవం మలేషియాలో ఉంటున్న తెలుగు ఎన్నారైలు అందరినీ ఏకతాటిపైకి తీసుకువచ్చిందని, భవిష్యత్తులో ప్రతి సంవత్సరం జరిగే సంప్రదాయంగా మారేందుకు మార్గం సుగమం చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమ విజయవంతానికి సహకరించిన కోర్ కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అర్చకస్వామి రాకేష్ శర్మని సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

కార్యక్రమంలో అధ్యక్షుడు బూరెడ్డి మోహన్‌రెడ్డి, సహాధ్యక్షుడు కృష్ణ ముత్తినేని, ఉపాధ్యక్షుడు రవివర్మ కనుమూరి, ప్రధాన కార్యదర్శి శివ సానిక, సంయుక్త కార్యదర్శి భాస్కర్‌రావు ఉప్పుగంటి, కోశాధికారి రాజశేఖర్‌రావు గునుగంటి, యువజన విభాగం అధ్యక్షుడు క్రాంతి కుమార్ గాజుల, సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు సాయి కృష్ణ జులూరి, మహిళా విభాగం అధ్యక్షురాలు శిరీష ఉప్పుగంటి, మహిళా ఉపాధ్యక్షురాలు దుర్గా ప్రవలిక రాణి కనుమూరి, కార్యనిర్వాహక సభ్యులు నాగరాజు కాలేరు, నాగార్జున దేవవరపు, ఫణీంద్ర కనుగంటి, సురేష్‌రెడ్డి మందడి, విజయ్ కుమార్ మాడిశెట్టి, మంగపతి, సతీష్‌రావు, సందీప్, రవితేజ శ్రీదాస్యాం, సూర్య కుమారి, రజిని పాల్గొని కల్యాణాన్ని ఎంతో వైభవోపేతంగా జరిపారు.





## మస్కట్‌లో టీడీపీ ఆవిర్భావ వేడుకలు

**మస్కట్:** ఎన్ఆర్ఐ-టీడీపీ (ఒమన్) మస్కట్‌లో ఆదివారం 44వ ఆవిర్భావ వేడుకలు నిర్వహించింది. కేడర్‌కు ఇచ్చే ప్రాధాన్యతను పార్టీ కార్యకర్తలు హైలైట్ చేశారు. ఈ సందర్భంగా వారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్‌లకు అభినందనలు తెలిపారు.



## మాల్టాలో పసుపు జెండా రెపరెపలు

**మాల్టా:** మాల్టాలో టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా జరిగింది. కార్యకర్తలు పసుపు జెండాలను రెపరెపలాడిస్తూ సందడి చేశారు. కార్యక్రమంలో లతా ముళ్లపూడి, రవి సత్యనారాయణరాజు సాగి, నరేష్ తలపనేని, అజార్, బ్రహ్మ చాగంటి, సుమంత్ పద్మాల, గౌరవ్ జోషి, సుధీర్ రెడ్డి, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# లాక్‌డౌన్ వదంతులకు చెక్

## ఇంధన సంక్షోభం లేదన్న కేంద్రం!

పశ్చిమాసియాలో యుద్ధ పరిస్థితుల నేపథ్యంలో భారతదేశంలో ఇంధన కొరత ఏర్పడుతుందని... త్వరలోనే దేశవ్యాప్తంగా మళ్లీ 'లాక్‌డౌన్' విధించబోతున్నారంటూ సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా స్పందించింది. ఇవన్నీ కేవలం నిరాధారమైన వదంతులు మాత్రమేనని, దేశంలో లాక్‌డౌన్ విధించే ఆలోచన, ప్రతిపాదన ఏదీ ప్రస్తుతానికి ప్రభుత్వ పరిశీలనలో లేనే లేదని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పూరి స్పష్టం చేశారు.

**వదంతులు నమ్మొద్దు...**

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఫేక్ న్యూస్‌ను ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మకూడదని మంత్రి విజ్ఞప్తి చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో ఇంధనం, విద్యుత్, ఇతర నిత్యావసర సరుకుల సరఫరాలో ఎలాంటి అంతరాయం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని ఆయన భరోసా ఇచ్చారు.

"దేశీయ అవసరాలకు సరిపడా చమురు, గ్యాస్ నిల్వలు మన వద్ద పుష్కలంగా ఉన్నాయి. అంతర్జాతీయ పరిణామాల కోసం ముందుస్తుగానే మేం సన్నద్ధమై ఉన్నాం. ప్రజలు ప్రశాంతంగా ఉండాలి. అనవసర భయాందోళనలు సృష్టించే ఫేక్ వార్తలను వ్యాప్తి చేస్తే కఠిన చర్యలు తప్పవు" అని ఆయన తేల్చి చెప్పారు.



**పరిస్థితిపై ఇంటర్-మినిస్టీరియల్ ప్యానెల్**

పశ్చిమాసియాలో రోజురోజుకూ మారుతున్న భౌగోళిక రాజకీయ పరిస్థితులు, అంతర్జాతీయ మార్కెట్లో చమురు సరఫరా గొలుసుపై పడుతున్న ప్రభావాన్ని ఎప్పటికప్పుడు సమీక్షించేందుకు కేంద్రం ఒక అత్యున్నత స్థాయి 'ఇంటర్ మినిస్టీరియల్ ప్యానెల్'ను ఏర్పాటు చేసింది. భద్రత, ఆర్థిక స్థిరత్వానికి కేంద్రం ఇస్తున్న ప్రాధాన్యతకు ఈ ప్యానెల్ కూర్పే నిదర్శనం. రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ నేతృత్వంలో ఈ ఉన్నత స్థాయి బృందం పనిచేస్తుంది.

ఇందులో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పెట్రోలియం మంత్రి హర్దీప్‌సింగ్ పూరి కీలక సభ్యులుగా ఉన్నారు. దేశంలో ఇంధన భద్రతకు ఢోకా లేకుండా ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషించడం, ద్రవ్యోల్బణం పెరగకుండా ఆర్థిక స్థిరత్వాన్ని కాపాడటం, దేశీయ ఇంధన సరఫరాను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం ఈ బృందం ప్రధాన లక్ష్యం.

**తీరానికి చేరిన 'జగ్ వసంత్'..**

ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాకు అత్యంత కీలకమైన మార్గమైన హార్ముజ్ జలసంధిలో యుద్ధ భయాలతో గత 23 రోజులుగా చిక్కుకుపోయిన భారీ ఎల్పీజీ ట్యాంకర్ 'జగ్ వసంత్' భారత తీరానికి ఎట్టకేలకు సురక్షితంగా చేరుకుంది. గుజరాత్‌లోని కాండ్లా పోర్టులో లంగరు వేసిన ఈ వాణిజ్య నౌక ద్వారా సుమారు 42వేల మెట్రిక్ టన్నుల వంటగ్యాస్ దేశంలోకి అందుబాటులోకి వచ్చింది.

ప్రస్తుత విపత్కర పరిస్థితుల్లో ఈ నౌక రాక దేశీయ ఎల్పీజీ అవసరాలను తీర్చడంలో, మార్కెట్లో గ్యాస్ కొరత రాకుండా చూడటంలో ఎంతో కీలకం కానుంది. దీనికితోడు మరో 45వేల మెట్రిక్ టన్నుల ఎల్పీజీ సామర్థ్యమున్న 'పైన్ గ్యాస్' అనే మరో భారీ ట్యాంకర్ కూడా అతి త్వరలో కర్ణాటకలోని మంగళూరు పోర్టుకు చేరుకోనుందని ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ పరిణామాలతో ఇంధన కొరతపై వస్తున్న వార్తలకు పూర్తిగా చెక్ పడినట్లయింది.

# అందరూ ఐక్యంగా ఉండండి

**'మన్ కీ బాత్'లో ప్రధాని మోదీ కీలక సందేశం**



ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా నెలకొన్న యుద్ధ వాతావరణం, ఆర్థిక సవాళ్లపై ప్రధాని నరేంద్ర మోదీ తన 132వ 'మన్ కీ బాత్' కార్యక్రమంలో లోతైన విశ్లేషణ చేశారు. దేశ ప్రయోజనాల దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

**ప్రధాని ప్రసంగంలోని ప్రధానాంశాలు:**

అంతర్జాతీయ ఉద్రిక్తతలు: కరోనా మహమ్మారి సృష్టించిన సంక్షోభం నుంచి ప్రపంచం ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో.. దేశాల మధ్య యుద్ధాలు కొత్త సవాళ్లను విసురుతున్నాయని మోదీ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా అమెరికా-ఇజ్రాయెల్-ఇరాన్ మధ్య సాగుతున్న ఉద్రిక్తతలు ప్రపంచ గమనాన్ని మారుస్తున్నాయన్నారు.

చమురు సంక్షోభం: ఇంధన సరఫరాకు అత్యంత కీలకమైన గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్ సరఫరాపై ప్రభావం పడిందని, ఇది ఆర్థిక వ్యవస్థలపై ఒత్తిడి తెస్తోందని వివరించారు.

ప్రవాస భారతీయుల రక్షణ: గల్ఫ్ దేశాల్లో నివసిస్తున్న భారతీయ పౌరులకు అండగా నిలుస్తున్న ఆయా దేశాల ప్రభుత్వాలకు ప్రధాని ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

రాజకీయ స్వార్థంపై హెచ్చరిక: దేశ ప్రయోజనాలకు సంబంధించిన విషయాల్లో కొందరు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, ఇలాంటి క్లిష్ట సమయంలో రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలను తప్పుదోవ పట్టించవద్దని హెచ్చరించారు.

140 కోట్ల మంది ఐక్యత: ఇది కేవలం ప్రభుత్వ సమస్య కాదు, 140 కోట్ల మంది భారతీయుల భవిష్యత్తుకు సంబంధించిన అంశమని.. అందరూ ఐక్యంగా ఉండాలని కోరారు. అధికారిక సమాచారాన్ని మాత్రమే నమ్మాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

"దేశ ప్రయోజనాలే పరమావధిగా మనం ముందుకు సాగాలి. అసత్య ప్రచారాలకు తావు లేకుండా, ప్రభుత్వం ఇచ్చే అధికారిక ప్రకటనలను మాత్రమే విశ్వసించండి." అని మోదీ స్పష్టం చేశారు.

# 'విజిల్'కే మీ ఓటు... 'టీవీకే'కు ఒక్క అవకాశం

**విజయ్ ఎన్నికల శంఖారావం - రెండుచోట్ల నుంచి టీవీకే అధినేత పోటీ**

**డీఎంకేతో తేల్చుకుంటామంటూ సవాల్**



తమిళనాడు రాజకీయాల్లో సంచలనం సృష్టిస్తూ.. తమిళగ వెట్రి కళగం (TVK) పార్టీ అధ్యక్షుడు, నటుడు విజయ్ అసెంబ్లీ ఎన్నికల బరిలోకి దిగారు. చెన్నైలో జరిగిన భారీ బహిరంగ సభలో తన పార్టీ అభ్యర్థుల జాబితాను విడుదల చేసిన ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.

విజయ్ ఈ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుండి పోటీ చేయబోతున్నారు. పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ స్థానాల నుంచి ఆయన బరిలో నిలుస్తున్నారు.

తన పార్టీ అభ్యర్థులు రాజకీయ ఉద్దండులు కాకపోవచ్చు. కానీ వారు ప్రజలకు జవాబుదారీగా ఉండే 'ప్రజల రక్షకులు' అని విజయ్ అభివర్ణించారు.

ఈ ఎన్నికల యుద్ధం ప్రధానంగా తమకు, ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే మధ్యే ఉంటుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రజలకు 'విజిల్' గుర్తును గుర్తు చేస్తూ విజయ్ పలు కీలక హామీలు ఇచ్చారు.

అవినీతికి తావులేని పారదర్శకమైన పాలన అందిస్తామని, ప్రజాధనాన్ని ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం చేయనివ్వబోమని మాటిచ్చారు.

రాష్ట్రంలో మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని వెల్లడించారు.

రాష్ట్రాన్ని మాదకద్రవ్యాల రహితంగా మారుస్తానని ప్రతిజ్ఞ చేశారు.

రాష్ట్ర ప్రయోజనాల కోసం, మార్పు కోసం 'విజిల్' గుర్తుకు ఓటు వేసి టీవీకేకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు.

**అత్యాచార బాధితుల వివరాలు వెల్లడిస్తే**

# కఠిన చర్యలు

**సుప్రీంకోర్టు సంచలన ఆదేశాలు**



న్యూఢిల్లీ: లైంగిక దాడులకు గురైన బాధితుల ఆత్మగౌరవాన్ని, గోప్యతను కాపాడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని దేశ అత్యున్నత న్యాయస్థానం మరోసారి స్పష్టం చేసింది. అత్యాచార బాధితుల గుర్తింపును బయటపెట్టడంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ సుప్రీంకోర్టు కీలక మార్గదర్శకాలను జారీ చేసింది.

బాధితుల పేర్లను గానీ, వారి గుర్తింపును సూచించే ఇతర వివరాలను గానీ ప్రింట్, ఎలక్ట్రానిక్ లేదా సోషల్ మీడియాలో ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రచురించకూడదు. గతంలో వెలువరించిన కొన్ని తీర్పుల్లో బాధితులు లేదా వారి కుటుంబ సభ్యుల పేర్లను ప్రస్తావించడం వల్ల వారు తీవ్ర మానసిక క్షోభకు, సామాజిక వివక్షకు గురవుతున్నారని ధర్మాసనం ఆందోళన వ్యక్తం చేసింది. అత్యాచార కేసులను నివేదించేటప్పుడు మీడియా సంస్థలు అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. బాధితుల సామాజిక భద్రతకు భంగం కలగకుండా చూడటం మీడియా బాధ్యత అని కోర్టు పేర్కొంది.

అధికారులకు హెచ్చరిక: కేవలం మీడియానే కాకుండా, దర్యాప్తు సంస్థలు మరియు ప్రభుత్వ అధికారులు కూడా ఛార్జిషీట్లు లేదా ఇతర అధికారిక పత్రాలను రూపొందించేటప్పుడు బాధితుల వివరాలు బయటకు రాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించింది.

బాధితుల వ్యక్తిగత వివరాలను గోప్యంగా ఉంచడం వారి సామాజిక పునరావాసానికి, భవిష్యత్తుకు అత్యంత ముఖ్యమని కోర్టు అభిప్రాయపడింది. ఈ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పరోక్షంగా హెచ్చరించింది.

# ఇండిగో విమానంలో 'దెయ్యం' కలకలం

**గాలిలో ఉండగా ఎమర్జెన్సీ డోర్ తెరిచేందుకు ప్రయాణికుడి యత్నం!**



బెంగళూరు నుంచి వారాణసి వెళ్తున్న ఇండిగో విమానంలో ఒక ప్రయాణికుడి వింత ప్రవర్తన తోటి ప్రయాణికులను, విమాన సిబ్బందిని తీవ్ర భయాందోళనలకు గురిచేసింది. గాలిలో ప్రయాణిస్తున్న సమయంలో సదరు వ్యక్తి అత్యవసర ద్వారం తెరిచేందుకు ప్రయత్నించడంతో పెద్ద ప్రమాదం తృటిలో తప్పింది.

**అసలేం జరిగిందంటే?**

శనివారం బెంగళూరు నుంచి వారాణసి బయల్దేరిన 6ఇ-185 ఇండిగో విమానం టేకాఫ్ అయిన 15 నిమిషాలకే ఈ హైడ్రామా మొదలైంది. ఉత్తరప్రదేశ్‌కు చెందిన మహ్మద్ అద్నాన్ అనే ప్రయాణికుడు ఒక్కసారిగా వింతగా ప్రవర్తించడం ప్రారంభించాడు. విమానం గాల్లో ఉండగానే అతను ఎమర్జెన్సీ డోర్‌ను తెరిచేందుకు ప్రయత్నించాడు.

అప్రమత్తమైన విమాన సిబ్బంది అతడిని వారించి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. విమానం వారాణసిలో ల్యాండ్ అవ్వడానికి కొన్ని నిమిషాల ముందు కేవలం 500 అడుగుల ఎత్తులో ఉన్నప్పుడు అద్నాన్ మళ్లీ డోర్ తెరవడానికి ప్రయత్నించి గందరగోళం సృష్టించాడు.

పైలట్ చాకచక్యం: సిబ్బంది సమాచారంతో పైలట్ అప్రమత్తమై భద్రతా చర్యల్లో భాగంగా ల్యాండింగ్‌ను కాసేపు నిలిపివేసి విమానాన్ని గాలిలోనే తిప్పారు. అనంతరం వారాణసి విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

**వింత సమాధానం:**

విమానం దిగిన వెంటనే భద్రతా సిబ్బంది నిందితుడిని అదుపులోకి తీసుకుని పోలీసులకు అప్పగించారు. విచారణలో అతను చెప్పిన సమాధానం విని అధికారులు అవాక్కయ్యారు. "ఆ సమయంలో నాకేం జరుగుతుందో తెలియదు, నాలో దెయ్యం ఆవహించడం వల్లే అలా చేశాను" అని అతను పేర్కొనడం గమనార్హం. ప్రస్తుతం పోలీసులు అతనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# టార్గెట్ అమెరికా..

## భారీ క్షిపణి ఇంజిన్ పరీక్షించిన ఉత్తర కొరియా..





అమెరికా లక్ష్యంగానే ఉత్తర కొరియా తన ఆయుధాల్ని రూపొందిస్తుందనే సంగతి తెలిసిందే. దీనిలో భాగంగా అధునాతన ఆయుధాల్ని ఉత్తర కొరియా సమకూర్చుకుంటోంది. తాజాగా, అధిక సామర్థ్యం కలిగిన క్షిపణుల ఫ్యూయెల్ ఇంజిన్‌ను ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ పరీక్షించాడు. దేశ సైనిక వ్యూహాత్మక శక్తి, సామర్థ్యాల్ని పెంచే లక్ష్యంతో ఈ క్షిపణుల ఇంజిన్‌ను ఉత్తర కొరియా తయారు చేసింది. తాజాగా –అమెరికాను చేరుకొనేంత శక్తిమంతమైన ఘన ఇంధన క్షిపణి ఇంజిన్‌ను ఉత్తర కొరియా పరీక్షించింది. ఈ విషయాన్ని ఆ దేశ మీడియా వెల్లడించింది.

ఈ పరీక్షతో అణు దాడి సామర్థ్యాన్ని మెరుగుపర్చుకొనే దిశగా ప్యాంగ్యాంగ్ మరో అడుగు ముందుకేసినట్టయ్యింది. దేశాధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ నిర్దేశించిన మేరకు క్షిపణి సామర్థ్య ఆధునికీకరణను వేగవంతం చేసింది. ఈ పరీక్షను కిమ్ స్వయంగా వీక్షించారు. తాజాగా పరీక్షించిన ఇంజిన్ కాంపోజిట్ ఫైబర్ మెటీరియల్ వినియోగించినట్టు కేసీఎన్ఏ ఏజెన్సీ పేర్కొంది. ఇది అత్యధికంగా 2,500 కిలో టన్నుల థ్రస్ట్ సామర్థ్యం కలిగినట్టు పేర్కొన్నారు. ఉత్తరకొరియా అణు వార్ హెడ్లను అమెరికా వరకు మోసుకెళ్లేలా ఖండాంతర క్షిపణి సామర్థ్యాలను రానున్న ఐదేళ్లలో మెరుగుపర్చుకుంటామని ఇటీవలే కిమ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ఆ దేశం వరుసగా వివిధ రకాల క్షిపణులను పరీక్షిస్తోంది. అణ్వాయుధ పరీక్షలు నిర్వహించాలన్న తమ దేశ నిర్ణయాన్ని ఇటీవల కిమ్ సమర్థించుకున్నారు. ఇరాన్ యుద్ధంవేళ దేశానికి బలమైన సైనిక నిరోధక శక్తి అవసరమని అభిప్రాయపడ్డారు. ప్రపంచవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో అమెరికా ఉగ్రవాదం, దండయాత్రలు చేస్తోందని కిమ్ దుయ్యబట్టారు. అయితే, తన ప్రసంగంలో ట్రంప్ పేరును నేరుగా ప్రస్తావించలేదు.

# ట్రంప్ చర్చలు అంటూనే..దాడులకు సిద్ధం

**- ఇరాన్ పార్లమెంట్ స్పీకర్**



అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పైకి మాత్రం చర్చలకు సిద్ధంగా ఉన్నట్టు నటిస్తూనే.. రహస్యంగా భూతలదాడులకు సన్నాహాలు చేస్తున్నారని ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ మహమ్మద్ బాఘేర్ గాలిబాఫ్ ఆరోపించారు. అయితే.. తమ దళాలు వారి రాకకోసం ఎదురు చూస్తున్నాయని.. అమెరికా దళాలు అడుగు పెట్టగానే వారిని బూడిద చేస్తామంటూ హెచ్చరించారు. అమెరికా.. దాని ప్రాంతీయ మిత్ర దేశాలను దండిస్తామని హెచ్చరించారు. అమెరికాకు చెందిన 3,500 మంది మెరైన్లు నేడు సెంట్రల్ కమాండ్ పరిధిలోకి చేరుకొన్నారు. దీంతో ఇరాన్‌కు అత్యంత కీలకమైన ఖర్గ్ ద్వీపాన్ని అమెరికా స్వాధీనం చేసుకొంటుందన్న ప్రచారం జోరందుకొంది. ఈ నేపథ్యంలో ఇరాన్ పార్లమెంట్ స్పీకర్ స్పందించారు.

**పరిహారం.. హార్మూజ్‌పై అధికారం ఇవ్వాల్సిందే: ఇరాన్**

మరోవైపు ఇరాన్ ప్రభుత్వ ప్రతినిధి ఫాతేమ్ మొహజిరానీ కూడా చర్చలపై స్పందించారు. తాము యుద్ధం మొదలు పెట్టలేదని.. ఇప్పుడు తీవ్రంగా నష్టపోతున్న దేశం కూడా తమదేనని వెల్లడించారు. ఏ చర్చల్లో అయినా నష్టపరిహారం అంశం కచ్చితంగా ఉండాల్సిందేనని తేల్చి చెప్పారు. ఇక హర్మూజ్ జలసంధిపై తమ నియంత్రణ, ఆంక్షల తొలగింపు వంటివి కూడా చర్చల్లో కీలక విషయాలని వెల్లడించారు. సుస్థిర శాంతి కోసం అడుగులు వేస్తామన్నారు. ఆదివారం ఉదయం కూడా టెహ్రాన్‌పై భారీస్థాయిలో బాంబింగ్ కొనసాగింది. ఈ విషయాన్ని ఫార్స్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. దీనిలో తమ పౌరులు గాయపడ్డినట్టు వెల్లడించింది. అయితే ఇజ్రాయెల్ మాత్రం తాత్కాలిక కమాండ్ సెంటర్, ఆయుధ తయారీ కేంద్రంపై దాడులు జరిగినట్టు వెల్లడించింది.

# ఇరాన్‌కు షాక్..?

## ఖర్గ్ ద్వీపాన్ని స్వాధీనం చేసుకున్న అమెరికా



పశ్చిమాసియాను యుద్ధ మేఘాలు మరింత కమ్ముకుంటున్నాయి. ఇరాన్ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసేలా అమెరికా సంచలన చర్యకు దిగింది. ప్రపంచ చమురు రవాణాలో కీలకమైన హర్మూజ్ జలసంధి సమీపంలోని ఇరాన్ 'ఖర్గ్ ఐలాండ్' ను అమెరికా దళాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయి. ఇరాన్ ముడి చమురు ఎగుమతుల్లో దాదాపు 90 శాతం ఈ దీవినుంచే జరుగుతాయి. ఈ మెరుపుదాడితో ఇరాన్ ఆర్థిక మూలాలను అమెరికా గట్టిగా దెబ్బతీసినట్లయింది. దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. అమెరికా వైమానిక, నౌకాదళాలు సంయుక్తంగా ఈ ఆపరేషన్‌ను పూర్తిచేసినట్టు సమాచారం. అంతేకాకుండా త్వరలో ఇరాన్ భూభాగంలోకి సైన్యాన్ని పంపేందుకు ట్రంప్ యంత్రాంగం సిద్ధమవుతోంది. ఇందుకోసం ఇప్పటికే పశ్చిమాసియాకు అదనపు బలగాలను తరలిస్తున్నట్టు నివేదికలు వస్తున్నాయి. అమెరికా నేరుగా ఇరాన్ గడ్డపైకి సైన్యాన్ని పంపాలని నిర్ణయించడం అంతర్జాతీయంగా కలకలం రేపుతోంది. గల్ఫ్ దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలు, చమురు క్షేత్రాలపై ఇరాన్ అనుకూల వర్గాలు చేసిన దాడులకు ప్రతిగా అమెరికా ఈ కఠిన నిర్ణయం తీసుకుంది. మరోవైపు హర్మూజ్ జలసంధిని మూసివేస్తామని ఇరాన్ హెచ్చరించడంతో.. ఆ మార్గాన్ని తమ నియంత్రణలో ఉంచుకునేందుకు అమెరికా దళాలు భీకరంగా పోరాడుతున్నాయి. ఐక్యరాజ్యసమితి వంటి అంతర్జాతీయ సంస్థలు శాంతి చర్చల కోసం ప్రయత్నిస్తున్నప్పటికీ పరిస్థితులు పూర్తిస్థాయి యుద్ధానికి దారితీసేలా కనిపిస్తున్నాయి. ఒకవేళ హర్మూజ్ జలసంధి ద్వారా చమురు సరఫరా నిలిచిపోతే ప్రపంచవ్యాప్తంగా పెట్రోల్ ధరలు భారీగా పెరిగే ప్రమాదముందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు.

# వీళ్లే.. కిరాతక అధికార్లు!

## స్కూల్‌పై దాడికి ఆదేశించిన అమెరికన్ అధికారుల వివరాలు వెల్లడించిన ఇరాన్



ఇరాన్ యుద్ధం ప్రారంభమై నెల రోజులు పూర్తైంది. ఇంకా యుద్ధం కొనసాగుతూనే ఉంది. యుద్ధానికి సంబంధించి ఇరాన్‌కు జరిగిన తీవ్ర నష్టాల్లో ఒకటి.. అక్కడి స్కూల్‌పై అమెరికా దాడి చేయడం. ఇరాన్, మినాబ్‌లోని షజారెహ్ తయ్యేబే అనే బాలికల పాఠశాలపై అమెరికా సైన్యం తోమహాక్ మిస్సైల్‌తో దాడి చేసింది. ఈ ఘటనలో 175మంది మరణించారు. ఇందులో 168మంది పిల్లలున్నారు. ఈ ఘటన ప్రపంచవ్యాప్తంగా సంచలనం కలిగించింది. దీనిపై ఇరాన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. యుద్ధ నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలపై దాడి చేయడం సరికాదని పేర్కొంది. ఈ దాడికి ప్రధాన కారకులైన అమెరికన్ నేవీ అధికారుల వివరాల్ని ఇరాన్ తాజాగా ప్రకటించింది. ఇండియాతోపాటు నైజీరియా, దక్షిణాఫ్రికాలోని ఇరాన్ రాయబార కార్యాయాలు వారి ఫొటోలు, వివరాల్ని వెల్లడించాయి. లేగ్ ఆర్ టేట్ అనే కమాండర్ ఆఫీసర్‌తోపాటు జెఫ్రీ ఈ యార్క్ అనే ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌ను ఈ ఘటనకు బాధ్యులుగా పేర్కొంది. వీరు అమెరికన్ నేవీకి చెందిన వారని ఇరాన్ తెలిపింది. ఈ ఇద్దరినీ క్రిమినల్స్‌గా పేర్కొంది. వీరిని గుర్తుపెట్టుకోవాలని సూచిస్తూ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఇద్దరే స్కూల్‌పై దాడి చేయాలని ఆదేశించారని, ఈ దాడిని ఆఫీసర్లు ఎలా సమర్థించుకుంటారని ఇరాన్ ప్రశ్నించింది. ఉద్దేశపూర్వకంగానే, లక్ష్యంగా చేసుకునే ఈ దాడి జరిగిందని జెనీవా డిబేట్‌లో ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాగ్చి ఆరోపించారు. మరోవైపు అమెరికా కూడా ఈ ఘటనపై విచారం వ్యక్తం చేసింది. అనుకోకుండా జరిగిన పొరపాటుగా దీన్ని అభివర్ణించింది. చాలాకాలం క్రితం అందిన సమాచారం ఆధారంగా ఈ లక్ష్యాన్ని ఎంచుకున్నట్టు తెలిపింది. అయినప్పటికీ ఈ అంశంపై అమెరికా ఇంకా విచారణ కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది.

# రష్యా గుండెలపై బాంబ్

## చమురు ఎగుమతికి అత్యంత కీలక పోర్టును దెబ్బతీసిన ఉక్రెయిన్



రష్యా చమురు ఎగుమతుల్లో అత్యంత కీలక పాత్ర పోషిస్తున్న ఉస్ట్ లుగా నౌకాశ్రయాన్ని ఉక్రెయిన్ డ్రోన్లు తీవ్రంగా దెబ్బతీశాయి. వారం క్రితం జరిగిన దాడిలో ఈ పోర్టు కొంతమేర ధ్వంసం కావడంతో.. ఇప్పటికే ఎగుమతులను నిలిపివేశారు. తాజాగా ఈ పోర్టుపై ఆదివారం మరోసారి ఉక్రెయిన్ డ్రోన్లతో విరుచుకుపడింది. ఈ విషయాన్ని లెనిన్‌గ్రాడ్ ప్రాంత గవర్నర్ కూడా ధ్రువీకరించారు. అప్పటికీ తాము 31 డ్రోన్లను కూల్చినట్టు పేర్కొన్నారు. రష్యా నుంచి భారత్‌కు ఇంధనం సరఫరా చేసే పోర్టుల్లో ఉస్ట్ లుగా పోర్టు కూడా కీలకమైంది. బాల్టిక్ సముద్ర ప్రాంతంలో రష్యా ఎగుమతులకు ఈ పోర్టు చాలా కీలకం. ఇదే ప్రాంతంలోని ప్రిమోర్స్క్ పోర్టు కూడా ఇటీవల ఉక్రెయిన్ దాడుల్లో బాగా దెబ్బతింది. సముద్ర మార్గంలో రష్యా చేసే చమురు ఎగుమతుల్లో 45శాతం వరకు ఇక్కడినుంచే ఉంటుంది. ఇక్కడినుంచి రోజుకు సుమారు 1.72 మిలియన్ బ్యారెళ్ల ముడి చమురు ఎగుమతి అవుతుంది. ప్రపంచవ్యాప్తంగా చమురు సంక్షోభం నెలకొనడంతో.. ధరలు భారీగా పెరిగాయి. ఈ సమయంలో రష్యా లోటు బడ్జెట్‌ను పూరించుకొనేందుకు అవకాశం దొరికింది. కానీ, తాజా దాడితో రష్యా చమురు ఆదాయానికి భారీగా గండి పడే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. ఉక్రెయిన్ కూడా రష్యా ఇంధన పరిశ్రమపైనే గురిపెట్టింది. ఈ నెలలో పలు ఇంధన సంస్థలపై 10 భారీ దాడులు చేసింది. గతవారం సర్దావ్ ప్రాంతంలోని భారీ చమురు శుద్ధి కర్మాగారంపై డ్రోన్లు దాడి చేశాయి. తమ సుదీర్ఘశ్రేణి డ్రోన్లు రష్యాపై తీవ్రస్థాయి దాడులు చేస్తున్నాయని ఇటీవల ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ అమెరికా మీడియా సంస్థ సీఎన్ఎన్‌కు వెల్లడించారు.



# ఎరుపెక్కిన ఆకాశం!

## ఆస్ట్రేలియాలో అరుదైన ఘటన

ఆస్ట్రేలియాలో అరుదైన ప్రకృతి దృశ్యం ఆవిష్కృతమైంది. కాకపోతే, ఇది చాలామందిని భయపెట్టింది కూడా. పశ్చిమ ఆస్ట్రేలియాలోని కొన్ని ప్రాంతాలు పూర్తిగా ఎరుపు రంగులోకి మారిపోయాయి. అది కూడా బ్లడ్ రెడ్ కలర్. అచ్చం రక్తంలాగే ఎరుపు రంగులోకి వాతావరణం మారిపోవడంతో స్థానికులకు వింత అనుభవం ఎదురైంది. ఈ ఘటన శుక్రవారం ఆస్ట్రేలియాలోని డెన్‌హామ్ అనే టూరిస్ట్ పట్టణంతోపాటు షార్క్ బే, పిల్బారా ప్రాంతాల్లో కనిపించింది. ఆకాశం పూర్తిగా రక్తపు ఎరుపు రంగులోకి మారిపోవడంతో ప్రతి దృశ్యం ఎర్రగానే కనిపించింది. నారెల్లె అనే ఉష్ణమండల సైక్లోన్ ప్రభావంతో ఇలా జరిగిందని వాతావరణ శాస్త్రవేత్తలు అంటున్నారు. ఇది తీర ప్రాంతం. తీరాన్ని నారెల్లె తుఫాన్ సమీపించిన సమయంలో గాలి ప్రభావానికి ఐరన్ కలిసిన దుమ్ము అంతటా వ్యాపించడం, మబ్బుల్ని కమ్ముకోవడం వల్ల, సూర్యకాంతి ప్రభావంతో అంతా ఎర్రగా మారింది. కాంతి వికిరణ చర్య ద్వారా ఇలా జరుగుతుందని నిపుణులు అంటున్నారు. ఈ కాంతిని నేరుగా చూసిన అక్కడి ప్రజలు ఆశ్చర్యానికి లోనయ్యారు. కొందరు ఆనందం వ్యక్తం చేస్తే, మరికొందరు భయందోళనకు గురయ్యారు. ఎప్పుడో కానీ, ఇలాంటి దృశ్యాన్ని తాము చూడలేమని చాలామంది అన్నారు. భూమిపై కాకుండా ఏదో కొత్తలోకంలో ఉన్నట్టు అనిపించిందని అక్కడి వారు తెలిపారు. ఈ అరుదైన దృశ్యాన్ని తమ ఫోన్ కెమెరాల్లో బంధించి, సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వైరల్‌గా మారాయి.

## ఐపీఎల్ చరిత్రలోనే తొలి బ్యాటర్‌గా...

# విరాట్ కోహ్లీ అరుదైన ఘనత




ఐపీఎల్ 2026లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్టు శుభారంభం చేసింది. చిన్నస్వామి స్టేడియం వేదికగా సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఆర్సీబీ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. 202 పరుగుల లక్ష్యంతో బ్యాటింగ్‌కు దిగిన బెంగళూరు 15.4 ఓవర్లలోనే ఛేదించింది. ఈ గెలుపులో స్టార్ ప్లేయర్ విరాట్ కోహ్లీ కీలక పాత్ర పోషించాడు. భారీ షాట్లతో బౌలర్లపై విరుచుకుపడుతూ 69 రన్స్ చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ క్రమంలోనే విరాట్ ఓ అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు.

ఐపీఎల్ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా.. ఛేదనలో 4వేలకుపైగా పరుగులు చేసిన బ్యాటర్‌గా కింగ్ కోహ్లీ నిలిచాడు. ఇక టీ20ల్లో అత్యధిక పరుగులు చేసిన ఆరో బ్యాటర్‌గా కొనసాగుతున్నాడు. ఈ క్రమంలో పాకిస్థాన్ ఆటగాడు షోయబ్ మాలిక్‌ను విరాట్ అధిగమించాడు. మాలిక్ 557 మ్యాచుల్లో 13,571 పరుగులు చేయగా.. విరాట్ 415 మ్యాచుల్లోనే 13,612 పరుగులు సాధించాడు.

**రిటైర్‌మెంట్ వెనక్కి తీసుకోవాలి: అంబటి రాయుడు**

విరాట్ కోహ్లీ టెస్ట్, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో టీమిండియా మాజీ క్రికెటర్ అంబటి రాయుడు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. 'ఇప్పుడు మనం చూసింది కేవలం ట్రైలర్ మాత్రమే. ఐపీఎల్‌లో అతడి నుంచి బెస్ట్ గేమ్ ఇంకా రాలేదనే చెబుతా. ఫిట్‌నెస్‌కు సంబంధించి ఎలాంటి ఇబ్బందులు లేవు. ఇప్పటికీ మైదానంలో చురుగ్గా ఉన్నాడు. అతడి అంతర్జాతీయ కెరీర్ కనీసం ఐదారేళ్లు ఉందని అనుకుంటున్నా. టెస్టుల్లోకి విరాట్ పునరాగమనం చేయాలి. కెప్టెన్సీ చేపట్టాలి. భారత క్రికెట్‌లో కోహ్లీ అత్యుత్తమ సారథి అని భావిస్తా' అని రాయుడు వెల్లడించాడు.



## ప్రొఫెషనల్ బాక్సింగ్‌లోకి...

# మేరీకోమ్!

భారత స్టార్ బాక్సర్ మేరీకోమ్ ప్రొఫెషనల్ బాక్సింగ్‌లోకి అడుగుపెట్టేందుకు రెడీ అవుతున్నట్టు కనిపిస్తోంది. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... తాను ప్రొఫెషనల్ బాక్సింగ్‌లోకి అడుగుపెట్టాలని ఆలోచిస్తున్నట్టు తెలిపారు. 2012 లండన్ గేమ్స్‌లో కాంస్యం గెలిచి ఒలింపిక్ పతకం సాధించిన తొలి భారత మహిళా బాక్సర్‌గా నిలిచిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమెకు అమెచ్యూర్ బాక్సింగ్ వయోపరిమితి దాటడంతో పోటీలకు దూరంగా ఉంటోంది. ఈ క్రమంలోనే ప్రొఫెషనల్ బాక్సింగ్‌లోకి ఎంట్రీ ఇవ్వాలని భావిస్తోందని సమాచారం.

'సండేస్ ఆన్ సైకిల్' అనే కార్యక్రమంలో పాల్గొన్న మేరీకోమ్ మాట్లాడుతూ..'నా క్రీడా జీవితంలో అనేక ముఖ్యమైన ఘటనలు ఉన్నాయి. వాటి గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. ఆరు ప్రపంచ ఛాంపియన్‌షిప్‌లు గెలవడం అద్భుతం. దేశం తరపున అమెచ్యూర్ బాక్సింగ్‌లో ఇకపై పోటీపడలేని దశకు నేను చేరుకున్నాను. అయితే ప్రొఫెషనల్ బాక్సింగ్‌తో ఒక కొత్త అవకాశం వచ్చింది' అని ఆమె అన్నారు.

'నేను ప్రస్తుతం ప్రొఫెషనల్ బాక్సింగ్ గురించి ఆలోచించడానికి కొంత సమయం తీసుకుంటున్నాను. ఇంకా ఏమి చేయగలనో ప్రజలకు చూపించడానికి, తిరిగి పుంజుకోవడానికి తీవ్రంగా కృషి చేస్తున్నాను. నేను నా అకాడమీతో చాలా సన్నిహితంగా ఉంటాను. నేను అక్కడ ఉండలేకపోయినప్పటికీ, ఫోన్ కాల్స్ ద్వారా అకాడమీ నిర్వహిస్తూ పర్యవేక్షిస్తూ ఉంటాను. వయసుతో సంబంధం లేకుండా వీలైనంత కాలం ఫిట్‌గా ఉండాలన్నదే నా కల' అని ఆమె అన్నారు. యువతలోని ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా కేంద్ర ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను మేరీకోమ్ ప్రశంసించారు.



## ఫార్ములా-1లో కొత్త చరిత్ర...

# 19 ఏళ్ల ఆంటోనెల్లి సంచలనం

### జపనీస్ గ్రాండ్ ప్రిక్స్ విజయం... రెండు దశాబ్దాల రికార్డు బద్దలు

ఫార్ములా-1 ప్రపంచంలో యువ డ్రైవర్ ఆండ్రియా కిమి ఆంటోనెల్లి సంచలన ప్రదర్శనతో చరిత్ర సృష్టించాడు. తాజాగా జరిగిన జపనీస్ గ్రాండ్ ప్రిక్స్‌లో విజయం సాధించిన అతడు దాదాపు 20 ఏళ్లుగా చెక్కుచెదరకుండా ఉన్న అరుదైన రికార్డును బద్దలు కొట్టాడు. కేవలం 19ఏళ్ల 6నెలల 28 రోజుల వయసులోనే డ్రైవర్స్ ఛాంపియన్‌షిప్‌లో అగ్రస్థానానికి చేరిన అతి పిన్న వయస్కుడిగా నిలిచాడు. మెర్సిడెస్ బృందం తరపున రేస్ చేస్తున్న ఈ యువ డ్రైవర్ సుజుకా సర్క్యూట్‌లో వరుసగా రెండో విజయాన్ని నమోదు చేసి చాంపియన్‌షిప్‌లో 9 పాయింట్ల ఆధిక్యాన్ని సంపాదించాడు.

**టాప్-5 యంగెస్ట్ F1 లీడర్స్**

ఆండ్రియా కిమి ఆంటోనెల్లి (2026): 19 ఏళ్ల 6 నెలల వయసులో జపనీస్ గ్రాండ్ ప్రిక్స్ తర్వాత లీడర్

లూయిస్ హామిల్టన్ (2007): 22 ఏళ్ల 4 నెలల వయసులో కెనడియన్ గ్రాండ్ ప్రిక్స్ తర్వాత లీడర్

ఫెర్నాండో అలోన్సో (2003): 22 ఏళ్ల 4 నెలల 18 రోజుల్లో లీడర్

సెబాస్టియన్ వెటెల్ (2010): 22 ఏళ్ల 5 నెలల వయసులో లీడర్

మాక్స్ వెర్‌స్టాపెన్ (2020): 22 ఏళ్ల 5 నెలల 27 రోజుల్లో లీడర్

**ఇతర కీలక రికార్డులు**

అతి పిన్న వయస్కుడైన ప్రపంచ ఛాంపియన్: సెబాస్టియన్ వెటెల్ (2010)

అతి పిన్న వయస్కుడైన రేస్ విజేత: మాక్స్ వెర్‌స్టాపెన్ (2016)

### ప్రత్యేకత ఏంటి?

ఫార్ములా 1లో విజయాన్ని అందుకోవడానికి అనుభవం, స్థిరత్వం, వ్యూహాత్మక ఆలోచన అత్యవసరం. అయితే ఆంటోనెల్లి మాత్రం 20 ఏళ్లు కూడా నిండకముందే సీజన్‌కు నాయకత్వం వహించడం విశేషం.

చరిత్రను పరిశీలిస్తే, ఈ వయసులో ఛాంపియన్‌షిప్ లీడర్లుగా నిలిచిన హామిల్టన్, అలోన్సో, వెటెల్, వెర్‌స్టాపెన్ అందరూ తరువాత ప్రపంచ ఛాంపియన్లుగా ఎదిగారు.

**భవిష్యత్తుపై ఆశలు**

2026 సీజన్ ప్రారంభ రౌండ్లలో ఆంటోనెల్లి ప్రదర్శన చూస్తుంటే, ఇది కేవలం కొత్త స్టార్ ఎదుగుదల మాత్రమే కాదు... ఫార్ములా 1లో కొత్త తరం ఆధిపత్యానికి సంకేతంగా భావిస్తున్నారు. మెర్సిడెస్ జట్టుకు చెందిన ఈ యువ డ్రైవర్ భవిష్యత్తులో మరిన్ని రికార్డులను సృష్టించే అవకాశం ఉన్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

# 'చాలెంజర్' ఎవరో?

సమకాలీన చెస్‌లో ఉత్తమ క్రీడాకారులు తలపడే ప్రతిష్ఠాత్మక టోర్నీకి వేళైంది. అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) ఆధ్వర్యంలోని క్యాండిడేట్స్ చెస్ చాంపియన్‌షిప్‌నకు ఆదివారం తెరలేచింది. ఓపెన్, మహిళల విభాగంలో జరిగే ఈ పోటీల ద్వారా పురుషులు, మహిళల వరల్డ్ చాంపియన్లతో తలపడే ఆటగాళ్ల (చాలెంజర్)ను నిర్ధారిస్తారు. పురుషుల్లో గుకేష్, మహిళల్లో E వెన్‌జున్ (చైనా) ప్రపంచ డిఫెండింగ్ చాంపియన్లుగా ఉన్న సంగతి తెలిసిందే. ప్రపంచ చెస్ చాంపియన్‌షిప్ ఈ ఏడాదిలోనే జరగనుంది. అయితే తేదీలు, వేదికను ఇంకా నిర్ణయించలేదు. ఇక... క్యాండిడేట్స్ టోర్నమెంట్‌లో ఓపెన్ విభాగంలో ఎనిమిది మంది, మహిళల కేటగిరీలో మరో ఎనిమిది మంది బరిలో దిగుతున్నారు. డబుల్ రౌండ్ రాబిన్ లీగ్ విధానంలో మొత్తం 14 రౌండ్ల పాటు టోర్నీ జరుగుతుంది. పురుషుల్లో భారత్ నుంచి ప్రజ్ఞానంద పోటీపడుతున్నాడు. మహిళల్లో దివ్యా దేశ్‌ముఖ్, వైశాలీ రమ్మ?షబాబు తలపడుతున్నారు. తెలుగు జీఎం కోనేరు హంపి కూడా టోర్నీలో ఆడాల్సి ఉన్నా.. సైప్రస్‌లో భద్రతా కారణాలు సాకుగా చూపుతూ

చాంపియన్‌షిప్ నుంచి ఆమె వైదొలగిన సంగతి తెలిసిందే.



చైతన్య రథం సినిమా
సోమవారం 30 మార్చి 2026 X

# బాలయ్య సినిమాలో బోల్డ్ బ్యూటీ




బాలయ్య-గోపీచంద్ మలినేని కాంబోలో రాబోతున్న సినిమాపై భారీ అంచనాలున్నాయి. అయితే, ఈ క్రేజీ ప్రాజెక్టులో బోల్డ్ బ్యూటీ లక్ష్మీరాయ్ కీలక పాత్రకు ఎంపికైనట్టు తెలుస్తోంది. ఈ సినిమాలో మెయిన్ హీరోయిన్‌గా నయనతార నటిస్తోంది. మరి లక్ష్మీరాయ్ పాత్ర ఏమిటో చూడాలి. ఆమె పాత్ర సెకండ్ హాఫ్‌లో వస్తోందని.. ఆమె పాత్రకు మంచి ప్రాధాన్యత ఉంటుందని టాక్ నడుస్తోంది. అన్నట్టు గతంలో లక్ష్మీ రాయ్ - బాలయ్య కలిసి అధినాయకుడు సినిమాలో నటించారు. కాగా సతీష్ కిలారు నిర్మిస్తున్న పీరియాడిక్ సినిమా షూటింగ్ ఇప్పటికే ప్రారంభమైంది. ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ సినిమా గురించి గోపీచంద్ మలినేని ఎక్స్ వేదికగా ఆ మధ్య స్పందిస్తూ.. "గాడ్ ఆఫ్ మాసెస్ ఈజ్ బ్యాక్.. ఈసారి మా గర్జన మరింత గట్టిగా ఉండనుంది. బాలకృష్ణతో కలిసి మరోసారి వర్క్ చేస్తున్నందుకు ఎంతో సంతోషంగా ఉంది. ఇది చరిత్రలో నిలిచిపోయే చిత్రం కానుంది" అని తన పోస్ట్ లో పేర్కొన్నారు. నందమూరి బాలకృష్ణ నటించనున్న 111 ప్రాజెక్ట్ ఇది.

# చిచ్చుబుడ్డిలా తళుక్కుమన్న బ్యూటీ



ఇన్నాళ్లు తాను తెరపై డ్యాన్స్ చేయలేదనే లోటును భర్తీ చేసుకున్నారు నటుడు అడివి శేష్. తన కొత్త సినిమా 'డెకాయిట్'లోని 'చిచ్చుబుడ్డి' పాటతో అదరగొట్టారు. రీసెంట్‌గా విడుదలైన వీడియో సాంగ్‌లో ఆయనతో కలిసి స్టెప్పులేసిన ఓ బ్యూటీ కూడా అందరి దృష్టినీ ఆకర్షించింది. ఆమె -జోనితా గాంధీ. 'చిచ్చుబుడ్డి' పాటను పాడింది ఆమే. జోనితా ఢిల్లీలో పుట్టింది. తొమ్మిది నెలల వయసులో కుటుంబం టొరంటోకి షిఫ్ట్ అయింది. ఆమె అక్కడే చదువుకొంది. ఏడేళ్ల వయసులోనే సంగీతంపై ఆసక్తి నెలకొంది. అలా పాటలు పాడడం హాబీ అయింది.

ఒకవైపు సాధన చేస్తూనే తాను క్రియేట్ చేసిన మ్యూజిక్ ఆల్బమ్స్‌ను యూట్యూబ్‌లో పెట్టేది. వాటికి ఆదరణ దక్కడంతో సింగర్‌గా స్థిరపడాలని నిర్ణయించుకున్న కొన్నాళ్ల తర్వాత భారత్‌కు తిరిగొచ్చారు. తాను ఊహించినట్లే ఆ మ్యూజిక్ ఆల్బమ్స్ సంగీత దర్శకులనూ ఆకట్టుకున్నాయి. జోనిత ప్రతిభను మెచ్చిన సంగీత ద్వయం విశాల్- శేఖర్ బాలీవుడ్ మూవీ 'చెన్నై ఎక్స్‌ప్రెస్'లో టైటిల్ సాంగును పాడించారు. షారుక్‌ఖాన్ సినిమా కావడం, ఆ సాంగును ఎస్పీ బాలసుబ్రహ్మణ్యంతో కలిసి పాడటంతో జోనితా కెరీర్ గ్రాఫ్ అమాంతం పెరిగింది. తరువాత -ఏఆర్ రెహమాన్, అమిత్ త్రివేది, ప్రీతమ్ తదితరులు సంగీతం అందించిన సినిమాల్లో ఆమె వరుస అవకాశాలు అందుకున్నారు. ప్రత్యేక గీతం కోసం సాధారణంగా స్టార్ హీరోయిన్లను ఎంపిక చేస్తుంటారు మేకర్స్. కానీ, ఈ సింగర్‌ను ఎంపిక చేసి 'డెకాయిట్' చిత్ర బృందం ప్రత్యేకత చాటుకుంది. ఏప్రిల్ 10న విడుదల కానున్న ఈ సినిమాతోనే ఆమె వెండితెరపైకి ఎంట్రీ ఇవ్వనున్నారు. ఇంతకుముందు ఆమె నటించిన 'వాకింగ్ టాకింగ్ స్ట్రాబెర్రీ ఐస్క్రీమ్' తమిళ సినిమా ఇంకా విడుదల కాలేదు.

# 'మెగా' ప్రాజెక్టు మొదలవుతోంది!



మెగాస్టార్ చిరంజీవి ప్రేరణతో టాలీవుడ్‌లోకి వచ్చిన దర్శకుల్లో కొల్లి బాబీ ఒకరు. మరి బాబీ అదే మెగాస్టార్‌తో చేసిన సెన్సేషనల్ హిట్ సినిమా వాల్తేరు వీరయ్య తర్వాత మళ్ళీ బాబీ, చిరంజీవి కలయికలో మెగాస్టార్ 158వ సినిమా చేస్తున్న సంగతి తెలిసిందే. మరింత పవర్ఫుల్ సబ్జెక్ట్‌తో ప్లాన్ చేస్తున్న సినిమా ఎప్పుడెప్పుడు మొదలవుతుందా? అని ఎదురు చూస్తున్నారు. ఫైనల్‌గా సినిమా షూట్, ముహూర్త కార్యక్రమాలుపై క్లారిటీ వినిపిస్తోంది. ఈ ఏప్రిల్ 20నుంచి సినిమా ముహూర్తం, సినిమా రెగ్యులర్ షూట్ కూడా అప్పుడునుంచే మొదలు కానున్నట్లు టాక్. మరి ఈసారి బాబీ ఎలాంటి రీతిలో మెగాస్టార్‌ని ప్రెజెంట్ చేస్తారో చూడాలి. ప్రస్తుతానికి ఈ సినిమాకి థమన్ సంగీతం అందిస్తున్నాడు. అలాగే కన్నడ నిర్మాణ సంస్థ కేవిఎన్ ప్రొడక్షన్స్ ప్రాజెక్టు నిర్మిస్తోంది.

# ఓటీటీలో శ్రీవిష్ణు 'మృత్యుంజయ్'




టాలీవుడ్‌లో మంచి గుర్తింపు తెచ్చుకుంటున్న నటుడు శ్రీవిష్ణు ఇటీవల మృత్యుంజయ్ చిత్రంతో ప్రేక్షకుల ముందుకొచ్చాడు. హుస్సేన్ షా కిరణ్ రచన, దర్శకత్వంలో రూపొందిన సినిమా, ఇప్పుడు తన డిజిటల్ విడుదల తేదీని ఖరారు చేసుకోవడంతో మరోసారి వార్తల్లో నిలిచింది. నెట్‌ఫ్లిక్స్ యాప్‌లో వచ్చిన అధికారిక సమాచారం ప్రకారం, మృత్యుంజయ్ చిత్రం ఏప్రిల్ 3నుంచి స్ట్రీమింగ్‌కు అందుబాటులోకి రానుంది. ఈ చిత్రాన్ని పలు భాషల్లో విడుదల చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. థియేటర్లలో ఆశించినస్థాయిలో స్పందన రాకపోయిన ఈ సినిమాకు, ఓటీటీ ద్వారా మంచి ఆదరణ లభించే అవకాశముంది. ఈ చిత్రంలో రెబా మోనికా జాన్ కథానాయికగా నటించగా, వీర్ ఆర్యన్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించారు. బేబీ ఉహా, సుదర్శన్, అయ్యప్పశర్మ, రచ్చ రవి తదితరులు ఇతర ముఖ్య పాత్రలు పోషించారు. సందీప్ గున్నం, వినయ్ చిలకపాటి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించగా, కాల భైరవ సంగీతాన్ని సమకూర్చాడు.



# హాటెస్ట్ అండ్ బోల్డ్‌గా...

తెలుగు ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరంలేని భామ కృతి సనన్. మహేష్‌బాబు, నాగచైతన్య వంటి లీడింగ్ హీరోలతో నటించిన ఈ బ్యూటీ ప్రస్తుతం హిందీ సినిమాలపైనే ఎక్కువ ఫోకస్ పెట్టింది. కృతిసనన్ ప్రస్తుతం కాక్‌టెయిల్-2లో ఫీమేల్ లీడ్‌లో నటిస్తోంది. రొమాంటిక్ కామెడీ నేపథ్యంలో తెరకెక్కుతున్న చిత్రం జూన్ 19న గ్రాండ్‌గా విడుదల కానుంది. మోడ్రన్ లవ్, ఫ్రెండ్‌షిప్ నేపథ్యంలో రాబోతున్న చిత్రంలో తన పాత్ర తన కెరీర్‌లో ఇప్పటివరకు పోషించనివిధంగా చాలా హాటెస్ట్ అండ్ బోల్డ్‌గా సాగుతుందని చెబుతోంది కృతిసనన్. అంతేకాదు తన రోల్ ప్రేక్షకులను సర్‌ప్రైజ్ చేయడం ఖాయమంటోంది. ఈ మూవీలో రష్మిక మందన్నా, షాహిద్ కపూర్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇందులో రష్మిక మందన్నా, కృతిసనన్ పార్ట్‌నర్స్‌గా కనిపించబోతుండగా.. ఈ కాంబో కథనాన్ని ఆసక్తికరంగా సాగేలా చేస్తుందట. తాజా టాక్ ప్రకారం ఈ ఇద్దరు ఫీమేల్ స్టార్ల మధ్య వచ్చే సన్నివేశాలు చాలా బోల్డ్‌గా ఉండబోతున్నాయి. ఇదే నిజమైతే సిల్వర్ స్క్రీన్‌పై మరో ప్రయోగాత్మక సినిమాతో ప్రేక్షకులను థ్రిల్ అందించడం పక్కా అయిపోయినట్లే. హోమి అదజానియా డైరెక్ట్ చేస్తున్న కాక్‌టెయిల్-2 థీమ్, ప్రెజెంటేషన్ చాలా బోల్డ్‌గా ఉండబోతుందని బీటౌన్ సర్కిల్ సమాచారం. డేరింగ్ స్టోరీ లైన్, స్టన్నింగ్ కాంబోలో రాబోతున్న ఈ చిత్రంపై ఇప్పటికే అంచనాలు బాగానే ఉన్నాయి.

# 'మట్కా కింగ్' టీజర్ రిలీజ్

వైవిధ్యమైన పాత్రలతో బాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న నటుడు విజయ్ వర్మ పుట్టినరోజు సందర్భంగా ఆయన అభిమానులకు మేకర్స్ అదిరిపోయే సర్‌ప్రైజ్ ఇచ్చారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ క్రైమ్ డ్రామా సిరీస్ 'మట్కా కింగ్' విడుదలకు సిద్ధమైంది. ప్రముఖ ఓటీటీ వేదిక ప్రైమ్ వీడియోలో ఈ సిరీస్ త్వరలోనే స్ట్రీమింగ్ కాబోతుండగా.. టీజర్‌ను విడుదల చేసింది చిత్రయూనిట్. 1960ల నాటి ముంబయి నేపథ్యంలో సిరీస్ తెరకెక్కింది. ఒక సాధారణ కాటన్ ట్రేడర్.. అప్పట్లో ముంబైని షేక్ చేసిన 'మట్కా' సామ్రాజ్యాన్ని ఎలా సృష్టించాడు? ఆ తర్వాత ఎలాంటి పరిణామాలు ఎదురయ్యాయి? అనే ఆసక్తికరమైన అంశాలతో సిరీస్ రూపొందింది. ఇందులో విజయ్ వర్మ లీడ్ రోల్ పోషిస్తున్నారు. 'సైరాట్' సినిమా డైరెక్టర్ నాగరాజ్ మంజులే ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్ఆర్ఆర్ ప్రొడక్షన్స్ నిర్మిస్తుంది.

# సీన్‌లోకి దిగుతున్న భైరవ



పాన్ ఇండియా స్థాయిలో ప్రేక్షకులు అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న సీక్వెల్ చిత్రాల్లో కల్కి-2 ఒకటి. ప్రభాస్ హీరోగా, దర్శకుడు నాగ్అశ్విన్ రూపొందిస్తున్న భారీ ప్రాజెక్ట్ ఇప్పటికే షూటింగ్ దశలో వేగంగా ముందుకెళుతుంది. భారీ అంచనాల మధ్య తెరకెక్కుతున్న సినిమాలో బాలీవుడ్ దిగ్గజాలు అమితాబ్ బచ్చన్, లోకనాయకుడు కమల్ హాసన్ ఇప్పటికే షూటింగ్‌లో పాల్గొన్నట్టు సమాచారం. వీరి సీన్స్ పూర్తైన తర్వాత ఇప్పుడు అందరి దృష్టి ప్రభాస్ ఎప్పుడు సెట్స్‌లోకి అడుగుపెడతాడన్న దానిపై నిలిచింది. తాజా సమాచారం ప్రకారం, 'డార్లింగ్' ప్రభాస్ ఏప్రిల్ 10 నుంచి షూటింగ్‌లో జాయిన్ కాబోతున్నట్టు తెలుస్తోంది. ముఖ్యంగా ఆయన పాత్ర 'భైరవ'కు సంబంధించిన కీలక సన్నివేశాలు ఈ షెడ్యూల్‌లో తెరకెక్కించనున్నారు. ఈ షెడ్యూల్ ఎన్ని రోజులు కొనసాగుతుందో మాత్రం ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. ఇక ప్రభాస్ ప్రస్తుతం ఇతర ప్రాజెక్టులతో కూడా బిజీగా ఉన్నాడు. దర్శకుడు హను రాఘవపూడి, అలాగే సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వాల్లో తెరకెక్కుతున్న చిత్రాల్లో ఆయన నటిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్టుల మధ్య సమన్వయం చేసుకుంటూ 'కల్కి-2' షూటింగ్ పూర్తి చేయాల్సి ఉంది. భారీ బడ్జెట్, స్టార్ కాస్ట్, విజువల్ ఎఫెక్ట్స్‌తో రూపొందుతున్న ఈ సైన్స్ ఫిక్షన్ ఎపిక్‌పై ఇప్పటికే భారీ అంచనాలున్నాయి. మొదటి భాగం సృష్టించిన హైప్‌నుమించి సీక్వెల్ ఉండబోతుందనే నమ్మకంతో అభిమానులు ఎదురుచూస్తున్నారు. ప్రభాస్ పూర్తిస్థాయిలో షూటింగ్‌లోకి ఎంటర్ అయిన తర్వాత 'కల్కి-2' మరింత వేగం అందుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి.